
ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



చిత్తూరు

సోమవారం, 28 ఆగస్టు 2017 | 16

వినాయకా సెలవిక!



వినాయక చవితి మూడు రోజుల పండుగ ముగియడంతో ఆదివారం జిల్లాలోని పలు ప్రాంతాల్లో గణపతి విగ్రహాలను చెరువులలో నిమజ్జనం చేశారు. ఆదివారం సెలవు కావడంతో గణేశ్ మండపాల వద్ద ఉదయం నుంచే పూజలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు, ఉట్టికొట్టే వేడుకలు వైభవంగా సాగాయి. మండపాల నిర్వాహకులు మధ్యాహ్నం మూడు గంటల తర్వాత విగ్రహాల ఊరేగింపులు ప్రారంభించి చెరువుల్లో నిమజ్జనాలు చేశారు. తిరుపతి, చిత్తూరు, పీలేరు వంటి చోట్ల భారీ విగ్రహాల నిమజ్జనానికి క్రేన్లు ఏర్పాటు చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

9

ఖండాంతరాలకు

మన టమోటా

సాగు విధానాన్ని పరిశీలించిన జర్మనీ దేశస్థులు

టమోటా సాగులో మన రైతుల నైపుణ్యం అంతర్జాతీయ స్థాయికి ఎదిగింది. మనవాళ్ల సాగు పద్ధతులు, యాజమాన్య విధానాలు ప్రపంచానికి పరిచయం చేయడానికి జర్మనీ వ్యవసాయ నిపుణులు, టీవీ చానళ్ల వారు రామసముద్రం మండలానికి వచ్చారు. కేసీ పల్లెలోని పలువురు రైతుల టమోటా తోటలను సందర్శించి సాగు విధానాన్ని పరిశీలించారు. మొక్కకు మొక్కకు మధ్య దూరాన్ని, డ్రిప్ విధానాన్ని, కర్రలు కట్టే పద్ధతి, కాయల కోత, రవాణా వంటి అంశాలను కెమెరాల ద్వారా చిత్రీకరించారు. రైతులను, కూలీలను పలకరించి ఇంటర్వ్యూలు తీసుకున్నారు. ఈ కార్యక్రమాన్ని బీబీసీ ద్వారా ప్రసారం చేసి ఇక్కడి సాగు పద్ధతులు ప్రపంచ రైతులకు తెలియజేస్తామన్నారు.

వివరాలు 6లో..



మయూర గణపతి

వివరాలు 16లో



కాణిపాకంలో వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలు కన్నులపండువగా సాగుతున్నాయి. ఆదివారం పార్వతీపుత్రుడు మయూర వాహనంపై ఊరేగి భక్తులను బ్రోచాడు. ఉదయం నుంచి రాత్రి పొద్దుపోయేదాకా కాణిపాకంలో సాంస్కృతిక కార్యక్రమాలు సాగుతూనే ఉన్నాయి. పుణ్యక్షేత్రం మొత్తం భక్తజన సంచారంతో ఎంతో సందడిగా ఉంది.

ప్రభుత్వాస్పత్రిలో రౌడీల వీరంగం

3

జోరుగా పొట్టేళ్ల విక్రయాలు!

- జనసంద్రమైన పీలేరు గొర్రెల సంత

2

‘గంగ’ గదుల కేటాయింపులో నిబంధనలకు నీళ్లు

6

హ్యాపీసండే

వారానికో రోజు ఆటవిడుపుగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ‘హ్యాపీసండే’ కార్యక్రమం పుంగనూరులో వేడుకగా జరిగింది. సంతోషాల ఆదివారం సరదాగా గడిపేందుకు పిల్లలు పెద్దలు అంతా తరలివచ్చారు. మెప్మా మహిళలు ఏర్పాటు చేసిన స్టాళ్లు ఆకట్టుకున్నాయి. పిల్లలు కరాటే విన్యాసాలతో, భరతనాట్య భంగిమలతో, గాత్రసంగీతంతో తమ ప్రతిభాపాటవాలు ప్రదర్శించారు. సంతోషాల ఆదివారాన్ని రెండోమారు విజయవంతంగా నిర్వహించిన మున్సిపల్ కమిషనర్ వర్మను అందరూ అభినందించారు.

6





ఎద్దు దేవరకు పట్టాభిషేకం

16

సదుం మండలం జోగివారిపల్లె పంచాయతీ నాయునివారిపల్లెలో దేవరెద్దు పట్టాభిషేకం వేడుకగా సాగింది. గ్రామ దేవరెద్దు చనిపోవడంతో దాని స్థానంలో సంప్రదాయం ప్రకారం నూతనంగా ఎంచుకున్న దేవరెద్దుకు పట్టాభిషేకం చేశారు. పాకాల, ఐరాల, సోమల, బోయకొండలకు చెందిన ఐదు అతిథి దేవరెద్దులను, గ్రామ దేవరెద్దును ప్రత్యేకాభరణాలతో అలంకరించి గ్రామ ఆచారం ప్రకారం పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కత్తిసాము, జానపద వాయిద్యాలు, నృత్యాలు ప్రదర్శించారు.

దినఫలాలు


అదృష్టసంఖ్యలు: 1, 9



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): రుణాలు మంజూరవుతాయి. సన్నిహితుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. పొదుపు పథకాల గురించి సహోద్యోగులతో చర్చిస్తారు. ఆస్పత్రులు, ఔషధ రంగాల వారికి ప్రోత్సాహకరం.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): స్పెక్యులేషన్లు లాభిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు చోటుచేసుకుంటాయి. ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త పరిచయాలు ఉల్లాసం కలిగిస్తాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): వృత్తి, వ్యాపారాల్లో మార్పులు, చేర్పులకు అనుకూలం. సహోద్యోగుల ఆంతరంగిక విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి రావచ్చు. ఉద్యోగ ప్రయత్నాలు కొలిక్కి వస్తాయి. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): పొదుపు పథకాలు, చిట్‌ఫండ్‌లు లాభిస్తాయి. మెయిల్స్, శుభ సందేశాలు అందుకుంటారు. సాంకేతిక విద్యా కోర్సుల్లో ప్రవేశానికి అనుకూలం. ప్రేమానుబంధాలు బలపడతాయి. విద్యార్థులకు శుభప్రదం.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక విషయాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ఇంటి కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఆర్థిక విషయాలను సమీక్షించుకుంటారు. రుణాలు మంజూరవుతాయి.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): సోదరీ, సోదరుల వ్యవహారాలు, ప్రయాణాలు, చర్చలకు అనుకూల సమయం. వాహనాలు కొనుగోలు చేస్తారు. స్టేషనరీ, ఏజెన్సీలు, మార్కెటింగ్, బోధన రంగాల వారికి శుభప్రదం. శుభవార్త అందుకుంటారు.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులను సమీక్షించుకుంటారు. పాత బకాయిలు వసూలవుతాయి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): స్నేహానుబంధాలు విస్తరిస్తాయి. యూనియన్ లు, సహకార సంఘాల కార్యక్రమాల్లో కీలకపాత్ర పోషిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. ఊరేగింపులు, ప్రదర్శనల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ప్రముఖుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. రాజకీయ, సినీ, బోధన రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. పూర్వానుభవంతో లక్ష్యాలు సాధిస్తారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): న్యాయ, రక్షణ, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. బ్యాంకులు, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సంకల్పం నెరవేరుతుంది.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): పెద్దల ఆరోగ్యం మెరుగుపడుతుంది. వృత్తి, వ్యాపారాల్లో పురోగతిని సమీక్షించుకుంటారు. ప్రముఖుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. శ్రమకు తగిన ఫలితం అందుకుంటారు.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. న్యాయ, రక్షణ, బోధన రంగాల వారు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు సన్నాహాలు చేస్తారు. సంకల్పం ఫలిస్తుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

రోడ్డు ప్రమాదాల నివారణపై దృష్టి సారించండి

అధికారులకు ఎస్పీ ఆదేశం

చిత్తూరు టౌన్: రోడ్డు ప్రమాదాల నివారణలపై పోలీసు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ రాజశేఖర్‌బాబు ఆదేశించారు. ఆదివారం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు ఆయన ఎస్పీ క్యాంపు ఆఫీస్ నుంచి సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పలు అంశాలపై సీఐలు, డీఎస్పీలతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో అభంశుభం తెలియని చిన్నారులు, విద్యార్థుల ప్రాణాలు గాలిలో కలిసి పోతున్నాయన్నారు. వీటి నివారణకు సరిహద్దు, జాతీయ రహదారుల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాల్సి ఉందని సూచించారు. గడచిన నాలుగు నెలల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలలో 60 శాతం మంది విద్యార్థులే మృతిచెందినట్లు గుర్తుచేశారు. ఇందులో ద్విచక్రవాహనదారులు అధికమనీ, మిగిలిన ప్రమాదాలు రాత్రి పూట డ్రైవర్లు విశ్రాంతి తీసుకోక పోవడంతో జరిగినవేనని చెప్పారు. మద్యం మత్తు, అతివేగంతో వాహనాలు నడుపుతూ పలువురు ప్రాణాలు కోల్పోయారని వివరించారు. ద్విచక్రవాహనదారులు, కార్లు, లారీలు నడిపే డ్రైవర్లకు రోడ్డు భద్రత, లైసెన్సులు తీసుకోవడంపై అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు మలుపులు, సరిహద్దు ప్రాంతాలలో ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. డ్రైవింగ్ లైసెన్సుల మంజూరు, సీటుబెల్టు పెట్టుకోవడం, మద్యం మత్తులో వాహనాలు నడిపితే జరిగే పర్యవసానాలపై ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాలన్నారు. సమస్యలపై ఫిర్యాదు చేయడానికి వచ్చే ప్రజలకు సంబంధిత రసీదులు అందజేయాలన్నారు. అదృశ్యం కేసులపై అధికారులు తక్షణం స్పందించాలన్నారు. ఈ కేసులను బృందాల వారీగా పరిశీలించి ఛేదించాలన్నారు. వారెంట్ ఉన్న వారిని సకాలంలో కోర్టులలో హాజరు పరచి నిందితులకు శిక్ష పడేలా చేయాలని కోరారు. లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్(ఎల్‌హెచ్‌ఎంఎస్) యాప్ ద్వారా ఇళ్ల యజమానులతో రిజిస్ట్రేషన్ చేయించడంపై ప్రచారం నిర్వహించాలని ఎస్పీ సూచించారు.



మాట్లాడుతున్న ఎస్పీ రాజశేఖర్‌బాబు

జోరుగా పొట్టేళ్ల విక్రయాలు!

జనసంద్రమైన పీలేరు గొర్రెల సంత ● 'బక్రీద్' పండుగ ప్రభావం



వ్యాపారులతో కిక్కిరిసిన పీలేరు గొర్రెలసంత



భారీ ధర పలికిన కొమ్ములు తిరిగిన పొట్టేళ్లు

పీలేరు: బక్రీద్ పండుగ రెండు రోజుల్లో రానుండడంతో ఆదివారం పీలేరు గొర్రెల సంతలో పొట్టేళ్ల విక్రయాలు జోరందుకున్నాయి. పండగలో ముస్లిం సోదరులు పొట్టేళ్లను ఖుర్బానీ (పశువాలంబనం) ఇవ్వడం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో వీటిని కొనుగోలు చేసేందుకు పలు ప్రాంతాల నుంచి వందలాది సంఖ్యలో ముస్లిం సోదరులు, వ్యాపారులు తరలిరావడంతో గొర్రెల సంత కిక్కిరిసింది. అయితే పొట్టేళ్ల రేట్లు గత ఏడాది కంటే అధిక ధర పలికాయి. పొట్టేళ్లు, మేకపోతులు జత రూ.50వేలకు అమ్ముడుపోయాయి. పీలేరు సంతలో నాణ్యమైన పొట్టేళ్లు లభిస్తాయన్న పేరు ఉండడంతో కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దు జిల్లాలు, కడప జిల్లా నుంచి పెద్దసంఖ్యలో కొనుగోలుదారులు తరలి వచ్చారు. దాదాపు 10వేలకు పైగా పొట్టేళ్లను రైతులు విక్రయించగా ఒక్కొక్క పొట్టేలు రూ.8వేల నుంచి రూ.25వేల వరకు ధర పలికాయి. మేలు జాతి పొట్టేళ్ల కొనుగోళ్లకు ధరలను పట్టించుకోకుండా ఎగబడ్డారు. దీంతో చిన్నపాటి పొట్టేలు కూడా రూ.10వేలు పైపెచ్చు పలికింది. సుమారు రూ.కోటికి పైగా లావాదేవీలు జరిగి ఉంటాయని వ్యాపారులు చెప్పారు. అలాగే మార్కెట్ కమిటీకి ఈ వారం సంత ద్వారా సాధారణం కంటే రెట్టింపు ఆదాయం చేకూరింది.

ఎన్‌జీవోల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ధనంజయులు



చిత్తూరు రూరల్: ఎన్‌జీవోల సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షుడిగా ధనంజయులు నాయుడు ఏకగ్రీవంగా ఎంపికయ్యారు. ఆదివారం నగరంలోని సంఘ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సమావేశం జరిగింది. కాగా, కొంతకాలంగా జిల్లా అసోసియేట్ అధ్యక్ష పదవి ఖాళీగా ఉన్న విషయం విదితమే. దీంతో స్థానిక సివిల్‌జడ్జి కోర్టు సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న ధనుంజయులు నాయుడును అసోసియేట్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కృష్ణమ నాయుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి కేవీరాఘవులు, నాయకులు ఎస్.మురళీమోహన్, గోపీనాథ్‌రెడ్డి, ఎం.శ్రీనివాసులు, సి.చెంచురత్నం, వి.శివయ్య, వి.జి.రఘు, ఆర్.సుమిత్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

2నుంచి ముక్కంటి ఆలయంలో పవిత్రోత్సవాలు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో సెప్టెంబర్ 2వ తేదీ శనివారం నుంచి 6వ తేదీ వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ ఈవో భ్రమరాంబ తెలిపారు. ఈ మేరకు ఆమె ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. పవిత్రోత్సవాలను పురస్కరించుకుని శనివారం ఉదయం 8.45 గంటలకు భరద్వాజ మహర్షి, శ్రీ-కాళ-హస్తికి సంకల్ప పూర్వక అభిషేక నైవేద్య దీపారాధనలు, మంత్రపుష్పం నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా పురవీధుల ఉత్సవం కూడా ఉంటుందన్నారు. ఇక రాత్రి ఏడు గంటలకు మృత్సంగ్రహణం, అంకురార్పణ, వాస్తుశాంతి, రుత్విగ్రహణం, యాగారంభం, పవిత్ర దివాసం తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ ఉత్సవాలను జయప్రదం చేయాలని భక్తులకు ఈవో విజ్ఞప్తి చేశారు.

శ్రీవారి హుండీ ఆదాయం రూ.2.55 కోట్లు

తిరుమల: తిరుమలేశుడికి హుండీ ద్వారా రూ.2.55 కోట్ల ఆదాయం లభించింది. శనివారం వచ్చిన కానుకలను ఆదివారం లెక్కించగా ఈ మేరకు ఆదాయం సమకూరిందని టీటీడీ అధికారులు ప్రకటించారు. కాగా, టీటీడీ అమలు చేస్తున్న వివిధ పథకాలకు ఆదివారం పలువురు దాతలు రూ.21.59 లక్షలు వితరణ చేశారు. నిత్యాన్న ప్రసాదానికి రూ.18.28 లక్షలు, గోసంరక్షణకు రూ.31 వేలు, బర్డ్‌కు రూ.2 లక్షలు, ప్రాణదానానికి రూ.లక్ష చొప్పున అందజేశారు.

నేడు డయల్ యువర్ ఎస్పీ

చిత్తూరు టౌన్: డయల్ యువర్ ఎస్పీ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు నిర్వహిస్తున్నట్లు ఎస్పీ రాజశేఖర్ బాబు తెలిపారు. జిల్లా ప్రజలు తమ వ్యక్తిగత సమస్యలు కాకుండా, పోలీసు శాఖకు సంబంధించిన వాటిపై నెం.08572-234000కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు జిల్లా పోలీసు కార్యాలయంలో గ్రీవెన్స్‌సెల్ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు ప్రజలు తమ అర్జీలను నేరుగా అధికారులకు సమర్పించవచ్చని సూచించారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు పోలీసు సిబ్బంది సమస్యలపై డయల్ యువర్ ఆఫీసర్ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. సిబ్బంది తమ సమస్యలను నెం.08572-240443కు ఫోన్ చేసి వివరించాలని ఎస్పీ తెలిపారు.

నేడు కలెక్టరేట్‌లో 'మీకోసం' రద్దు

చిత్తూరు రూరల్: కలెక్టరేట్‌లో సోమవారం జరిగే 'మీకోసం' కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పలు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. దీంతో సోమవారం కాల్‌యువర్ కలెక్టర్, మీకోసం కార్యక్రమాలు నిర్వహించడమని పేర్కొన్నారు. ఈ విషయం జిల్లా ప్రజలు గుర్తించి కలెక్టరేట్‌కు రావద్దని ఆయన కోరారు.

రేపు తెలుగు భాషా దినోత్సవం

చిత్తూరు రూరల్: స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు జరిగే కార్యక్రమానికి తెలుగు భాషాభిమానులు, సాహితీవేత్తలు హాజరు కావాలని కోరారు.

రేపు శ్రీకాళహస్తిలో కవి సమ్మేళనం

తిరుపతి (విశ్వవిద్యాలయాలు): శ్రీకాళహస్తిలో మంగళవారం ఉదయం పది గంటలకు కవి సమ్మేళనం జరగనుంది. శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల, తిరుపతిలోని ఈతరం కవితా వేదిక సంయుక్తంగా మాతృభాషా దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమాన్ని చేపనున్నారు. సభలో కవిత్వం చదివే విద్యార్థులకు నిర్వాహకులు పుస్తక బహుమతులను అందజేస్తారు. ఈ సభకు కళాశాల ప్రిన్సిపాల్ పి.పద్మావతి అధ్యక్షత వహిస్తారు. వివరాలకు.. 79950 46239లో సంప్రదించాలని ఈ తరం కవితా వేదిక కార్యదర్శి ప్రొఫెసర్ ఎస్టీవీ చంద్రశేఖర్ తెలిపారు.

రేపు సబ్ జూనియర్ బాలుర హ్యాండ్‌బాల్ జట్టు ఎంపిక

తిరుపతి (క్రీడలు): తిరుపతి రూరల్ చింతకాల్వలో మంగళవారం మధ్యాహ్నం 2 గంటలకు సబ్ జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టు ఎంపికలు జరగనున్నాయని ఆ సంఘం జిల్లా కార్యదర్శి పి.శివప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. 2002 జనవరి ఒకటి తర్వాత జన్మించిన వారే ఈ ఎంపికలకు అర్హులని పేర్కొన్నారు. తమ వయసు ధ్రువీకరణ పత్రంతో క్రీడాకారులు హాజరు కావాలన్నారు. ఎంపికైన వారు సెప్టెంబరు 2, 3 తేదీల్లో కృష్ణాజిల్లా కొండపల్లిలో జరిగే రాష్ట్ర స్థాయి అంతర జిల్లాల పోటీల్లో పాల్గొంటారన్నారు. వివరాలకు 9491790350, 9000009017లో తనను సంప్రదించాలన్నారు.

ఇంతకూ వాహనం ఎవరిదో!



దామలచెరువు: పాకాల మండలం తొటతిమ్మయ్యగారిపల్లె పంచాయతీ తొటపల్లె ప్రధాన రోడ్డు పక్కన ఓ ద్విచక్రవాహనం ఉంది. టీవీఎస్ కంపెనీకి చెందిన బ్లూ కలర్ వాహనం నెలరోజులుగా ఇక్కడే ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే నెంబర్‌ప్లేటుపై నెంబర్ లేకపోవడం అనుమానాలకు తావిస్తోంది. వాహనం కూడా పాతబండి ఉండడంతో మరమ్మతులకు గురవడంతో ఇక్కడ ఉంచారా లేక చోరీ చేసిన దొంగలు ఇక్కడ పడేసి వెళ్లారా అన్నది పోలీసులే తేల్చాలి.

వైభవంగా వినాయకుడి నిమజ్జనం







పాకాల మండలం నేలదానిపల్లె, పాలసముద్రం, పెనుమూరుల్లో వినాయకుడి విగ్రహాల ఊరేగింపు



తిమ్మిరెడ్డిపల్లెలో ఉట్లమాను ఎక్కుతున్న యువకులు

పెనుమూరు: మండలవ్యాప్తంగా ఆదివారం వినాయకుడి నిమజ్జనోత్సవం వైభవంగా జరిగింది. మండలకేంద్రంలోని కమ్మవీధి, చెక్‌పోస్టు, ఉగ్రాణంపల్లెలో ఏర్పాటు చేసిన గణేశుడి విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఊరేగింపుగా తీసుకు వెళ్లి నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పలువురు దాతలు భక్తులకు అన్నదానం నిర్వహించారు. గ్రామీణప్రాంతాల్లో నిమజ్జనానికి ముందుగా ఉట్లోత్సవం నిర్వహించారు. పిల్లలు, పెద్దలు కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. ఈ కార్యక్రమాల్లో సర్పంచ్ కృష్ణమూర్తి నాయుడు, ప్రముఖులు సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాకాలలో: వినాయక చవితి పురస్కరించుకొని మండలంలో ఏర్పాటు చేసిన వినాయకుడి నిమజ్జనోత్సవం కోలాహలంగా జరిగింది. మూడురోజుల పాటు ప్రత్యేక పూజలందుకున్న గణనాథుడి విగ్రహాలను ఆదివారం సాయంత్రం మేళతాళాల సందడి నడుమ స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. పాకాల, కమతంపల్లె, తలారిపల్లె, పెద్దగోర్పాడు, నేలదానిపల్లె తదితర గ్రామాలలో యువకులు సందడిగా విగ్రహాల ఊరేగింపు నిర్వహించారు. సంతగేటువీధిలో ఏర్పాటు చేసిన గణేశుడికి 13 రోజుల పాటు పూజలు నిర్వహించి 6న నిమజ్జనం చేయనున్నారు.

పాలసముద్రంలో: మండలంలోని పలుప్రాంతాలలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల నిమజ్జనం ఆదివారం వైభవంగా జరిగింది. ఉత్సవ నిర్వాహకులు మంగళ వాయిద్యాల సందడి నడుమ స్వామిని ఊరేగింపుగా తీసుకు వెళ్లి స్థానిక చెరువుల్లో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

పూతలపట్టులో: వాడవాడలా వినాయక నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రతి గ్రామంలో కొలువుదీరిన విగ్రహాలను నిర్వాహకులు మేళతాళాలు, బాణాసంచా సందడి నడుమ ఊరేగింపుగా తీసుకువెళ్లి చెరువుల్లో నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా పలుచోట్ల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. పూతలపట్టు, కొత్తకోట, రంగంపేట క్రాస్, పాటూరు, ఎం.బండపల్లె తదితర గ్రామాల్లో ఉట్లమాను కార్యక్రమాన్ని నిర్వహించారు.

విద్యార్థులకు యూనిఫాం పంపిణీ



యూనిఫాం పంపిణీలో జీవరత్నం, దినకర్ తదితరులు

గంగాధరనెల్లూరు: పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం చేయూతనిస్తోందని తూగుండ్రం హైస్కూల్ విద్యాకమిటీ ఛైర్మన్ జీవరత్నం, ప్రధానోపాధ్యాయుడు దినకర్ నాయుడు తెలిపారు. మండలంలోని తూగుద్రం హైస్కూల్ ఉపాధ్యాయులు రఘు, శేషమ్మ, వాణి, కృష్ణవేణి, ఖాదర్‌బాషా, దామోదరం, బాలాజీ, లక్ష్మీప్రసాద్, దేవరాజులు, లోకనాథ నాయుడు, గౌరసాని ఇటీవల బదిఈ అయ్యారు. వీరందరికీ ఆదివారం పాఠశాలలో సన్మాన కార్యక్రమం జరిగింది. అనంతరం విద్యార్థులకు యూనిఫాం, సైకిళ్లు, పాఠ్య పుస్తకాల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శేషాద్రి, లోకేష్‌రెడ్డి, మాధవి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

నేడు పాలసముద్రం మండల మీట్

పాలసముద్రం: స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మండల సర్వసభ్య సమావేశం జరగనుంది. ఉదయం 10 గంటలకు ఎంపీపీ మీనా అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహిస్తామని ఎంపీడీవో రుక్మిణమ్మ తెలిపారు. గత సమావేశంలో సభ్యులు తెలిపిన సమస్యలపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికతో అధికారులు రావాలని ఆమె కోరారు.

అలరించిన ప్రదర్శనలు





దుస్తులను పంపిణీ చేస్తున్న ఈవో పూర్ణచంద్రరావు - యాగశాలలో ఉత్సవమూర్తికి పూజలు

ఐరాల(కాణిపాకం): వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం కాణిపాక ఆలయంలో స్వామికి విభిన్న రకాల పూజలను నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను జరిపారు. ఉత్సవాల్లో భాగంగా నిత్యం ఒక్కో వాహనంపై వరసిద్ధుడి ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ఈ మేరకు స్వామికి చేసే విభిన్న అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ప్రధాన అర్చకుడు ధర్మేశ్వర్ గురుకుల్ ఆధ్వర్యంలో ఆత్మతత్వం, విద్యాతత్వం, శివతత్వం మేరకు స్వామికి అలంకరణ చేస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు రోజూ ఒక్కో అలంకారంలో వినాయకస్వామి దర్శనమిస్తారు. ఇందులో భాగంగా హంస వాహనసేవలో విద్యా గణపతిగా, నెమలి వాహనంపై బాలగణపతిగా, మూషిక వాహనంపై మహాగణపతిగా, శేష వాహనంపై సిద్ధిబుద్ధి సమేతుడిగా, వృషభ వాహనంపై వల్లభ గణపతిగా, గజ వాహనంపై రాజ గణపతిగా, రథోత్సవంలో సంహార గణపతిగా(వీర గణపతి), అశ్వవాహనంపై రాజాలంకరణలో స్వామి భక్తులకు దర్శనమిస్తారు. చెన్నైకి చెందిన తన బావ ఆనంద్ గురుకుల్ వద్ద ఈ అలంకరణలు నేర్చుకున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు ధర్మేశ్వర గురుకుల్ పేర్కొన్నారు.



నాట్యం చేస్తున్న కళాకారిణి



విద్యార్థిని భరతనాట్య ప్రదర్శన

సినిమా గైడ్

చిత్తూరు

రాఘవ	అర్జున్ రెడ్డి
దేవి	వివేగం(త)
గురునాథ	వివేకం
ఎంఎస్ఆర్	జయ జానకి నాయక
విజయలక్ష్మి	నేనేరాజు నేనే మంత్రి
చాణక్య	ఆనందోబ్రహ్మ
వెంకటేశ్వర	వేలై ఇల్లాద పట్టదారి-2(త)
ఆనంద్	ఫిదా

చెరువులకు నీరు చేరే దారేదీ?

సప్లైఛానళ్ల ఆక్రమణతో నీటి వృథా

యాదమరి: ఇటీవల వర్షాలకు మండలవ్యాప్తంగా పలు చెరువుల్లో నీరు చేరి జలకళను సంతరించుకున్నాయి. కొన్ని చెరువులకు అరకొర నీరు మాత్రమే చేరుతోంది. ఇందుకు సప్లై ఛానళ్లు ఆక్రమణలకు గురికావడమే కారణం. చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. మండలంలో 57 చెరువులుండగా, అధికశాతం చెరువుల సప్లైఛానళ్లు ఆక్రమణలకు గురయ్యాయి. నీరు-చెట్టు పథకం కింద రూ.4 కోట్ల వ్యయంతో చెరువుల్లో పూడికతీత పనులు చేపట్టారు. అయితే సప్లైఛానళ్ల ఆక్రమణల గురించి ఎవరూ పట్టించుకోలేదు. దీంతో వర్షాలు పడుతున్నా పలు చెరువులకు నీళ్లు చేరడం లేదు. ఇటీవల వర్షాలకు ఓటేరుపల్లె చెరువు, తాటి చెరువులు నిండాల్సినా సప్లైఛానల్‌ను మూసివేయడంతో ఇబ్బందులు ఏర్పడ్డాయి. ఈ విషయమై రైతులు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదు. ఆక్రమణలపై తహసీల్దార్ భవాని, ఇరిగేషన్ ఏఈ రేవతి మాట్లాడుతూ.. వాగుల ఆక్రమణలపై సర్వే చేయించి తొలగిస్తామని పేర్కొన్నారు. చెరువులకు నీరు వెళ్లే మార్గంలో ఎవరైనా ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీరు-చెట్టు కార్యక్రమానికి తూట్లు పొడిచేలా వ్యవరించే వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు.



ఆక్రమణల బారిన ఓటేరుపల్లె సప్లైఛానల్


పనుల పురోగతిపై ఆరా తీస్తున్న కమిషనర్

బీవీరెడ్డి పార్కు పనులను వేగవంతం చేయండి

చిత్తూరు రూరల్: అమృత్ పథకం కింద నగర బీవీరెడ్డి కాలనీలోని పార్కును అభివృద్ధి చేస్తున్న విషయం విదితమే. ఈ పనులకు కేంద్రం రూ.50 లక్షల నిధులను కూడా కేటాయించింది. ఆదివారం నగరపాలక సంస్థ కమినర్ బాలసుబ్రహ్మణ్యం పార్కులో తనిఖీలు జరిపారు. పనులను వేగవంతం చేసి, నగర ప్రజలకు పార్కును అందుబాటులోకి తేవాలని ఆయన కాంట్రాక్టర్ యువరాజులును ఆదేశించారు.

గణేష్ మహరాజ్‌కీ జై



నిమజ్జనం కోసం వినాయకులను తరలిస్తూ.. - ఉత్సవంలో పాల్గొన్న డిప్యూటీ మేయర్ తదితరులు

చిత్తూరు కల్చరల్: నగరంలో ఆదివారం గణేష్ నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. మూడురోజులుగా పూజలందుకున్న బొజ్జగణపయ్యలను సాయంత్రం వైభవంగా కట్టమంచి చెరువులో నిమజ్జనం చేశారు. స్వామి ఊరేగింపులో బాణాసంచా వేడుకలు, బ్యాండు మేళం వాయిద్యాల సందడి, యువకుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. ట్రాక్టర్లు, ఆటోల్లో, ద్విచక్రవాహనాల్లో గణపయ్యలను చెరువు వద్దకు తీసుకొచ్చారు. కాగా, పెద్ద విగ్రహాలను నగరపాలక సిబ్బంది క్రేన్ల సాయంతో నిమజ్జనం చేశారు. డీఐరోడ్డు, దొడ్డిపల్లె, వన్నియర్‌బ్లాక్, సంతపేట, గిరింపేట తదితర ప్రాంతాల్లోని వినాయకులు ఏడురోజుల పాటు పూజలందుకోనున్నాయి. గిరింపేటలోని గంగినేని చెరువులో పుష్కలంగా నీరున్నా అధికారులు నిమజ్జనానికి అనుమతించలేదు. పర్యావరణ పరిరక్షణ కోసమే చర్యలు చేపట్టినట్లు రెవిన్యూ, నగరపాలక అధికారులు తెలిపారు. దీంతో చెరువు వద్ద పోలీసు సిబ్బందితో నిఘా వేయించారు. కట్టమంచి, మిట్టూరు చెరువుల్లో నిమజ్జనానికి ముందుగా విగ్రహాలకు వేసిన పూలమాలలను తొలగించాలని ఆదేశాలిచ్చారు. గతవారం ఎన్టీఆర్ జలాశయం నీటిని కట్టమంచి చెరువుకు తరలించారు. నగర నడిబొడ్డున ఉన్న మిట్టూరు వినాయకుడిని ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సుబ్రి, డీఈ విజయకుమార్‌రెడ్డి, నగర గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఈశ్వర్, అట్లూరి శ్రీనివాస్, రామభద్ర, మహేష్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా వినాయకుడి నిమజ్జనం


కట్టమంచి చెరువులో విగ్రహాల నిమజ్జనం


బైబై వినాయకా..

రూ.59 వేలకు వినాయకుడి లడ్డూ వేలం


మురళికి కార్పొరేటర్ల సన్మానం

చిత్తూరు కలెక్టరేట్: నగర దుర్గా నగర్ కాలనీలో స్థానిక వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు, కార్పొరేటర్ గడ్డం రమణ ఆధ్వర్యంలో వినాయకుడి విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు. మూడురోజులుగా పూజలందుకున్న 18 అడుగుల విగ్రహాన్ని ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా స్వామి లడ్డూ వేలం నిర్వహించగా, కేవీ మురళీ నాయుడు రూ.59 వేలకు సొంతం చేసుకున్నారు. అనంతరం పాటదారున్ని కార్పొరేటర్లు రమణ, చందుకుమార్ సన్మానించారు.

ఉచిత కంటి వైద్య శిబిరానికి స్పందన

చిత్తూరు టౌన్: జైన్ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జైన్ ప్రార్థనా మందిరంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జైన్ సంఘం అధ్యక్షుడు సుభాష్‌జైన్ మాట్లాడుతూ ప్రతినెలా నాలుగో నాల్గవ ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంపికైన రోగులకు చెన్నై శంకర ఆస్పత్రిలో ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. కాగా, ఆదివారం జరిగిన శిబిరంలో 214 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించారు. వీరిలో 118 మందిని ఉచిత కంటి ఆపరేషన్లకు ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో జైన్ సంఘ ప్రతినిధులు ప్రేమ్‌జైన్, సునీల్‌జైన్, పదమ్‌జైన్, కమలేష్‌జైన్, ఆనంద్‌జైన్, లలిత్‌జైన్, సాగర్‌జైన్, విశాల్‌జైన్, చైన్‌రాజ్ చౌదరి, సుశీల్ తదితరులు పాల్గొన్నారు.

పేద రోగులంటే ఎంత శ్రద్ధో!

ప్రభుత్వాస్పత్రిలో అధ్వాన పారిశుధ్యం

చిత్తూరు టౌన్: నగర ప్రభుత్వాస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ కొరవడింది. కాంట్రాక్టు సిబ్బంది కూడా సమ్మె బాటన పట్టడంతో పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. ఆస్పత్రి ఆవరణలో ఎక్కడబడితే అక్కడ వర్షపు నీటి నిల్వలున్నాయి. పలుచోట్ల బురదమయం కావడంతో వార్డులకు వెళ్లే రోగులు ఇబ్బంది పడుతున్నారు. దీంతో దోమలు అధికమై రాత్రిళ్లు రోగులు నానా పాట్లు పడుతున్నారు. ఇలాగైతే రోగాలు నయం చేసుకోవాలని వచ్చిన రోగులు మరిన్ని జబ్బుల బారినపడతారని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ఆస్పత్రి ఉన్నతాధికారులు స్పందించి ఆస్పత్రిలో పారిశుధ్య నివారణకు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.


చిల్డ్రన్స్‌వార్డు పక్కనే అధ్వాన పారిశుధ్యం

బిల్లుల మంజూరేదీ?

సిమెంట్ రోడ్ల నిర్మాణానికి వెనకడుగు

ఆమడదూరంలో నిర్దేశిత లక్ష్యం


కె.వెంకటాపురంలో పూర్తయిన సిమెంట్ రోడ్డు నిర్మాణం

గంగాధరనెల్లూరు: బిల్లుల మంజూరులో జాప్యం.. పెరిగిన జల్లి ధర తదితర కారణాలతో జీడీనెల్లూరు నియోజకవర్గంలో సిమెంట్ రోడ్ల నిర్మాణం నత్తనడకన సాగుతోంది. ఇబ్బడిముబ్బడిగా కేంద్రం నిధులు విడుదల చేయడంతో అధికశాతం సర్పంచ్‌లు సీసీ రోడ్డు పనుల కాంట్రాక్టును తీసుకున్నారు. అయితే బిల్లుల మంజూరు జాప్యంతో ఇబ్బందులు పడడం నిర్దేశిత లక్ష్యాల సాధనకు అడ్డంకిగా మారింది. నియోజకవర్గంలో 150 కి.మీ. సిమెంట్ రోడ్ల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ.51.37 కోట్ల నిధులు విడుదల చేసింది. వచ్చే ఏడాది మార్చిలోపు పనులు పూర్తి చేయాలంటూ పీఆర్ అధికారులకు అందిన ఆదేశం. ఇప్పటివరకు గంగాధరనెల్లూరు మండలంలో 339 పనులకు 61 పనులు చేసి 14.5 కి.మీ. మేర సీసీ రోడ్ల నిర్మానం జరిగింది. పెనుమూరు మండలంలో 136 పనులకు 16 పనులు చేయగా, 3 కి.మీ. దూరం, కార్వేటినగరం మండలంలో 175 పనులకు 26 పనులు చేసి 4 కి.మీ. దూరం, శ్రీరంగరాజుపురం మండలంలో 175 పనులకు 17 పనులు చేసి 3.5 కి.మీ. దూరం, వెదురుకుప్పం మండలంలో 228 పనులకుగాను 21 పనులు చేసి 4 కి.మీ. దూరం, పాలసముద్రం మండలంలో 137 పనులకు 10 పనులు చేసి 2 కి.మీ. దూరం సిమెంట్ రోడ్ల నిర్మాణం పూర్తి చేశారు. కాగా, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి వినియోగించే ముక్కాలించి జల్లి(కంకర) యూనిట్ ధర గతంలో రూ.2,200 నుంచి రూ.2,400 వరకు ఉండేది. ప్రస్తుతం రూ.3,400కు పెరగడంతో పాటు, జల్లి కొరత ఏర్పడింది. దీంతో పలువురు సర్పంచ్‌లు పక్కనున్న తమిళనాడు రాష్ట్ర సరిహద్దు నుంచి తెప్పించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో అదనంగా రవాణా భారం భరించాల్సి వస్తోంది. మరోవైపు పదవీకాలం దగ్గర పడడం, బిల్లుల జాప్యంతో సర్పంచ్‌లు ఆందోళన చెందుతున్నారు. పదవీకాలం పూర్తయితే సొమ్ము కోసం ప్రదక్షిణలు చేయాల్సి వస్తుందేమోనని బెంగపడుతున్నారు. అన్నీ వెరసి నిర్దేశిత లక్ష్యాల సాధనకు అడ్డంకిగా మారింది.

పండగ వేళ... ప్రయాణికుల పాట్లు


సీట్ల కోసం ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

చిత్తూరు రూరల్: పండగ వేళ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వహించారు. సకాలంలో బస్సులు నడపక ప్రశ్నించిన వారిపై దురుసుగా ప్రవర్తించారు. ప్రయాణికులే దేవుళ్లని ఉన్నతాధికారులు అంటున్నా, కిందిస్థాయి సిబ్బంది తీరుతో అదంతా డొల్లని తేలుతోంది. వినాయక చవితి పురస్కరించుకుని తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచి చిత్తూరు, సమీపప్రాంతాలకు అనేక మంది వచ్చారు. పండుగ సందడి ముగియడంతో ఆదివారం ఉదయం నుంచి నగర ఆర్టీసీ బస్టాండ్ ప్రయాణికుల రద్దీతో నిండింది. సాయంత్రం 4 గంటల ప్రాంతంలో అధికసంఖ్యలో చేరుకోవడంతో బస్టాండ్ కిటకిటలాడింది. ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా బస్సులను నడపడంలో ఆర్టీసీ అధికారులు విఫలమయ్యారు. దీంతో బస్సులు రాగానే సీట్ల కోసం నానా పాట్లు పడ్డారు. ఈ నేపథ్యంలో అసిస్టెంట్ మేనేజర్ స్థాయి అధికారి ఒకరు బస్టాండుకు ఇరువైపులా ఉన్న ఎంట్రెన్స్ వద్ద నిల్చున్నారు. వృద్ధులు, నడవలేని వాళ్ళు, చిన్నారులతో కలసి రాగా, బస్టాండ్‌కు ఫర్లాంగు దూరంలోనే వారు వచ్చిన వాహనాలను ఆపేశారు. బస్టాండుకు నడిచి వెళ్లాలని చెప్పడంతో పలువురు ఆయనతో వాగ్వాదానికి దిగారు. దీంతో బస్సుల్లేవు, తిరిగి వెళ్లడంటూ ప్రయాణికులపై అధికారి మండిపడడం విమర్శలకు దారితీస్తోంది. ఆర్టీసీ నష్టాల్లో నడుస్తోందని సమావేశాల్లో చెప్పే ఉన్నతాధికారులు ప్రయాణికుల పట్ల కిందిస్థాయి సిబ్బంది ఎలా ప్రవర్తించాలో నేర్పాలని ప్రయాణికులు అంటున్నారు. రద్దీ సమయంలో అదనపు సిబ్బందిని నియమించి, అవసరమైతే పోలీసు శాఖ సాయం తీసుకోవాలని సూచిస్తున్నారు. అదనపు బస్సులు నడిపి సంస్థకు ఆదాయం సమకూర్చాల్సి ఉందన్నారు. ఇందుకు భిన్నంగా ఆర్టీసీ అధికారులు దురుసుగా ప్రవర్తించడం బాగోలేదని మండిపడుతున్నారు.


వాహనాలను మళ్లిస్తున్న అధికారి

బీఆర్‌ఏయూ అడ్మిషన్ల గడువు పెంపు

చిత్తూరు రూరల్: బీఆర్ అంబేద్కర్ ఓపెన్ వర్శిటీలో డిగ్రీ మొదటి సంవత్సర ప్రవేశాలకు గడువు పొడిగించినట్లు కో-ఆర్డినేటర్ ఆనంద రెడ్డి తెలిపారు. బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సుల్లో ప్రవేశానికి సెప్టెంబరు 7వతేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. రూ.200 అపరాధ రుసుంతో అక్టోబరు 5వతేదీలోగా అడ్మిషన్ పొందవచ్చని వివరించారు. ఇంటర్మీడియట్, ఇంటర్ ఒకేషనల్, ఓపెన్ స్కూల్, రెండేళ్ల ఐటీఐ, పాలిటెక్నిక్ డిప్లమా లేదా 2013 నుంచి 2017 వరకు ఓపెన్ యూనివర్శిటీ నిర్వహించిన అర్హత పరీక్షల్లో ఉత్తీర్ణులైన వారు అర్హులన్నారు. అభ్యర్థులు విద్యార్హత, కులధ్రువీకరణ సర్టిఫికెట్లు, ఆధార్‌కార్డు, రెండు ఫొటోలతో చిత్తూరులోని వర్సిటీ అధ్యయన కేంద్రానికి రావాలన్నారు. ఆన్‌లైన్‌లో ఉచితంగా దరఖాస్తు చేయిస్తామనీ, ఇతర వివరాలకు నెం.96185 10006ను సంప్రదించాలని ఆయన కోరారు.

టమోటా సాగు పద్ధతులపై

జర్మనీ దేశస్థుల సర్వే



టమోటా పంటను పరిశీలిస్తున్న జర్మనీ బృందం

రామసముద్రం: టమోటా పంటసాగు, యాజమాన్య పద్ధతులపై జర్మనీ దేశస్థులు రామసముద్రం మండలంలో ఆదివారం సర్వే నిర్వహించారు. మండలం కేసీపల్లెలో రైతులు పీసీ.రెడ్డెప్పరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, చంద్రారెడ్డి సాగు చేసిన టమోటా పంటలను బృందం పరిశీలించి వివరాలు సేకరించినట్లు ఏపీమాస్ రాష్ట్ర అధికారి వినాయకరెడ్డి తెలిపారు. మొక్కమొక్కకు దూరం, మల్చింగ్, డ్రిప్, కర్రలు, కాయలు కోసే పద్ధతి, బాక్సులకు పేర్చే విధానం, నర్సరీ యాజమాన్య పద్ధతులను వీడియో తీసి వ్యాపార లావాదేవీలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. లింగాకర్షక బుట్టలు పంటలో వాడే విధానంపై అడిగి తెలుసుకున్నారు. వాసుదేవరెడ్డి నర్సరీని వీడియో తీసి మొక్కలు పెంచే విధానం, గిట్టుబాటు ధరలపై రైతులను అడిగి రికార్డు చేశారు. ఈ రికార్డును బీబీసీలో ప్రసారం చేసి అన్ని దేశాల్లోని రైతులకు యాజమాన్య పద్ధతులపై పరిచయం చేయడానికే ఇక్కడకు వచ్చినట్లు వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన హరిత కార్యక్రమంలో భాగంగా రామసముద్రం మండలంలోని మహిళా అభివృద్ధి సంస్థలకు సహాయ సహకారాలు అందించడం జరుగుతుందన్నారు. మహిళాభివృద్ధి సంస్థ చేపట్టిన కార్యక్రమాలను ప్రపంచానికి తెలియజేయనున్నట్లు ఏపీమాస్ ప్రాజెక్ట్ అధికారి డాక్టర్ ఎస్.ప్రహ్లాద తెలిపారు. కార్యక్రమంలో భారతదేశ ప్రాజెక్ట్ సంచాలకులు జోనాథన్, గ్లోరియా, లోహ, పాల్, ఫీటర్, జగన్మోహనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు కాణిపాక వినాయకుడికి ముక్కంటి సారె

శ్రీకాళహస్తి: కాణిపాకం వరసిద్ధి వినాయక ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని శ్రీకాళహస్తీశ్వరాలయం తరపున సోమవారం సారె సమర్పించనున్నట్లు ఈవో భ్రమరాంబ తెలిపారు. గత యేడాది నుంచి ఈ సంప్రదాయాన్ని పాటిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

బ్రహ్మోత్సవాలకు

తిరుపతి విహంగవీక్షణం

పర్యాటకశాఖ డీవీఎం సురేష్‌రెడ్డి

బి.కొత్తకోట: తిరుమల బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుపతిలో విహంగవీక్షణ (హెలీటూరిజం) ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పర్యాటక శాఖ తిరుపతి డీవీఎం సురేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం హార్సిలీహిల్స్‌లో రూ.2కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. తిరుమలకు వచ్చే పర్యాటకులను ఆకట్టుకునేందుకు హెలీటూరిజం ద్వారా హెలీకాప్టర్‌లో విహంగవీక్షణం ఏర్పాటు చేస్తున్నామన్నారు. కడప జిల్లాలోని గండి, చిత్తూరు జిల్లాలోని కాళహస్తి, తిరుచానూరు తదితర ప్రాంతాల విహంగవీక్షణతో పాటు శుభకార్యాలకు, ఫంక్షన్లకు ఈ హెలీటూరిజం ప్యాకేజీలను అందుబాటులోకి తేనున్నట్లు చెప్పారు. జిల్లాలోని కుప్పం యూనిట్‌ను టెండర్ ప్రక్రియ ద్వారా ప్రవేట్ సంస్థలకు లీజ్‌కు ఇచ్చామన్నారు. అదే సమయంలో గతంలో లీజ్‌కు ఇచ్చిన పలమనేరు యూనిట్‌ను పర్యాటక శాఖ సొంతంగానే నిర్వహణ చేస్తుందన్నారు.

తిరుపతి కేంద్రంగా పర్యాటక భవన్

తిరుపతి కేంద్రంగా పర్యాటక భవన్ ను ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని డీవీఎం తెలిపారు. సుమారు 4.2ఎకరాలు విస్తీర్ణంలో ఈ పర్యాటక భవన్ ఏర్పాటు చేసి అందులో అంతర్ రాష్ట్రాల పర్యాటక శాఖ సమాచారంతో పాటు ఆంధ్రప్రదేశ్ లోని పర్యాటక ప్రాంతాల సమాచారాన్ని అందుబాటులో ఉంచామన్నారు. రూ.7కోట్లతో ఆరు కొత్త ఓల్వో బస్సులను పర్యాటక శాఖ ఏర్పాటు చేస్తోందని త్వరలో ఈ బస్సులు తిరుపతి డివిజన్ కు రానున్నాయన్నారు. తమ పర్యాటక బస్సులు పర్యాటక ప్రాంతాలకే కాక శబరమలై, మంత్రాలయం, తదితర ప్రముఖ పుణ్యక్షేత్రాలకు ప్యాకేజీల ద్వారా నిర్వహించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆయన వెంట పర్యాటక మేనేజర్ గంధం మురళీ ఉన్నారు.

పుంగనూరులో సందడే సందడి

● అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు ● ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో హ్యాపీ సండే





హ్యాపీ సండే కార్యక్రమానికి హాజరైన జనం - మహిళలు ఏర్పాటు చేసిన మెప్మాబజారు స్టాల్

పుంగనూరు: కష్టాలు, బాధలను మరిచిపోతూ సంతోషంగా, ఉల్లాసంగా జీవనం సాగించాలని ప్రభుత్వం ప్రవేశపెట్టిన హ్యాపీసండే కార్యక్రమం ఆదివారం పుంగనూరులో సందడిగా సాగింది. ప్రతి నెలా చివరి ఆదివారాన్ని సంతోషాల ఆదివారంగా ప్రభుత్వం ప్రవేశపెట్టడంతో స్థానిక కన్యకాపరమేశ్వరి దేవి ఆలయం వద్ద స్థానిక ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణంలోని మేధావులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, స్వచంద సంస్థలు, కళాకారులు, విద్యార్థులతో కలసి నిర్వహించిన హ్యాపీ సండే కార్యక్రమం సాంస్కృతిక కార్యక్రమాలు, యోగా, కరాటే విన్యాసాలు, చిన్నారులు డ్యాన్సుల మధ్య ముగిసింది. ఉదయాన్నే మున్సిపల్ కమిషనర్ కెఎల్.వర్మ, సిబ్బంది వచ్చారు. మొదటి చిన్న పిల్లలకు ఆటలుపోటీలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన వారికి మిఠాయిలు అందజేశారు. ఈ సందర్భంగా మాస్టర్ ఇస్మాయిల్ మాట్లాడుతూ కరాటేలో శిక్షణ పొందడం వల్ల విద్యార్థుల్లో మనోధైర్యంతో పాటు తెలివితేటలు పెరుగుతాయన్నారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులకు పిల్లలకు కరాటే నేర్పడం మంచిదన్నారు. పుంగనూరుకు చెందిన ఈశ్వరమ్మ భగవద్గీతను చదివి వాటి అర్థాలు వివరిస్తూ అందరినీ ఆకట్టుకున్నారు. మదనపల్లెకు చెందిన గీత భరత నాట్యప్రదర్శన చేశారు. స్థానిక రాయలసీమ చిల్డ్రన్స్ అకాడమి విద్యార్థులు వివిధ రకాల నృత్యాలు ప్రదర్శించారు. ప్రదర్శనల్లో ప్రతిభ కనబరిచిన వారిని దుశ్శావలతో సన్మానించి బహుమతులు అందజేశారు. ఉదయం నుంచి బజారువీధిలో సందడి నెలకొనడంతో రోడ్డున వెళ్లే ప్రజలు కూడా అక్కడకు చేరుకుని కార్యక్రమాలు తిలకించారు. మహిళలు తయారు చేసిన వివిధ వస్తువులతో మెప్మా బజార్ స్టాల్ ఏర్పాటు చేసి విక్రయాలకు ఉంచారు. పట్టణంలో రెండోసారి కార్యక్రమం విజయవంతం చేసిన కమిషనర్ కెఎల్.వర్మను స్థానిక ఆర్యవైశ్యసంఘ నాయకులు ప్రత్యేకంగా స న్మానించి అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటరమణరాజు, ము న్సిపల్ వైస్‌ఛైర్మన్ ఆవుల అమరేంద్ర, జడ్పీటీసీ వెంకటరెడ్డియాదవ్, కౌన్సిలర్లు మంజుల, పూల త్యాగరాజు, ప్రకాశ్, కుమార్‌రాజా, ఆర్యవైశ్య సంఘ సభ్యులు విజయకుమార్, బాలసుబ్రహ్మణ్యం, శ్రీధర్, గురుమూర్తి, ప్రవీణ్, భాను, సుశీలమ్మ, రాజేశ్, డిష్ రాజారెడ్డి, టీడీపీ నాయకులు సుబ్బరాయప్ప, మధుసూదన్‌రాయల్, శ్రీనివాసులు, దినేశ్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



కరాటే విన్యాసాలు చేస్తున్న యువకులు

'గంగ' గదుల కేటాయింపుల్లో నిబంధనలకు నీళ్లు

● నిద్దరోతున్న అధికార యంత్రాంగం

శ్రీకాళహస్తి: తెలుగుగంగ గదుల కేటాయింపుల్లో నిబంధనలకు నీళ్లు చల్లుతున్నారు. బయట వ్యక్తులకు ఈ గదులు కేటాయించారని స్థానికులు ఆరోపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ, నీటి పారుదలశాఖ ఉద్యోగులకు, కాలనీలో పనిచేసే ఔట్‌సోర్సింగ్, కంటిన్ జెంట్, హెచ్ .ఆర్, టైంస్కేల్ ఉద్యోగులకు మాత్రమే తెలుగుగంగ కాలనీలోని గదులు కేటాయించాలి. అయితే అధికారులు ఇష్టారాజ్యంగా గదులను కేటాయిస్తున్నారు.

తెలుగుగంగ ప్రాజెక్టు పర్యవేక్షణ కోసం శ్రీకాళహస్తిలో కార్యాలయం నిర్మించారు. ఇక్కడ పనిచేసే ఉద్యోగులు నివాసం ఉండేందుకు 180 క్వార్టర్స్ నిర్మించారు. ఇందులో సీఈ ఉండేందుకు ఒక భవనం, ఈఈలు నివాసం ఉండేందుకు 4, ఎస్ఈ కోసం ఒకటి, డీఈఈల కోసం 18, ఏ-టైప్ క్వార్టర్స్ 56, బి-టైప్ క్వార్టర్స్ 56, సి-టైప్ క్వార్టర్స్ 44 అప్పట్లో నిర్మించారు. గతంలో ఈ క్వార్టర్స్‌లో కేవలం తెలుగుగంగ ప్రాజెక్టు పరిధిలో పనిచేసే ఉద్యోగులు మాత్రమే నివాసం ఉండేవారు. అయితే నేడు ప్రాజెక్టు పనులు దాదాపు పూర్తి కావడం, శ్రీకాళహస్తిలో ఉన్న తెలుగుగంగ కార్యాలయాన్ని తిరుపతికి తరలించడంతో ఈ క్వార్టర్లు చాలా వరకు ఖాళీగా ఉండిపోయాయి. ప్రస్తుతం 134 క్వార్టర్లను వివిధ వర్గాల వారికి కేటాయించారు. ఇంకా 46 ఖాళీగా ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. కాగా, ఇందులో కొన్నింటిని విద్యాసంస్థలకు ఇచ్చారు. కొన్నింటిలో బాలురు, బాలికల వసతిగృహాలు నిర్వహిస్తున్నారు. మరి కొన్నింటిలో నీటిపారుదలశాఖ కార్యాలయం నిర్వహిస్తున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. తెలుగుగంగకాలనీలో గల ప్రభుత్వ భవనాల్లో కొద్దిమంది మాత్రమే ప్రభుత్వ ఉద్యోగులు నివాసం ఉంటున్నారు. అత్యధిక భవనాలను ప్రైవేటు వ్యక్తులకు అద్దెకు ఇచ్చారు. ఇలా చేయడం వలన విద్యార్థులు, ఉద్యోగస్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. అతి తక్కువ ధరకే వీటిని ప్రైవేటు వ్యక్తులకు కేటాయించారనే విమర్శ కూడా ఉంది. కొందరు ఇతర ప్రభుత్వ శాఖల ఉద్యోగులు కూడా కాలనీలోని భవనాలను తమ ఆధీనంలో ఉంచుకున్నారు. ఈ విషయం తెలుగుగంగ అధికారులకు కూడా తెలుసు. అయినా వారు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కాగా, తెలుగుగంగలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగుల పేరుతో ఇప్పటికీ కొన్ని భవనాలు ఉండటం విశేషం. శ్రీకాళహస్తికి చెందిన ఓ కాంట్రాక్టర్ తెలుగుగంగ భవనాలను అద్దెకు తీసుకుని ప్రైవేటు కంప్యూటర్ సెంటర్ నిర్వహిస్తున్నాడు. ఆయన పేరు మీదే భవనాలు కేటాయించడం విమర్శలకు తావిస్తోంది. అధికారులు స్పందించి తెలుగుగంగ గదుల కేటాయింపుల్లో నిబంధనలు పాటించాల్సి ఉంది.



శ్రీకాళహస్తిలోని తెలుగుగంగ కాలనీలో భవనాలు

టంగ్ ట్విస్టర్స్

1. Clean clams crammed in clean cans.
2. There those thousand thinkers were thining how did the other three thieves go through.
3. Singing Sammy sung songs on sinking sand.
4. Picky people pick Peter Pan PeanutButter, 'tis the peanut-butter picky people pick.

సూక్తి

అసత్యంతో సాధించే విజయం కంటే.. సత్యంతో సాధించే పరాజయమే మేలు.

ఔనా!



డాల్ఫిన్లు ప్రతి అరగంటకు ఒకసారి సముద్ర ఉపరితలానికి వచ్చి ఊపిరి పీల్చుకుంటాయి.

అద్దాల మయసభ

అదో అద్దాల దారి. అందులో అడుగుపెట్టామో.. ఎటు వైపు చూసినా ప్రతిబింబాలే కనిపిస్తాయి. ఏ దిక్కుకు వెళ్లాలో అర్థం కాదు. కాలు తీసి కాలు వేద్దామంటే.. అంతా అయోమయం. అద్దాల తళుకులు, మిరుమిట్లుగొలిపే కాంతులు కనులను మాయ చేస్తాయి. మరి అద్దాల దారుల్లో అసలు దారేదో కనుక్కోవడమే దీని ప్రత్యేకత. ఇదో 'దారి కనుక్కోండి' పజిల్ అన్న మాట. సింగపూర్‌లోని 'విజ్ఞాన కేంద్రం'(సైన్స్ సెంటర్)లో ఆకట్టుకుంటున్న ఈ 'మిర్రర్ మేజ్' ఓ ఆధునిక మయసభ అన్నమాట!



'దారి కనుక్కోండి' పజిల్ అంటే చాలామందికి ఎంతో ఇష్టం. చాలా దేశాల్లో రకరకాల 'మేజ్ పజిళ్లు' పర్యాటకులను ఆకట్టుకుంటాయి. మొక్కజొన్న, పొద్దు తిరుగుడు తోటల్లోనూ తికమక పెట్టే దారులు ఏర్పాటు చేస్తుంటారు. అలానే సింగపూర్‌లో 'సైన్స్ సెంటర్' ఏర్పాటు చేసి 40 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఇటీవలే అందులో ఓ 'మిర్రర్ మేజ్'ను ఏర్పాటు చేశారు. పెద్ద పెద్ద అద్దాలు ఫ్రేములతో దీన్ని తీర్చిదిద్దారు. ఇందులోకి అడుగుపెడితే చాలు.. పైనా, కిందా, ఎటు వైపు చూసినా అద్దాల అందాలే. ఒకటికి పది ప్రతిబింబాలు కనిపిస్తుంటే.. అంతా అయోమయంగా తోస్తుంది. ఎటువైపు వెళ్లాలో తెలియదు. దారి ఉంది కదా అని అటు వైపు వెళ్లామో.. అంతే అది 'డెడ్ ఎండ్'ను సూచిస్తుంది. ప్రతి మలుపులో భ్రమింపచేసే ఎన్నో మాయలు. అసలు దారి ఎటు ఉందో తెలుసుకుంటే ఈ పజిల్ పూర్తి చేసినట్టే. ఈ అద్దాల గందరగోళానికి తోడు, మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులు కళ్లను తప్పుదోవ పట్టిస్తాయి. మొత్తంగా 270 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఉన్న ఆ అద్దాల మేజ్ సందర్శకులన ఎంతగానో ఆకట్టుకుంటోంది. ఈ మేజ్ సెప్టెంబర్ వరకు పర్యాటకుల కోసం అందుబాటులో ఉంటుంది. మయసభను తలపిస్తున్న ఈ మాయ అద్దాల దారిలో నడుస్తూ, తెగ సంతోష పడుతు ఆ జ్ఞాపకాల్ని తమ సెల్‌ఫోనుల్లో బంధించుకుంటున్నారు. ఎవరైనా ఉచితంగానే మిర్రర్ మేజ్‌ను సందర్శించవచ్చు.



- **ఆసియాలోని అతి పెద్ద 'మిర్రర్ మేజ్'గా ఇది రికార్డు సృష్టించింది.**
- **కాంతి భౌతిక ధర్మంతో పాటు, రంగులు కలిగించే భ్రమను సందర్శకులకు తెలియజేయడమే ఈ మిర్రర్ మేజ్ లక్ష్యమని నిర్వాహకులు అంటున్నారు.**
- **బ్రిటన్‌కు చెందిన ప్రముఖ మేజ్ డిజైనర్ 'అడ్రియన్ ఫిషర్' ఈ మేజ్‌ను రూపొందించాడు.**

నవ్వుల్ నవ్వుల్

లంబూ : ఏరా! మేధావీ కొత్త కారు కొన్నావట? ఏ కంపెనీది?

మిస్టర్ మేధావి : కంపెనీ పేరు గుర్తుకు రావడం లేదు కానీ 'టీ'తో స్టార్ట్ అవుతుంది.

లంబూ : అవునా! నాది పెట్రోల్ పోస్తే గానీ స్టార్ట్ కాదు.

చెప్పగలరా?


వనంలో ఉన్నా కానీ మనంలో లేను
దివిలో ఉన్నా కానీ భువిలో లేను
నత్తిలో ఉన్నా కానీ సుత్తిలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?




పడుకున్నప్పటికంటే టీవీ చూస్తుంటేనే ఎక్కువ క్యాలరీలు ఖర్చు అవుతాయి.


బొమ్మ గీయండి



దారి కనుక్కోండి



రంగులు వేయండి



జవాబులు

చెప్పగలరా? : నవ్వు

జంతర్‌మంతర్ :
1. మెలకువ
2. వినియోగం
3. సుప్రభాతం
4. పంచాయతి

జంతర్‌మంతర్

1. మెకువల ▶ ....
2. వియోనిగం ▶ ....
3. భాతంసుప్ర ▶ ....
4. చాపంయతి ▶ ....

చుక్కలు కలపండి





తిరుపతిలో అమ్మాయిల హల్‌చల్



కుప్పంలో వినాయక ఊరేగింపు



పీలేరులో గణపతి విగ్రహాల ఊరేగింపు





ములకలచెరువులో డప్పులతో ఊరేగింపు

పోయిరావయ్య ఓ బొజ్జగణపయ్య!

ఊరూరా నిమజ్జన కోలాహలం



పలమనేరులో యువకుల నృత్యం



పుంగనూరులో..



వెదురుకుప్పంలో బావిగట్టున వినాయకుడు



పీలేరు చెరువులో నిమజ్జనం



పీలేరులో వాయిద్య విన్యాసం

జిల్లాలోని పలు ప్రాంతాలలో ఆదివారం వినాయక విగ్రహాల నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. తిరుపతి, చిత్తూరు, కుప్పం, పలమనేరు, పుత్తూరు, శ్రీకాళహస్తి, పుంగనూరులో జరిగిన నిమజ్జనోత్సవాలలో వేలాది మంది పాల్గొని గణపతిని సాగనంపారు. పీలేరులో రికార్డు స్థాయిలో వందకుపైగా విగ్రహాలతో సాగిన నిమజ్జనోత్సవ ఊరేగింపు కనువిందు చేసింది. డప్పులు.. ఢమరుకాల చప్పుళ్ళు.. బాణాసంచా పేలుళ్లు.. వాయిద్యాల హోరు.. జానపద కళాబృందాల నృత్యాల మధ్య నిమజ్జనోత్సవాలు కోలాహలంగా సాగాయి. పిల్లలు, పెద్దలు, యువకులు, మహిళలు ఉత్సాహంగా పాల్గొని రంగులు చల్లుకుని ఆనందాన్ని ఆస్వాదించారు. ముస్లిం మహిళలు కూడా నిమజ్జనోత్సవ ర్యాలీని తిలకించేందుకు బారులు తీరడం విశేషం. అన్ని పట్టణాలలో గణేశ్ ఉత్సవ కమిటీలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. పీలేరులో అయ్యపునాయుని చెరువులో, తిరుపతిలో వినాయక్‌సాగర్‌లో, చిత్తూరులో కట్టమంచి చెరువులో నిమజ్జనోత్సవాలు జరిగాయి.



చిత్తూరులో క్రేన్ ద్వారా నిమజ్జనం



What is "Reverse Repo" ?

BANK PO/ CLERKS EXAM SPECIAL

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. **The Reserve Bank of India will shortly issue Rs. 50 denomination banknotes in the Mahatma Gandhi (New) Series. What are its features?**
a) It will bear signature of Dr. Urjit R. Patel, Governor, Reserve Bank of India.
b) The new denomination has motif of Hampi with Chariot on the reverse, depicting the country's cultural heritage.
c) The base colour of the note is Fluorescent Blue.
d) All the above e) None of the above

2. **Government of India has approved the implementation of the Interest Subvention Scheme for the year 2017-18 for short term crop loans upto how much amount for each farmer?**
a) Rs.5 lakhs b) Rs. 3.00 lakhs
c) RS.10 lakhs d) Rs.15 Lakhs
e) None of these

3. **'Commercial Paper' (CP) is an unsecured money market instrument issued in the form of a promissory note. The original tenor of a CP shall be between __________**
a) 2 days b) 3 days
c) seven days to one year
d) 4 days e) 5 days

4. **What is "Repo"?**
a) Reasonable interest rate
b) "Repo" means an instrument for borrowing funds by selling securities with an agreement to repurchase the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds borrowed.
c) Responsible interest rate
d) Rounding interest rate
e) None of these

5. **What is "Reverse Repo" ?**
a) It is Bank Rate
b) It is Marginal Standing Facility
c) "Reverse repo" means an instrument for lending funds by purchasing securities with an agreement to resell the securities on a mutually agreed future date at an agreed price which includes interest for the funds lent.
d) It is Cash reserve e) None of these

6. **Tri-party repo is a type of repo contract where a third entity (apart from the borrower and lender), called a Tri-Party Agent, acts as an intermediary between the two parties to the repo to facilitate which services during the life of the transaction?**
a) Collateral selection,
b) Payment and settlement,
c) Custody and management
d) All the above e) None of these

7. **As per the Independence Day speech of Prime Minister how many lakh additional people e- filed Personal Income Tax Returns from 1st April to 5th August, 2017?**
a) 22 lakh b) 56 lakh c) 5.4 lakh
d) 1 lakh e) None of these

8. **When Economic Survey Vol.2 was released?**
a) Feb. 1, 2017 b) Feb. 28, 2017
c) August 12, 2017 d) March 1, 2017
e) None of these

9. **Insolvency and Bankruptcy Code (2016) aims at what?**
a) The Code through its time bound processes aims at providing greater certainty around the bankruptcy process and also bring the Indian statutory regime at par with some of the most legally advanced jurisdictions of the world.
b) Profits c) Donations
d) Humanitarian help e) None of these

10. **What is Insolvency and Bankruptcy Code, 2016 (IBC)?**
a) It is a key economic reform of the Government, providing the much needed unified legal framework to resolve insolvency and provide faster and efficient exit framework for corporates.
b) CPC c) Cr.P.C. d) IPC
e) None of these

11. **Prime Minister of India recently interacted with Young Entrepreneurs at the "Champions of Change" initiative organised by NITI Aayog at Pravasi Bharatiya Kendra. On which themes six groups of Young Entrepreneurs made presentations before the PM?**
a) Soft Power: Incredible India 2.0;
b) Education and Skill Development;
c) Health and Nutrition; Energizing a sustainable tomorrow;
d) Digital India; New India by 2022
e) All the above

12. **Who is the Executive Director of Insolvency and Bankruptcy Board of India (IBBI), New Delhi?**
a) Dr. (Ms.) Mamta Suri b) Ajay Tyagi
c) Vinod Rai d) AravindPanagariya
e) None of these

13. **Alternative Mechanism (AM) was set up to decide on the matters relating to ter ms and conditions of the sale from the stage of inviting of Express of Interests (Eols) till inviting of financial bid. AM consists of which of the following?**
a) Finance Minister
b) Minister for Road Transport & Highways
c) Minister of Administrative Department
d) All the above e) None of these

14. **The gross NPA (GNPA) ratio of the Indianbanking system is at ____ and the stressed advances ratio at 12 per cent as of March 31, 2017.**
a) 4 % b) 9.6% c) 5% d) 6% e) 2%

15. **86.5 percent of the GNPAs are accounted for by large borrowers. Who are called as large barrowers?**
a) Borrowers of Rs.1 Crore
b) Borrowers of Rs.2 Crore
c) Borrowers with aggregate exposure of Rs. 5 crores and above.
d) Borrowers of Rs.3 Lakhs
e) None of these

16. **The Insolvency and Bankruptcy Code, (IBC) provides which of the following?**
a) A single window
b) Time-bound process for resolution of an asset with an explicit emphasis on promotion of entrepreneurship
c) Maximisation of value of assets, and balancing the interests of all stakeholders
d) All the above e) None of these

17. **How many days limit is put by IBC, within which creditors have to agree to a resolution plan, failing which the adjudicating authority under the law will pass a liquidation order on the insolvent company?**
a) 180 days (extendable by a further 90 days)
b) 30 days c) 15 days d) 20 days e) 5 days

18. **When Asset Quality Review (AQR) exer cisew as undertaken? It was a critical step in recognising the aggregate stock of non-performing assets across the banking system - it was a form of "catch-up".**
a) 2014-15 b) 2015-16 c) 2011-12
d) 2010-11 e) None of these

19. **CRILC was started by the Reserve Bank in 2014. In the abbreviation CRILC, the letter C stands for what?**
a) City
b) Central (CRILC:Central Repository of Information on Large Credits)
c) Civil d) Cash e) Count

20. **In the abbreviation WALR, the letter W stands for what?**
a) Week
b) Weighted (WALR : Bank Group-wise Weighted Average Lending Rates)
c) Weak d) Worst e) None of these

21. **All NBFCs arenotified as what under sub clause (iv) of clause (m) of sub section (1) of section 2 read with section 31A of the SARFAESI Act, 2002?**
a) Trusts b) Financial Institutions
c) Autonomous bodies
d) NGOs e) None of these

22. **Who should follow the standard procedures and documentation prescribed by Fixed Income Money Market and Deri vatives Association of India (FIMMDA) as 'Operational Guidelines on CPs'?**
a) Issuers b) Investors
c) Issuing and Paying Agents (IPAs)
d) All the above e) None of these

23. **Who are eligible to issue CPs (Commercial Papers)?**
a) Companies
b) Non-Banking Finance Companies (NBFCs)
c) All India Financial Institutions (AIFIs)
d) All the above
e) None of these

24. **The enactment of the Insolvency and Bankruptcy Code, 2016 (IBC) is a watershed towards improving the which culture in our country?**
a) Social culture b) Credit culture
c) Judicial d) Philosophical
e)None of these

25. **Earlier the last date for payment of taxes and filing of GST Return in Form 3B for the month of July was kept as 20th of August 2017. It has been specified that for those tax payers, who do not want to avail of transitional credit in TRANS1 this month, the date for return filing will be __________ .**
a) 15th August, 2017
b) 17th August, 2017
c) 25th August 2017 d) 9thAugust , 2017
e) None of these

26. **The new paradigm in banking is "banking is necessary, not banks". Further there has been talk about the death of currency. What is it ?**
a) People purchasing gold
b) People adopting the use of smart devise swiping for purchases they make.
c) People purchasing silver
d) People purchasing vehicles
e) None of these

Praturi Potayya Sarma

ANSWERS

1) d 2) b 3) c 4) b 5) c 6) d
7) b 8) c 9) a 10) a 11) e
12) a 13) d 14) b 15) c 16) d
17) a 18) b 19) b 20) b 21) b
22) d 23) d 24) b 25) c 26) b

ఉద్యోగాలు

ఎన్‌హెచ్‌ఐడిసిఎల్

నేషనల్ హైవేస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఎన్ హెచ్ ఐడిసిఎల్)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 32
పోస్టులు - ఖాళీలు: డిప్యూటీ జనరల్ మేనేజర్ 13, మేనేజర్ (ఫైనాన్స్) 10, డిప్యూటీ మేనేజర్ (హెచ్ ఆర్) 1, అసిస్టెంట్ మేనేజర్(హెచ్ ఆర్) 1, ఆఫీస్ అసిస్టెంట్ 7
అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్ (సివిల్) /సిఎ/ ఎస్ఎఎస్/ ఎల్ఎల్‌బి/ ఎంబిఏ/ పీజీ డిప్లొమా(పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్)/ డిగ్రీ + కంప్యూటర్ నాలెడ్జ్(అప్లికేషన్స్, ఇంటర్‌నెట్, ఎంఎస్ ఆఫీస్, అడ్మినిస్ట్రేషన్ , ఎస్టాబ్లిష్‌మెంట్) పూర్తిచేసి ఉండాలి.
వయసు: 55 ఏళ్లలోపు ఉండాలి.
దరఖాస్తు సబ్మిషన్‌కు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: NHIDCL, PTI Building, 3rd Floor, 4, Parliament Street, New Delhi - 110001
వెబ్‌సైట్: www.nhidcl.com

ఆర్‌సిఎఫ్

కపుర్తలలోని రైల్ కోచ్ ఫ్యాక్టరీ (ఆర్‌సిఎఫ్)- కింది ట్రేడ్స్‌లో **అప్రెంటిస్**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 101
ట్రేడ్స్ వారీ ఖాళీలు: ఫిట్టర్ 25, వెల్డర్ 27, మెషినిస్ట్ 8, పెయింటర్ 7, కార్పెంటర్ 7, మెకానిక్(మోటార్ వెహికిల్)4, ఎలక్ట్రీషియన్ 14, ఎలక్ట్రానిక్ మెకానిక్ 2, ఎసి & రిఫ్రిజిరేటర్ మెకానిక్ 7
అర్హత: దరఖాస్తు నాటికి 50 శాతం మార్కులతో మెట్రిక్యులేషన్ / పదోతరగతి ఉత్తీర్ణత + సంబంధిత ట్రేడ్‌లో ఐటిఐ/ ఎన్ టిసి/ ఎన్ సివిటి సర్టిఫికెట్ ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 15 నుంచి 24 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: అకడమిక్ మెరిట్ ఆధారంగా
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 21
వెబ్‌సైట్: www.rcf.indianrailways.gov.in

చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్


చిత్తరంజన్ లోకమోటివ్ వర్క్స్ (సిఎల్‌డబ్ల్యు)- స్పోర్ట్ పర్సన్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 10
క్రీడా విభాగాలు: ఆర్చరీ, జిమ్నాస్టిక్స్, హాకీ, అథ్లెటిక్స్, క్రికెట్, ఫుట్‌బాల్
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఇంటర్ + నిముషానికి 30 ఇంగ్లిష్ పదాలు/ 25 హిందీ పదాల టైపింగ్ వేగం ఉండాలి.
వయసు: ఆగస్టు 17 నాటికి 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: స్పోర్ట్స్ ట్రయల్, ఇంటర్వ్యూ, సర్టిఫికెట్ వెరిఫికేషన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.100 ఇండియన్ పోస్టల్ ఆర్డర్ లేదా బ్యాంక్ డ్రాఫ్ట్ ను దరఖాస్తుకు జతచేయాలి. ఆసక్తిగల అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి.
దరఖాస్తు పోస్ట్ ద్వారా చేరేందుకు ఆఖరు తేదీ: అక్టోబరు 3
చిరునామా: Chief Personnel Officer, GM's Building/CLW, PO- Chittaranjan, Burdwan Dt - 713331
వెబ్‌సైట్: www.clw.indianrailways.gov.in

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these
2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these
3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18 : 7 (3) 14 : 15 (4) 17 : 8
(5) None of these
4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these
5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these
6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these
7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above
8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
(1) $\frac{1}{10}$ (2) $\frac{2}{5}$ (3) $\frac{2}{7}$ (4) $\frac{5}{7}$ (5) None of these
9. How many five-digit numbers can be formed using the digits 2, 3, 8, 7, 5 exactly once such that the number is divisible by 125?
(1) 0 (2) 1 (3) 4 (4) 3 (5) 5
10. Bipin invested ₹ 1,50,000 in a business . After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same business while Bipin invested an additional ₹ 3,00,000. Due to its rising popularity, Jawed also invested ₹ 5,00,000 in the same. If the profit earned at the end of one year by Bipin is ₹ 37,400 and by Lucky is ₹ 42,000, then find the profit earned by Jawed.
(1) ₹ 25,200 (2) ₹ 28,800 (3) ₹ 31,200
(4) ₹ 32,200 (5) ₹ 34,280

Direction (11 - 15): In the following question two equations I and II are given. Solve the equations and answer the questions.

Give Answer if

(1) $x > y$ (2) $x \geq y$ (3) $x < y$ (4) $x \leq y$
(5) $x = y$ or Relation between x and y cannot be established.

11. I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
II. $(81)^{1/4} y + (343)^{1/3} = 0$



B. Krishna Kishore
Senior Faculty
Dimensions Coaching Centre, Guntur.

RRB, PO's & Clerks Special

12. I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
13. I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
14. I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
15. I. $(x^{7/5} \div 9) = 169 \div x^{3/5}$
II. $y^{1/4} \times y^{1/4} \times 7 = 273 \div y^{1/2}$

Answers With Explanation

(1-5) :

1. (3) Required total
$= \frac{100}{25} \times 7 + \frac{200}{5} \times 2 + \frac{300}{15} \times 7 + \frac{400}{5} \times 2 + \frac{500}{25} \times 19 + \frac{600}{12} \times 4$
$= 28 + 80 + 140 + 160 + 380 + 200$
$= 988$

2. (4) Required no. of female in HR department
$= 600 \times \frac{8}{12} = 400$

3. (1) Required ratio
$= 400 \times \frac{2}{5} : 500 \times \frac{19}{25}$
$= 160 : 380$
$= 8 : 19$

4. (1) No. of females working in Content department
$= \frac{100}{25} \times 18 = 72$
Production department
$= \frac{400}{5} \times 3 = 240$
HR department $= \frac{600}{12} \times 8 = 400$
Account department $= \frac{300}{15} \times 8 = 160$
∴ Required answer is Content department

5. (5) Required total
$= 100 + 200 + 300 + 400 + 500 + 600$
$= 2100$

6. (4) Let he should pay ₹ x at the third year.
ATQ,
$x = 3000\left(1 - \frac{10}{100}\right)^3 - 1000\left(1 + \frac{10}{100}\right)^2 - 1000\left(1 + \frac{10}{100}\right)^1$
$\Rightarrow x = 3993 - 1210 - 1100$
$\Rightarrow x =$ ₹ 1683

7. (3) 'LOGARITHMS' contains 10 different letters.
Required no. of words
= No. of arrangement of 10 letters, taking 4 at a time.
$= 10_{P_4} = \frac{10 \times 9 \times 8 \times 7 \times 6!}{6!}$
$= 5040$

8. (3) Here, n(s) = 10 + 25 = 35
and n(E) = 10
So, P (E) $= \frac{n(E)}{n(S)}$
P (getting a prize) $= \frac{10}{10 + 25}$
$= \frac{10}{35} = \frac{2}{7}$

9. (4) Let us find some of the smaller multiples of 125. They are 125, 250, 375, 500, 625, 750, 875, 1000 ...
A five-digit number is divisible by 125, if the last three digits are divisible by 125. So the possibilities are 375 and 875, 5 should come in unit's place, and 7 should come in ten s place. Thousand's place should contain 3 or 8. We can do it in 2! ways. Remaining first two digits, we can arrange in 2! ways. So we can have 2! × 2! = 4 such numbers.
There are: 23875, 32875, 28375, 82375.

10. (2) Bipin invested ₹1,50,000 in an educational startup.
After 5 months, Lucky invested ₹ 6,25,000 in the same startup while Bipin invested an additional ₹ 3,00,000.
Total investment made by Bipin
= 150000 × 5 + 450000 × 7 = ₹ 39,00,000
Total investment made by Lucky
= 625000 × 7 = ₹ 43,75,000
Let the number of months for which Jawed made the investment be ₹ a
Ratio of profits
= 3900000 : 4375000 : 500000 a
= 156 : 175 : 20a
Let the total profits be ₹ b
Given, profit earned at the end of one year by Bipin is ₹ 37,440 and by Lucky is ₹ 42,000.
$\frac{156}{156 + 175 + 20a} \times b - 37440$
and $\frac{175}{156 + 175 + 20a} \times b - 42000$
Solving these two equations we get,
$a = 6$
and $b =$ ₹ 1,08,240
Profit made by Jawed
= 108240 − 37440 − 42000
= ₹ 28,800

(11-15) :

11. (5) I. $\sqrt{1225x} + \sqrt{4900} = 0$
$\Rightarrow 35x = -70$
$\Rightarrow x = -2$
II. $(81)^{\frac{1}{4}} y + (343)^{\frac{1}{3}} = 0$
$\Rightarrow 3y = -7$
$\Rightarrow y = \frac{-7}{3}$
Clearly, $x > y$

12. (3) I. $\frac{18}{x^2} + \frac{6}{x} - \frac{12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow \frac{18 + 6x - 12}{x^2} = \frac{8}{x^2}$
$\Rightarrow 6x + 6 = 8$
$\Rightarrow 6x = 2 \quad \Rightarrow x = \frac{2}{6} = \frac{1}{3}$
II. $y^3 + 9.68 + 5.64 = 16.95$
$\Rightarrow y^3 = 16.95 - 15.32$
$\Rightarrow y^3 = 1.63 \quad \Rightarrow y = \sqrt[3]{1.63}$
Clearly, $x < y$

13. (1) I. $\frac{(2)^5 + (11)^3}{6} = x^3$
$\Rightarrow \frac{32 + 1331}{6} = x^3 \quad \Rightarrow \frac{1363}{6} = x^3$
$\Rightarrow x^3 = 227.16$
II. $4y^3 = -(589 \div 4) + 5y^3$
$\Rightarrow y^3 = \frac{589}{4} \quad \Rightarrow y^3 = 147.25$
Clearly, $x > y$

14. (2) I. $12x^2 + 11x + 12 = 10x^2 + 22x$
$\Rightarrow 2x^2 - 11x + 12 = 0$
$\Rightarrow 2x^2 - 8x - 3x + 12 = 0$
$\Rightarrow 2x(x - 4) - 3(x - 4) = 0$
$\Rightarrow (2x - 3)(x - 4) = 0$
$\Rightarrow x = \frac{3}{2}, 4$
II. $13y^2 - 18y + 3 = 9y^2 - 10y$
$\Rightarrow 4y^2 - 8y + 3 = 0$
$\Rightarrow 4y^2 - 2y - 6y + 3 = 0$
$\Rightarrow 2y(2y - 1) - 3(2y - 1) = 0$
$\Rightarrow (2y - 3)(2y - 1) = 0$
$\Rightarrow y = \frac{3}{2}, 1$
Clearly, $x \geq y$

15. (5) I. $\left(x^{\frac{7}{5}} \div 9\right) = 169 \div x^{\frac{3}{5}}$
$\Rightarrow \frac{x^{\frac{7}{5}}}{9} = \frac{169}{x^{\frac{3}{5}}}$
$\Rightarrow x^{\frac{7}{5} + \frac{3}{5}} = 169 \times 9$
$\Rightarrow x^{\frac{10}{5}} = 169 \times 9$
$\Rightarrow x^2 = 169 \times 9 \quad \Rightarrow x = 39 - 39$
II. $y^{\frac{1}{4}} \times y^{\frac{1}{4}} \times 7 = 273 \div y^{\frac{1}{2}}$
$\Rightarrow y^{\frac{1}{2} + \frac{1}{2}} = \frac{273}{7} \quad \Rightarrow y = 39$
Clearly, $x \geq y$

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్- ఎస్ 3, ఎస్ 5 గ్రేడ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 151
ఎస్ 5 గ్రేడ్ పోస్టులు
ఫోర్‌మన్
విభాగం: ఎలక్ట్రికల్ **ఖాళీలు:** 40
అర్హత: 60 శాతం మార్కులతో డిప్లొమా(ఎలక్ట్రికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) ఉత్తీర్ణులై ఉండాలి
విభాగం: ఇన్‌స్ట్రుమెంటేషన్ **ఖాళీలు:** 35
అర్హత: పస్టుక్లాస్ మార్కులతో డిప్లొమా (ఇన్‌స్ట్రుమెంటేషన్ / ఇన్‌స్ట్రుమెంటేషన్ & కంట్రోల్ ఎలక్ట్రానిక్స్ & ఇన్‌స్ట్రుమెంటేషన్ / ఎలక్ట్రికల్ & ఇన్‌స్ట్రుమెంటేషన్ / ఎలక్ట్రానిక్స్ / ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్) పూర్తిచేసి ఉండాలి
జూనియర్ కెమిస్ట్ **ఖాళీలు:** 12
అర్హత: 55 శాతం మార్కులతో ఎమ్మెస్సీ(కెమిస్ట్రీ) ఉత్తీర్ణులై ఉండాలి
జూనియర్ సూపరింటెండెంట్
విభాగం: అఫిషియల్ లాంగ్వేజ్ **ఖాళీలు:** 5
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ (హిందీ లిటరేచర్)/ డిగ్రీ + డిప్లొమా(ట్రాన్స్‌లేషన్ ఇన్ హిందీ టు ఇంగ్లిష్ వైస్ వర్సా) పూర్తిచేసి ఉండాలి ఇంగ్లిష్ ఒక సబ్జెక్టుగా ఉండాలి. కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి.
ఎస్ 3 గ్రేడ్ పోస్టులు
అసిస్టెంట్
విభాగం: స్టోర్స్ & పర్చేజ్ **ఖాళీలు:** 15
అర్హత: 55 శాతం మార్కులతో డిగ్రీ ఉత్తీర్ణత+ కంప్యూటర్ అప్లికేషన్ స్కిల్స్
అకౌంట్స్ అసిస్టెంట్ **ఖాళీలు:** 24
అర్హత: 55 శాతం మార్కులతో బీకాం డిగ్రీ ఉత్తీర్ణత + కంప్యూటర్ పరిజ్ఞానం ఉండాలి
మార్కెటింగ్ అసిస్టెంట్ **ఖాళీలు:** 20
అర్హత: 55 శాతం మార్కులతో బీబీఏ/ బీబీఎస్/ బీబీఎం/ బీఎంఎస్ ఉత్తీర్ణత + కంప్యూటర్ అప్లికేషన్స్‌లో బేసిక్ నాలెడ్జ్ & ఎమ్మెస్ ఆఫీస్ పరిజ్ఞానం ఉండాలి
వయసు: దరఖాస్తు నాటికి 18 ఏళ్లు నిండి ఎస్ 5 గ్రేడ్ పోస్టులకు 30 ఏళ్లు, ఎస్ 3 గ్రేడ్ పోస్టులకు 28 ఏళ్లు మించరాదు
ప్రొబేషన్: ఏడాది
ఎంపిక: రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్, స్కిల్ టెస్ట్, కంప్యూటర్ ప్రొఫిషియెన్సీ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

అడ్మిషన్స్

ఎన్ఐఇఎల్ఐటి

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఇఎల్ఐటి)- 24 వారాల పీజీ **డిప్లొమా (ఇండస్ట్రియల్ ఆటోమేషన్ సిస్టం డిజైన్)** కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు ప్రారంభం: సెప్టెంబరు 25 నుంచి
అర్హత: బీఇ/ బీటెక్ ఉత్తీర్ణత
వెబ్‌సైట్: http://nielit.gov.in/calicut

మేనేజ్

నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్ మేనేజ్‌మెంట్(మేనేజ్)- పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మేనేజ్‌మెంట్ (అగ్రి బిజినెస్ మేనేజ్‌మెంట్) కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
కోర్సు వ్యవధి: రెండేళ్లు
అర్హత: కనీసం 50 శాతం మార్కులతో ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నిర్వహించే క్యాట్ 2017లో అర్హత పొంది ఉండాలి.
దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: 2018 జనవరి 1
వెబ్‌సైట్: www.manage.gov.in

వర్షంతో చెరువులకు జలకళ

గుడుపల్లె: మండలంలో గత 20 రోజులుగా కురుస్తున్న వర్షాలకు చెరువులు జలకళ సంతరించుకున్నాయి. పెద్ద చెరువులు 20కి పైగా సగభాగం వరకు నిండగా, చిన్న చెరువులు 30కి పైగా ఉండగా అన్ని చెరువులు నిండిపోయాయి. ఐదు సంవత్సరాల తర్వాత చెరువులకు నీరు చేరడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చెరువుల ఆయకట్ట కింద పంటలు వేసేందుకు సన్నద్ధమౌతున్నారు. గ్రామాల్లోని రైతులు చెరువుల వద్ద ప్రత్యేక పూజలు చేసి బలులు సమర్పించి మొక్కుకుంటున్నారు. ఈసారి బాగా పంట పండాలని గ్రామ దేవతలను వేడుకుంటున్నారు.

కోలాహలంగా వినాయక నిమజ్జనం



నిమజ్జనానికి తరలుతున్న వినాయక విగ్రహాలు

కుప్పం రూరల్/రామకుప్పం/వి.కోట: వినాయక చవితి సందర్భంగా ప్రతిష్ఠించిన విగ్రహాలను మూడవ రోజు ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. కుప్పం మండల పరిధిలో లక్ష్మీపురం వద్ద ఉన్న వినాయక విగ్రహాన్ని మేళతాళాలలు, డప్పు వాయిద్యాలతో పురవీధుల్లో ఊరేగించారు. కుప్పం చెరువు కట్ట మీద నుంచి బైపాస్ సర్కిల్ వద్ద వరకు స్వామివారిని ఊరేగించారు. నూలుకుంటలోని పంచాయతీలో ఏర్పాటు చేసిన భారీ విగ్రహం వద్ద భక్తులకు సర్పంచ్ కృష్ణమూర్తి అన్నదాన తీర్థప్రసాదాలను పంపిణీ చేశారు. రెస్కో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయస్వామి వద్ద టీడీపీ యువ నాయకుడు హర్ష ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. అలాగే కొత్తపేటలో వెలిసిన వరసిద్ధి వినాయక స్వామి రథోత్సవాన్ని ధర్మకర్త వెంకటేశ్, కార్యదర్శి లక్ష్మీపతి ఆధ్వర్యంలో వైభవంగా చేపట్టారు. భక్తాదులకు అన్నదాన తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. కార్యక్రమంలో యువకులు తదితరులు పాల్గొన్నారు. ● రామకుప్పం మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం వినాయక నిమజ్జోనత్సవం కోలాహలంగా జరిగింది. మూడు రోజుల పాటు పూజలందుకున్న విగ్రహాలను యువకులు ఊరేగించి నిమజ్జనం చేశారు. మండల కేంద్రంలోని రామ్‌నగర్ కాలనీ, రెడ్డివీధి తదితర ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాలను యువకులు డప్పులహోరు, బాణసంచా పేలుళ్ల మధ్య పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం జలప్రవేశం చేయించారు. ● వి.కోటలో వాడవాడలా కొలువుతీరిన బొజ్జగణపయ్యలను ఆదివారం వైభవంగా నిమజ్జనం చేశారు. వి.కోట మార్కెట్‌లో కొలువుతీరిన భారీ వినాయకుడిని, కన్యకాపరమేశ్వరి వీధి, దుర్గానగర్, భారత్‌నగర్, కుప్పం రోడ్డులో ఏర్పాటు చేసిన విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. బాణసంచా పేలుళ్లు, డప్పు వాయిద్యాలు, కోలాటల నడుమ ఊరేగింపుగా పట్టణంలోని లాంగ్‌బజారులో ప్రదర్శనగా తీసుకువెళ్ళారు. పైపల్లె చెరువు, దయ్యాలపల్లె చెరువుల్లో నిమజ్జనం చేశారు. అలాగే గ్రామాల్లోనూ గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

కుప్పకూలిన 'ఎడ్యుకేషన్' ప్రహరీ

'ద్రావిడ'లో నాసిరకం నిర్మాణాలకు సాక్ష్యం

కుప్పం: ద్రావిడ విశ్వవిద్యాలయంలో జరుగుతున్న నిర్మాణాలు, వాటి నాణ్యతల గురించి బయటి ప్రపంచానికి తెలియడంలేదు. స్థానికంగా ఉన్న ఇంజినీరింగు విభాగం ఆధ్వర్యంలో సాగుతున్న పనులపై పర్యవేక్షణ పూర్తిగా కొరవడింది. కనీసమైన సాంకేతిక పద్ధతులు పాటించకుండా నిర్మించిన కట్టడాలు నిలువునా కుప్పకూలుతున్న సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు భవనాలకు రూ.లక్షల వ్యయంతో అరకొరగా నిర్మించిన ప్రహరీ చిన్నపాటి వర్షాలకే కుప్పకూలడం దీనికి తాజా ఉదాహరణ.

కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయం ప్రవేశ మార్గానికి ఎడమవైపున ఆమధ్య ఎడ్యుకేషన్ డిపార్టుమెంటుకు సంబంధించిన భవనాలను నిర్మించారు. ఇక్కడ కొండలు, గుట్టలున్నాయి. అంతా బాగానే ఉంది కానీ.. ఈ భవనాల చుట్టూ ప్రహరీ నిర్మాణానికి గతంలో ప్రణాళికలు సిద్ధం చేశారు. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు కుడి, ఎడమల మాత్రం కొద్దిదూరం ప్రహరీ నిర్మించి ఆపేశారు. ఇందులో ఎడమ వైపున నిర్మించిన ప్రహరీ ఇటీవల కురిసిన చిన్నపాటి వర్షాలకు కుప్పకూలిపోయింది. కూలిన తర్వాత ఆ కట్టడాలకు వాడిన పదార్థాలు పరిశీలిస్తే ఈ నిర్మాణం పరమ నాసిరకంగా సాగినట్లు స్పష్టంగా తెలిసిపోతోంది. ఎక్కడ ఎలా నిర్మిస్తే గట్టిగా నిర్మాణం నిలబడుతుందన్న సాంకేతిక పద్ధతులను అధ్యయనం చేసిన సూచనలు కూడా కనిపించడంలేదు. ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు భవనాలు ఎత్తైన ప్రదేశంలో ఉన్నాయి. వాటికి దిగువ భాగాన పల్లపు ప్రాంతంలో ఉన్న ఆర్చికి ఆనుకుని ప్రహరీ కొంత భాగం నిర్మించారు. ఎడమవైపున ఉన్న ప్రహరీకి పై భాగాన గుట్టలు ఉన్నాయి. ఇక్కడ వాటర్‌షెడ్డు డిపార్టుమెంటు రెండు వాటర్‌షెడ్లను కూడా నిర్మించింది. పై భాగాన వాటర్‌షెడ్లు నిర్మించినపుడు వానలు వస్తే ఆ వాన నీరు అక్కడ నిలిచి, మరీ ఎక్కువైతే కింది భాగానికి పొంగి ప్రవహిస్తుందని సాంకేతికత అనే పదం ఏమాత్రం తెలియని సామాన్యులు కూడా చెబుతారు. ఈ ప్రవాహాన్ని ఆపాలంటే కొన్ని ప్రత్యేక పద్ధతుల్లో ప్రహరీని నిర్మించాల్సి ఉంటుంది. ఆ పద్ధతులు పాటించకపోగా, పరమ నాసిరకంగా ప్రహరీ నిర్మాణం చేయడంతో చిన్నపాటి వర్షాలకే కుప్పకూలింది. కనీసమైన బేస్‌మెంటు లేకుండా పైపైనే కట్టడం నిర్మించినట్లు కుప్పకూలిన ప్రహరీని గమనిస్తే ఎవరికైనా ఇట్టే తెలిసిపోతుంది. పైగా ప్రహరీని పూర్తి స్థాయిలో నిర్మించలేదు. ఎక్కడైనా ప్రహరీ అంటే ప్రధాన భవనాలకు చుట్టూ నిర్మిస్తారు. ఇక్కడ మాత్రం ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు ప్రవేశద్వారానికి కుడి, ఎడమల కొంత దూరం మాత్రమే నిర్మించి వదిలేశారు. దీనివల్ల ఎడ్యుకేషన్ డిపార్టుమెంటు భవనాలకు ప్రత్యేకంగా చేకూరిన రక్షణ ఏమీ లేదు. అటువంటపుడు ముక్కలుగా ప్రహరీని ఎందుకు నిర్మించారన్నది ప్రశ్న. కేవలం కాంట్రాక్టరు, అధికారుల ప్రయోజనాలకోసమే ఈ నాసిరకం నిర్మాణం చేశారన్న విమర్శలు వినబడుతున్నాయి. కుడివైపున నిర్మించిన ప్రహరీ భాగం కూడా నేడో, రేపో కూలేందుకు సిద్ధంగా ఉంది. దీనిపై ద్రావిడ విశ్వవిద్యాలయం డీఈ భాస్కర్‌ను వివరణ కోరగా, ప్రహరీకి పై భాగాన ఉన్న వాటర్‌షెడ్డు నిర్మాణాల్లో ఇటీవల కురిసిన వర్షాలకు నీరు చేరి, అది కిందికి ప్రవహించడంతో ప్రహరీ కూలిందని చెప్పారు. నిధులు చాలకపోవడంవల్ల పూర్తి స్థాయిలో ప్రహరీ నిర్మాణం చేయలేదని, అందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపుతున్నామని వివరించారు.



కూలిన ప్రహరీ కట్టడం

కోళ్ల ఫారాలను తరలించాలంటూ ధర్నా

వి.కోట: మండల పరిధిలోని ఓగు వద్ద ఉన్న కోళ్ల ఫారాల వల్ల ఈగలతో వేగలేక పోతున్నామని ఆళ్ళవారిపల్లె, మట్టిగుట్టపల్లె, దేవరాజుపురం, ఓగు గ్రామాల ప్రజలు ఆదివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా మహిళలు ఈగల మోతతో కనీసం తిండితినలేక పోతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ఆందోళన చేసినా పట్టించుకోలేదని వాపోయారు. మహిళలు ఈగల వ్యాప్తికి కారణమవుతున్న కోళ్ల ఫారం వద్దకు చేరుకుని అక్కడ సిబ్బందితో వాదనకు దిగి ఓ సందర్భంలో ఫారం లోనికి జొరబడి పైప్‌లైన్‌ను పాక్షికంగా పగులగొట్టారు. అక్కడ కోడిగుడ్ల కోసం నిల్వ ఉంచిన ట్రేలను పడేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు కోళ్ల ఫారం వద్దకు చేరుకుని మహిళలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. దీంతో పోలీసులు, గ్రామస్థులకు మధ్య వాగ్వావాదం చోటుచేసుకుంది. సదరు కోళ్ల ఫారం అధికార పార్టీకి చెందిన నేతది కావడంతో అధికారులు చర్యలు చేపట్టేందుకు వెనకాడుతున్నారని ఆరోపిస్తూ ఆందోళనకు దిగారు. కోళ్ల ఫారాలను వెంటనే తరలించాలని చేయాలని డిమాండు చేశారు. అనంతరం గ్రామస్తులు, మహిళలు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని ఎస్‌ఐ కోసం సాయంత్రం వరకూ వేచి చూశారు. ఎస్‌ఐ అందుబాటులో లేక పోవడంతో వెనుతిరిగారు.



పోలీసులతో గ్రామస్తుల వాగ్వావాదం

సినిమా గైడ్

శ్రీమహాలక్ష్మి	:	దండుపాళ్యం-2
లక్ష్మీ మూవీలాండ్	:	ఫిదా
ఎస్ఆర్ఎం	:	నిన్నుకోరి
మురుగన్	:	మాయామాల్

వైసీపీ దుష్ప్రచారానికి చెక్‌పెట్టండి: గౌనివారి

శాంతిపురం: ప్రభుత్వంపై ప్రతిపక్ష వైసీపీ చేపడుతున్న దుష్ప్రచారానికి చెక్ పెట్టాలని, అదేవిధంగా మూడన్నఏళ్లుగా రాష్ట్రాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు పడుతున్న కష్టాన్ని ప్రజలకు తెలియబరచాలని ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అన్నారు. ఆదివారం శాంతిపురం టీడీపీ కార్యాలయంలో కార్యకర్త సమావేశం జరిగింది. మొదట పలువురు కార్యకర్తలు, నాయకులు మాట్లాడుతూ పలు సమస్యలు విన్నవించుకున్నారు. అందులో బిల్లులు సక్రమంగా మంజూరు కాలేదని, సిమెంటు రోడ్లకు నిధులు లేవని విన్నవించుకున్నారు. స్పందించిన ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు సమస్యలన్నీ పరిష్కరిస్తామని హామీచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పల్లెల్లో 32 సిమెంటు రోడ్లకు నిధులు మంజూరయ్యాయని, కాంట్రాక్టర్లు పనులు చేపట్టాలన్నారు. అలాగే 8 అంగన్‌వాడీ కేంద్రాల పనులు కూడా చేపట్టాలన్నారు. పనులు త్వరగా పూర్తిచేసేందుకు మండల స్థాయి ప్రజాప్రతినిధులు చొరవ తీసుకోవాలన్నారు. కార్యకర్తలు, నేతలు సమన్వయంతో పని చేస్తేనే పార్టీ పటిష్ఠమౌతుందన్నారు. త్వరలో జరుగబోయే ఇంటింటి తెలుగు దేశానికి కార్యకర్తలు నాయకులు సిద్ధం కావాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడ జరగని విధంగా శాంతిపురంలో జరిగేందుకు నేతలు నడుంబిగించాలన్నారు. మూడన్నరేళ్లలో గ్రామాల వారీగా జరిగిన అభివృద్ధిని కరపత్రాల ద్వారా ప్రజలకు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో రెస్కో వైస్ చైర్మన్ చలపతిస్వామి, టీడీపీ మండల అధ్యక్షుడు విజయరామిరెడ్డి, ఎంపీపీ పుష్ప, వైస్‌ఎంపీపీ ఉదయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ మణి, నాయకులు గోపాల్, విజయ్‌కుమార్, కేశవులు, ఊయ్యాల జయరాంరెడ్డి, విశ్వనాథనాయుడు, మునిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు

కాపులను బీసీల్లో చేర్చండి

రామకుప్పం: కాపు, వక్కలిగలను బీసీల్లో చేర్చాలని కాపు సంఘ కుప్పం నియోజకవర్గ అధ్యక్షుడు రాజగోపాల్, మండలాధ్యక్షుడు వెంకటాచలంగౌడు డిమాండు చేశారు. కాపులు ఆర్థికంగా సామాజికంగా వెనుకబడి ఉన్నారని, బీసీల్లో చేర్చితేనే అన్నీ విధాలా అభివృద్ధి చెందుతారని అన్నారు. కాపు కార్పొరేషన్ ద్వారా సకాలంలో రుణాలు మంజూరు చేయాలని, అన్ని మండల కేంద్రాల్లో కాపు కమ్యూనిటీ హాళ్లు నిర్మించాలని కోరారు. సమావేశంలో ఆనందగౌడు, రాజగోపాల్, రాధాకృష్ణారెడ్డి, నారాయణస్వామి, ఆనందగౌడు, సుబ్రహ్మణ్యం, ఆనందకుమార్, వేణు, రామూర్తి, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నేతలు

31న సంచార జాతుల గర్జన సభ

పలమనేరు రూరల్ : అనంతపురం పట్టణంలోని కృష్ణ కళామందిరంలో 31వ తేదీ ఉదయం 11 గంటలకు సంచార జాతుల గర్జన సభను (విముక్త జాతుల దినోత్సవం) నిర్వహించనున్నట్టు సంచార జాతుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసల రవి తెలిపారు. ఈ కార్యక్రమానికి దాసరి,వాల్మీకి, బోయ, పూసల, జోగి, బుడబుక్కల, వడ్డెర, పత్రా, దొమ్మర, గంగిరెద్దుల, ఫకీరు, కృష్ణబలిజ తదితర 60 జాతుల వారు హాజరు కావాలని ఆయన కోరారు. జిల్లాకు రెండు సంక్షేమ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని తమ జాతులకు కూడా వర్తింపజేయాలన్న తదితర 12 డిమాండ్లతో ఈ గర్జన సభను ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు.

ఘనంగా గణపతి ప్రతిమల నిమజ్జనం

వాడవాడలా ఉత్సాహంగా ఉట్లోత్సవాలు



గంగవరంలో నిమజ్జనానికి తరలుతున్న విగ్రహాలు



నిమజ్జన వేడుకల్లో బైరెడ్డిపల్లె యువకులు

పలమనేరు రూరల్ : పలమనేరు పట్టణంలో చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ వినాయక ప్రతిమలలో కొన్నింటిని ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. మరి కొన్ని ప్రాంతాల్లో నిర్వాహకులు, యువకులు ఉట్లోత్సవాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యువత రంగు నీళ్లను చల్లుకుంటూ ఉత్సాహంగా ఉట్లను కొట్టారు. సాయంత్రం పాట కచేరీలు నిర్వహించారు. అనంతరం వినాయక ప్రతిమలను మేళతాళాలు, బాణసంచా పేలుళ్ళమధ్య పలమనేరు పట్టణ పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు. పట్టణ సమీపంలోని బొమ్మిదొడ్డి చెరువులో విగ్రహాలను నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమాల్లో యువత పెద్దఎత్తున పాల్గొన్నారు.

గంగవరం : మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం వినాయక విగ్రహాలను ఘనంగా నిమజ్జనం చేశారు. గంగవరంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలను యువత బ్యాండుమేళాలు, బాణసంచా పేలుళ్లతో ఊరేగింపుగా తీసుకెళ్ళి మదనపల్లె రోడ్డులోని చెరువులో నిమజ్జనం చేశారు. కల్లుపల్లెలో యువకులు వినాయక మండపం వద్ద ఉట్టికోట్టే కార్యక్రమం ఏర్పాటు చేసి, విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

బైరెడ్డిపల్లె : మండలంలో ఆదివారం వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. బైరెడ్డిపల్లెలోని బీసీ, ఎస్సీ కాలనీ, జవుకుపాళ్యం, కురబవీధి, చంద్రబాబు కాలనీ, ఇందిరమ్మ కాలనీ తదితర చోట్ల ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను బాణసంచా పేలుళ్ల, డప్పు వాయిద్యాలతో యువకులు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సాహాలతో విగ్రహాలను ఊరేగించారు. అనంతరం సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. బురిశెట్టిపల్లెలో యువకులు ఉట్లోత్సవం నిర్వహించి ఉట్లమాను ఎక్కి నగదు చేజిక్కించుకున్న యువకులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. వినాయక విగ్రహాల నిమజ్జన కార్యక్రమంలో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.

బంగారుపాళ్యం : మండలంలో ఏర్పాటు చేసిన అనేక వినాయక విగ్రహాలను వైభవంగా నిమజ్జనం చేశారు. యువకులు పెద్ద ఎత్తున పాల్గొని బాణసంచా కాల్చుతూ వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ విగ్రహాలను వీధుల్లో ఊరేగించారు. అంతకు ముందు ఉట్లోత్సవాలను ఘనంగా నిర్వహించారు.









బంగారుపాళ్యంలో నిమజ్జన వేడుకలు - ఉట్లోత్సవ వేడుకల్లో పీలేరు, కల్లుపల్లె, బురిశెట్టిపల్లె యువకులు

గ్రామాభివృద్ధే ధ్యేయం : మంత్రి అమరనాథరెడ్డి



రోడ్డు పనులను పరిశీలిస్తున్న మంత్రి

బైరెడ్డిపల్లె : గ్రామాభివృద్ధే తమ ధ్యేయమని రాష్ట్ర పరిశ్రమల శాఖా మంత్రి అమరనాథరెడ్డి అన్నారు. ఆదివారం బైరెడ్డిపల్లె మండలంలోని తీర్థం గ్రామంలో ఓ వివాహ కార్యక్రమానికి హాజరైన మంత్రి గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్ల పనులను పరిశీలించారు. గ్రామంలో ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, సమస్యల గురించి గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన స్థానికులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు కిషోర్ గౌడు, ఎంపీటీసీ శ్రీనివాసమూర్తి, నాయకులు తీర్థం కృష్ణమూర్తి, రమేష్, హేమంతX కుమార్ రెడ్డి, నాగరాజు, హరికుమార్, తదితరులు పాల్గొన్నారు.

తెలుగు భాషకు పద్యం జీవనాడి



ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులు

పలమనేరు రూరల్ : తెలుగు భాషకు పద్యం జీవనాడివంటిదని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు తులసినాథం నాయుడు పేర్కొన్నారు.ఆదివారం స్థానిక శాఖా గ్రంథాలయంలో పాఠశాల స్థాయి పిల్లలకు పద్యాల పోటీలు నిర్వహించి, పిల్లలందరికీ పెద్దబాలశిక్ష పుస్తకాలను, ప్రశంసా పత్రాలను అందించారు. ప్రాథమిక పాఠశాల స్థాయిలో గంగవరం మండలం కంచిరెడ్డిపల్లె పాఠశాల విద్యార్థులు 20మంది వంద పద్యాలు చెప్పి అత్యధిక బహుమతులు గెలుకుకున్నారు. ఉన్నత పాఠశాల స్థాయిలో బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లె గురుకుల పాఠశాల విద్యార్థులు 16 మంది వందకు పైగా పద్యాలు చెప్పి బహుమతులు గెలుచుకున్నారు. కార్యక్రమంలో డిగ్రీ కళాశాల పూర్వ ప్రధానాచార్యులు రాజేంద్రరెడ్డి, సుదర్శనాచారి, సీతారామయ్య, పుష్ప, జయశ్రీ, హరిబాబు, గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు లోకనాథం, తదితరులు పాల్గొన్నారు.

స్వయం పోషక స్వతంత్ర

పాఠశాలల చట్టం ఎవరి కోసం?

గంగవరం : రాష్ట్ర ప్రభుత్వం జూలై మొదటి వారంలో విడుదల చేసిన స్వయం పోషక స్వాతంత్ర పాఠశాలల చట్టం 2017 ఎవరి కోసమని యూటీఎఫ్ నేతలు ప్రశ్నించారు. ఆమేరకు ఆదివారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఒక పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసి, కార్పొరేట్ రంగానికి అప్పజెప్పే ప్రయత్నమే 2017 చట్టం అన్నారు. ఈ బిల్లును ఎందుకు తెచ్చారో, ఎవరితో సంప్రదింపులు చేశారో చెప్పాలని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పాలనలో ఇలా చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. ఈ చట్టంతో విద్య వ్యాపారమవుతుందన్నారు. ఇప్పుడు కార్పొరేట్ విద్యా సంస్థలు చేస్తున్న తప్పుడు పద్ధతులన్నింటికీ అధికార ముద్ర వేసినట్లు అవుతుందన్నారు. ఈ చట్టంతో విదేశీ విద్యా సంస్థలు, బడా కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెడతాయన్నారు. దీంతో ప్రభుత్వ విద్యా వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టాన్ని చూస్తుంటే డబ్ల్యుటీవో ఆదేశాలతో వచ్చిందనే అనుమానులు కలుగుతున్నాయన్నారు. ఈ చట్టం ద్వారా యాజమాన్యాలు ప్రతి సంవత్సరం 12 శాతం ఫీజులు పెంచుకోవచ్చని, ప్రభుత్వానికి కార్పొరేట్ పాఠశాలలపై ఎలాంటి నియంత్రణ ఉండదని తెలిపారు. ఈ చట్టం అమలు కాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సుధాకర రెడ్డి, దయానందుడు, రామ్మోహనX , ప్రసన్నకుమార్, శ్రీనివాసులు, సుబ్రహ్మణ్యం, కేశవులు, మురళీ, అమీర్‌వల్లి, హైదర్‌బాషా, కుబేర్ నాయుడు, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి : రాష్ట్ర ప్రభుత్వం స్వయం పోషక స్వంతత్ర పాఠశాలల చట్టం - 2017 పేరుతో చేస్తున్న చట్టం కార్పొరేట్ విద్యా సంస్థలకు వరమని పెద్దపంజాణి మండలం విద్యా వికాస వేదిక సభ్యులు విమర్శించారు. ఈ చట్టం గురించిన వివరాలతో పుస్తకాన్ని విడుదల చేశారు. కార్యక్రమంలో నాయకులు ఆంజప్ప, రమణ, యువరాజ్, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



గంగవరంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

నేత్ర చికిత్సా శిబిరానికి స్పందన

గంగవరం : స్థానిక లయనX్స క్లబ్‌లో ఆదివారం కుప్పం పీఈఎస్ వైద్య కళాశాల సహకారంతో ఆదివారం ఉచిత నేత్ర చికిత్సా శిబిరం నిర్వహించారు. శిబిరంలో రోగులను పరీక్షించి,మందులను ఉచితంగా అందించారు. శస్త్రచికిత్సలు అవసరమైన 19 మందిని గుర్తించారు. వారికి ఉచితంగా శస్త్ర చికత్సలు చేస్తామని క్లబ్ అధ్యక్షుడు రఘుపతి తెలిపారు.ఈ కార్యక్రమంలో పీఈఎస్ వైద్యులు, లయనX్స క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

పలమనేరులో సినిమాలు...

పద్మశ్రీ	: అర్జున్‌రెడ్డి
వి.వి.మహల్	: వివేకం
మంజునాథ	: జయ జానకి నాయక
రంగమహల్	: వివిపి-2




■ ఈవారం మాట

'రచయితల మీద సంస్కృతీ సంప్రదాయం ప్రభావముంటుంది.విశిష్టమైన ఒక భవిష్యదర్శనమూ వుంటుంది. విమర్శకుడైనవాడు రచయితను అనివార్యంగా అంటిపెట్టుకొని వుండే ఆ రెండు అక్షణాలు కూడా అతని వర్తమాన సాంఘిక అస్తిత్వంతో ఏవిధంగా సంవదిస్తున్నాయో దాన్ని నిర్ణయించగలిగివుండాలి.

కేతవరపు రామకోటిశాస్త్రి

('అభ్యుదయవాద సాహిత్యవిమర్శన దృక్పథం' గ్రంథం నుంచి)

■ బుక్ షెల్ఫ్



ఎందుకని?... ఇందుకని!

(సైన్సు వ్యాసాలు)

రచన: డాక్టర్ ఎ రామచంద్రయ్య

నిత్యజీవితంలోని అనేక వైజ్ఞానికాంశాలను ఈ పుస్తకంలో రచయిత సులభశైలిలో వివరించారు. అనాదిగా చోటుచేసుకున్న అంధ విశ్వాసాలను పోగొట్టడానికి, అధునిక అవగాహనతో సైన్సును అర్థం చేసుకోవడానికి దోహదపడే వ్యాసాలు ఇందులో చోటుచేసుకున్నాయి.

పేజీలు:215, వెల రూ.100

ప్రతులకు:

ప్రజాశక్తి బుక్‌హౌస్(అన్ని బ్రాంచీలలో)

■ తాజా పుస్తకం

మనిషితనం కోసం తపించిన కథలు

ఒకప్పుడు ఎంతోమందికి జీవనాధారంగా భాసిల్లిన కులవృత్తులు మారుతున్న సమకాలీన సామాజిక పరిస్థితుల కారణంగా, ముఖ్యంగా ప్రపంచీకరణ ప్రభావానికి తీవ్రంగా లోనై చతికిలబడిపోతున్నాయి. అయితే వారసత్వ సంపదగా వచ్చిన ఆ వృత్తుల పట్ల కొందరు ఆత్మన్యూనతను పెంచుకొని వాటిని వదలివేసే పరిస్థితులు కూడా సంభవిస్తున్నాయి. తెలుగు కథ ఇప్పుడు ఈ కులవృత్తులపైన, వాటి సాధకబాధకాలపైన ఫోకస్ పెడుతూవుంది. ఈ దిశగా రచయితలు రచనలు చేస్తూ ఆ వృత్తుల పట్ల ఆత్మన్యూనతాభావాన్ని విడనాడాలని, వాటిని గౌరవప్రదంగానే చూడాలని సూచిస్తున్నారు. ఈ దృక్పథంతోనే జిల్లేళ్ళ బాలాజీ తాజాగా వెలువరించిన కథాసంకలనం 'వొంతు'. కులవృత్తుల పట్ల లోతైన అవగాహన వున్న ఈ రచయిత వాటిని గురించి తన కథల్లో చర్చించారు. ఈ సంకలనంలో వున్న 15 కథలూ మానవత్వం చుట్టూనే తిరుగుతూ మానవసంబంధాల ప్రాముఖ్యతను తెలుపుతాయి. మనిషితనం కోసం తపిస్తాయి. తన కొడుకును తన వారసుడిగా చేయాలనుకున్న నాదస్వర విద్వాంసుడి కోరిక తీరకపోగా ఉద్యోగం వేటలో ఫలితాన్ని పొందని అతని కొడుకు చివరికి గుడిలో నాదస్వర విద్వాంసుడి వంతును



కూడా కోల్పోయి నిరాశ చెందడాన్ని 'వొంతు' కథలో చూస్తాం. ఈరకమైన జీవితచిత్రణ 'రాచబాట' కథలోనూ కనిపిస్తుంది. 'ఎర్రతివాచీ' కథ కులవృత్తి ప్రాధాన్యతను తెలుపుతుంది. తీవ్రవాదం అంశాన్ని తీసుకున్న రెండు కథలు తీవ్రవాదం అసలైన లక్ష్యమేమిటో తెలుపుతాయి. ఒక కుక్క పాత్ర ద్వారా ఆత్మీయత అంటే ఏమిటో తెలియజెప్పి ఉవకునికి కనువిప్పు కలిగించే 'బూబూ' కథ, బస్సులో ఒక యువకుని ప్రక్కన కూర్చొని ప్రయాణించే యువతి అభద్రతాభావాన్ని తెలియజేసే 'మానస' కథ, ఆడపిల్లలకు రక్షణ ఇవ్వాలనే తాపత్రయంతో వారిని అడుగడుగునా అనుమానంగా చూసే తండ్రులకు కనువిప్పు కలిగించే 'దృష్టి' కథ ఇందులో వున్నాయి. వీటన్నింటిలోనూ సీరియస్ సంవిధానమే కనిపిస్తుంది.

వొంతు(భావోద్వేగ కథలు)

రచన: జిల్లేళ్ళ బాలాజీ

పేజీలు:144, వెల: రూ.120

ప్రతులకు: ఇం.నెం: 9-535, ఓంశక్తి గుడి ప్రక్క సందులో, లంగేశ్వరనగర్, బైరాగిపట్టెడ, తిరుపతి, 517501.

■ కొత్త గొంతుక

గణితం టీచరమ్మ కవిత్వ సాధన



మోహన వెలువరించిన 'మోహనమానసం' (కవితా సంపుటి)



ఐరాల: ఆమె ఓ గణిత ఉపాధ్యాయిని..... పాఠశాలలో ఉన్నంత సేపు విద్యార్థులకు గణితం బోధిస్తారు. పాఠశాల బయటకు వచ్చారంటే కలం పట్టి కవనం చేయడమే కాకుండా తన గళంతో మంచి పాటలు గానం చేస్తుంటారు. తమిళనాడు రాష్ట్రం గుడియాత్తం తాలూకా పరదరామికి చెందిన రామంచంద్రారెడ్డి, ఆనందమ్మల కుమార్తె పుత్తూరు మోహనా శేఖర్ సమాజంపై ఉన్న అవగానతో సాహిత్యంపై మక్కువ పెంచుకొని కవితాసేద్యం చేస్తున్నారు.. ఆమె కాణిపాకం జడ్పీ హైస్కూల్‌లో గణిత ఉపాధ్యాయినిగా విధులు నిర్వహిస్తూ విద్యార్థులను తీర్చిదిద్దడానికి తన సాహితీ వ్యాసంగంలో అనేక సూక్తులను రూపొందిస్తున్నారు. పదేళ్ళగా రచనలు చేస్తున్న మోహన 2006లో మోహన మానసం(కవితా సంపుటి), 2009లో వ్యక్తిత్వ వికాసంపై సదాస్మరణీయం(వ్యాససంపుటి), మెరుపు మాటలు(విద్యార్థుల కోసం ప్రత్యేక సూక్తులు) పుస్తకాలను వెలువరించారు. చిత్తూరుకు చెందిన కల్చరల్ అకాడమీ, రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా రచయితల సంఘం, జిల్లా గ్రథాలయ సంస్థ, ప్రకాశం జిల్లా రచయితుల సంఘాలచే సత్కారాలను పొందారు. చిత్తూరు లయన్స్ క్లబ్ వారిచే ఉత్తమ రచయితగా అవార్డు అందుకున్నారు. విజయవాడకు చెందిన పోరుకొండమంగతాయారు సాహిత్య, సాంస్కృతిక స్వచ్ఛంద సేవా సంస్థ వారు నిర్వహించిన నవరస కవిసమ్మేళనంలో (బీభత్సరసం) తృతీయ బహుమతి పొందారు. విశాఖపట్టణంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక సంస్థ వారిచే బెస్ట్ సిటిజన్ అవార్డు పొందారు. ప్రకాశం జిల్లా నూతలపాడు కిరణం స్వచ్ఛంద సంస్థ ఎయిడ్స్ పై నిర్వహించిన కవిత్వ పోటీలలో ప్రథమ బహుమతి పొందారు.

మహిళాభ్యున్నతికి రచనలు చేస్తా

తాను తన రచనల ద్వారా సమాజ అభ్యున్నతికి పాటుపడతానని అంటున్నారు మోహన. తన రచనలకు తల్లిదండ్రులు, సహ ఉపాధ్యాయుల ప్రోత్సాహం ఎంతగానో వుందని, ముఖ్యంగా భావిపౌరుల వ్యక్తిత్వ వికాసం కోసం, మహిళాభ్యున్నతి కోసం తన రచనల ద్వారా కృషి చేస్తానని అన్నారామె. ఆమె కృషి సఫలీకృతం కావాలని ఆశిద్దాం.

■ నవకలం

జాలిగుండె

నేనొక అభాగ్యజీవిని
ఒకప్పుడు నేనూ భాగ్యజీవినే
నాకూ ఊర్వశి, పద్మశ్రీలున్నప్పుడు
క్రింద మోపితే కాళ్ళు కందిపోతాయన్న వాళ్ళున్నారు
అన్ని చుట్టరికాలు అప్పుడు దగ్గరయ్యాయి
అభిమానులు, అభిమానాలు, అభిమాన సంఘాలు
అందరూ నాచుట్టే తిరిగేవారు
నేనిచ్చే డొనేషన్ల కోసం, చెక్కుల కోసం-
కాలచక్రం నా నొసటి వ్రాతను చెరిచింది
అన్నీ మాయమయ్యాయి క్రమేణా
తెలుసుకున్నారేమో నాపరిస్థితి
కనపడనంత దూరంగా వెళ్ళిపోయారు
మరొక భాగ్యజీవి చెంతచేరివుంటారేమో
వారినుండి నేనేమీ లక్షలడగలేదు, కార్లడగలేదు
శిలావిగ్రహాలసలే అడగలేదు
నాకు కావలసింది కోరుకునేది ఒక్కటే-
నా అభాగ్యజీవితానికి జాలిపడి
నాకోసం ఒక్క కన్నీటిబొట్టు రాల్చగలిగే 'జాలిగుండె'

- జగన్(సెల్: 7893036747)



కవితలకు ఆహ్వానం

'నవకలం' శీర్షికకు యువకవుల నుంచి 20 లైన్లకు మించకుండా కవితలను ఆహ్వానిస్తున్నాం. కవితలను పంపవలసిన చిరునామా...

'నవకలం' శీర్షికకు, ఆంధ్రజ్యోతి(దినపత్రిక), ఇండస్ట్రియల్ ఎస్టేట్, రేణిగుంట రోడ్డు, తిరుపతి.

పద్యారామం

ముత్యాలదండకు ముచ్చెమటలు బట్టు
అక్షరంబుల రూపమరసిచూడ
చిలుక పల్కులకైన సిగ్గనిపించును
పదముల పొందిన పదును జూడ
గండుకోయిల గొంతు గతిదప్పిపోవును
గానానుకూల ప్రకర్ష జూడ
పుట్టుతేనెకునైన పుట్టు వికారంబు
సహజమాధుర్య రసంబు జూడ
దేశభాషకు దీటగు దివ్యభాష
దేశభాషలలో కడుతీపి భాష
అమ్మపాలకు సరితూగునట్టి భాష
వెలుగురేఖల పాట మా తెలుగుభాష

- ఆముదాల మురళి

వెళ్లిరావయ్యా.. విఘ్న నాయకా..!

తిరుపతిలో నిమజ్జనోత్సవానికి నీరాజనాలు

తిరుపతి అర్బన్: ఉండ్రాళ్లయ్య ఊరుదాటారు. గణేష్ మహారాజ్‌కు తిరునగరం అపూర్వ వీడ్కోలు పలికింది. వినాయక చవితి పురస్కరించుకుని ఆదివారం నిమజ్జన మహోత్సవం కన్నుల పండువగా సాగింది. తిరుపతిలో ఏర్పాటుచేసిన దాదాపు 700 విగ్రహాల్లో 95 శాతం ప్రతిమలు నిమజ్జనానికి పయనమయ్యాయి. దీనికి ముందు వాహన మండపాల్లో భక్తులు సందడి చేశారు. యువకులు ఉట్టి కొట్టి, వసంతాలు చల్లుకున్నారు. ఊరేగింపు వాహనంపై గణపయ్యను అధిష్ఠింపచేసి 'గణపతి బొప్పా మోరియా' అంటూ నినదిస్తూ ఊరేగింపు మొదలుపెట్టారు. డప్పుల చప్పులకు లయబద్ధంగా చిందులేస్తూ నగరమంతా పండుగ వాతావరణాన్ని తలపింపచేశారు. చిన్నా, పెద్దా తేడాలేకుండా అమ్మాయిలు సైతం విఘ్ననాయకుడి ముందు నృత్యం చేశారు. మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో మొదలైన విగ్రహాల ఊరేగింపు రాత్రి పది గంటల వరకు సాగింది. వినాయక నిమజ్జన కమిటీ నేతృత్వంలో మంగళం రోడ్డులో ఏర్పాటుచేసిన వేదికపై నిమజ్జనానికి దిశానిర్దేశం చేశారు. తొలుత ఎమ్మెల్యే ఎం.సుగుణ, కమిటీ కన్వీనర్ సామంచి శ్రీనివాస్, నగర పాలక సంస్థ అదనపు కమిషనరు శ్రీదేవి తదితరులు నిమజ్జన కమిటీ మండపం వద్ద హారతితో వాహనాల ర్యాలీని ప్రారంభించారు. వినాయక సాగర్ వద్ద ఏర్పాటు చేసిన క్రేన్ల సాయంతో ఒక్కొక్కటిగా విగ్రహాల నిమజ్జన కార్యక్రమాన్ని పూర్తిచేశారు. అక్కడి ఏర్పాట్లను సామంచి శ్రీనివాస్‌తో కలసి సభ్యులు నవీన్ కుమార్‌రెడ్డి, కరాటే శ్రీను, కిరణ్, గురుమూర్తి, వెంకటేష్, వెంకయ్య, కృష్ణ, ఆర్సీ మునికృష్ణ తదితరులు పర్యవేక్షించారు.

విరివిగా ప్రసాద వితరణ

వినాయక నిమజ్జనోత్సవం సందర్భంగా విరివిగా ప్రసాద వితరణ జరిగింది. ఎస్‌డీ రోడ్డులో ఏర్పాటుచేసిన దశముఖ గణపతి మండపం వద్ద యంగ్ ఎలైట్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జరిగిన అన్నదానంలో ఎమ్మెల్యే సుగుణ పాల్గొన్నారు. లడ్డూ వేలంపాట ద్వారా రూ11,100లకు విమల్‌చంద్ జైన్, పూనారామ్ జైన్ స్వంతం చేసుకున్నారు.టీడీపీ నాయకులు వూకా విజయకుమార్, దంపూరి భాస్కర్ యాదవ్, డాక్టర్ కిరణ్ కుమార్, సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ఆర్ శ్రీనివాస్, టీవీ మనోహర్, సురేష్‌రెడ్డి, మురళి, ఆనంద్, చంద్ర పాల్గొన్నారు.



తిరుపతిలో వినాయక సాగర్‌కు తరలివచ్చిన విగ్రహాలు

350 మందితో భద్రత

నిమజ్జనోత్సవంలో ఎలాంటి అపశ్రుతులు చోటు చేసుకోకుండా తిరుపతి అర్బన్ పోలీసు అధికారులు 350 మంది సిబ్బందితో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. వినాయక విగ్రహాలు వినాయక సాగర్‌కు చేరేందుకు 5 మార్గాలను ఏర్పాటుచేశారు. ఆయా మార్గాల్లో అడుగడుగునా పోలీసు సిబ్బందిని నియమించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది కాకుండా పోలీసు సిబ్బంది చర్యలు తీసుకున్నారు. నిర్దేశిత సమయాల్లో.. ఆయా మార్గాల్లో క్రమపద్ధతిన ఊరేగింపు సాగడంతో నిమజ్జనోత్సవం సాఫీగా సాగింది.



ర్యాలీలో పాల్గొన్న టీటీడీ భద్రతా సిబ్బంది, ఔత్సాహికులు

జోరుగా.. హుషారుగా

- 25 కి.మీ సైకిల్ ర్యాలీ
- సైకిల్ తొక్కడాన్ని దినచర్యగా చేసుకోవాలి
- టీటీడీ సీవీఎస్వో రవికృష్ణ

తిరుపతి(క్రీడలు): టీటీడీలోని ప్రత్యేక రక్షణ దళం (ఎస్‌పీఎఫ్) ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఆరు గంటలకు నిర్వహించిన 25 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ జోరుగా.. హుషారుగా సాగింది. అలిపిరి వద్ద ఉన్న భారతీయ విద్యాభవన్ ప్రాంగణం వద్ద ఈ ర్యాలీని టీటీడీ ముఖ్య నిఘా, భద్రతాధికారి (సీవీఎస్వో) ఎ.రవికృష్ణ ప్రారంభించారు. ఈ ర్యాలీలో ఎస్‌పీఎఫ్ పోలీసులతోపాటుగా విజిలెన్స్ సిబ్బంది, వివిధ కళాశాలల విద్యార్థులు దాదాపు 300 మంది ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యాభవన్ నుంచి 12.5 కిలోమీటర్ల దూరం శ్రీవారి మెట్టు మార్గంలో వెళ్లి అక్కడ టోకెన్ తీసుకుని తిరిగి బయల్దేరిన చోటుకు చేరుకునేలా ర్యాలీని ఏర్పాటు చేశారు. మొదటి మూడు స్థానాలు పొందిన సైక్లిస్టులు గంట సమయంలోపే 25 కిలోమీటర్ల ర్యాలీని పూర్తి చేశారు.

విజేతలు వీరే: తిరుపతి అర్బన్ ఎస్పీ కార్యాలయ టెక్నికల్ కమిటీలో పనిచేస్తున్న బి.స్వయం ప్రకాష్ ప్రథమ స్థానం, శ్రీవిద్యానికేతన్ విద్యార్థి వై.విష్ణు ద్వితీయ స్థానం, ఎమరాల్డ్స్ కళాశాల విద్యార్థి టి.శ్రీనిఖిల్ తృతీయ స్థానంలో నిలిచారు.

బహుమతులు: విజేతలకు తిరుపతిలోని టౌన్‌క్లబ్ ఎదురుగా ఉన్న ఎస్‌బీ సైకిల్స్ అధినేత కె.వినోద్‌కుమార్ సైకిళ్లను బహుమతులుగా అందజేశారు. మూడు స్థానాల్లో వచ్చిన విజేతలకు వరుసగా రూ.8వేల విలువైన క్రాస్ మ్యాక్సిమస్ సైకిల్‌ను, రూ.5వేల విలువైన క్రాస్ మిస్ర్పిటీ సైకిల్‌ను, రూ.4,500 విలువైన క్రాస్ వీనమ్ సైకిల్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీవీఎస్వో రవికృష్ణ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ సైకిల్ తొక్కడాన్ని దినచర్యలో భాగంగా చేసుకోవాలని సూచించారు. దీనివల్ల ఫిట్‌నెస్ పెరగడమే కాకుండా కాలుష్యాన్ని కూడా తగ్గించిన వారవుతారన్నారు. తమ డీజీ ప్రోత్సాహంతో త్వరలో 50 కిలోమీటర్ల ర్యాలీని కూడా నిర్వహిస్తామన్నారు. ఈ స్ఫూర్తితో ప్రతి 15 రోజులకోసారి ఇటువంటి ర్యాలీలు నిర్వహించడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. అంతకుముందు సీవీఎస్వో కూడా సైకిల్ ర్యాలీలో పాల్గొని అందరినీ ఉత్సాహపరిచారు. మరో ముఖ్య అతిథి.. సాయిసుధా ఆస్పత్రి అధినేత డాక్టర్ సుధారాణి మాట్లాడుతూ నిత్యం ఎంతో ఒత్తిడితో ఉండే పోలీసులకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తే కొత్త ఉత్సాహం, మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌పీఎఫ్ కమాండెంట్ బీవీ రామిరెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్లు ఎం.శంకర్‌రావు, నందీశ్వర్‌రావు, ఇన్‌స్పెక్టర్ ఎన్‌వీ రాజు, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న శత చండీయాగం

తిరుచానూరు: నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిని కాంక్షిస్తూ శ్రీఅరుణాచల అన్నపూర్ణ ఆశ్రమ పీఠాధిపతి శివానందలహరి స్వామీజీ ఆధ్వర్యంలో తిరుపతి శిల్పారామం వేదికగా జరుగుతున్న శత చండీయాగం సోమవారంతో ముగియనుంది. ఆదివారం సూర్య నమస్కారాలు, చండీ హోమం, నీరాజ మంత్ర పుష్పం జరిగింది. అంతకుముందు అన్నపూర్ణేశ్వరి ఉత్సవ మూర్తికి అభిషేకం నిర్వహించారు. కాలసర్పదోష శాంతి కల్యాణంలో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. భక్తులందరికీ నిర్వాహకులే పూజాసామగ్రి అందజేశారు. చివరి రోజున జరిగే పూర్ణాహుతి కార్యక్రమంలోనూ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి అనుగ్రహం పొందాలని శివానందలహరి స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో తుడా ఛైర్మన్ నరసింహయాదవ్, సాయిసుధా ఆస్పత్రి అధినేత డాక్టర్ సుధారాణి, అవధాని మేడసాని మోహన్ దంపతులు, నిర్వాహకులు మదన్‌మోహన్ నాయుడు, సందీప్, విజయకుమార్ శర్మ, ప్రతాప్‌కుమార్‌శర్మ, శిల్పారామం పరిపాలనాధికారి కృష్ణప్రసాద్, భక్తులు పాల్గొన్నారు.





యాగంలో పాల్గొన్న శివానందలహరి స్వామి, సుధారాణి, మేడసాని మోహన్ - నృత్యం చేస్తున్న కళాకారులు

అలరించిన నృత్యం: తిరుపతికి చెందిన నర్తకి డ్యాన్స్ అకాడమీ బృందం ఆదివారం రాత్రి నిర్వహించిన భరత నాట్య ప్రదర్శన అలరించింది. కళాకారులు మేఘన, నిశిత, లహరి, శ్రావ్య, ప్రణవిశ్రీ, జ్యోత్స్న, శర్మిష్ట, షణ్ముకప్రియ, లిఖిత, శ్రీనిత, వైష్ణవి కలసి.. శ్రీమన్నారాయణ, అష్టపది జయదేవ, అష్టలక్ష్మీ వైభవం తదితర అంశాలపై చేసిన భరత నాట్య ప్రదర్శన నయనానందకరంగా సాగింది. కళాకారులను శిల్పారామం పరిపాలనాధికారి సన్మానించారు.

ఆర్టీసీలో పార్శిల్, కొరియర్ సర్వీసులు ప్రారంభం

- తిరుపతిలో శ్రీవారి లడ్డూ బుకింగ్‌తో మొదలైన కార్యకలాపాలు
- రీజియన్‌లో ఏడాదికి రూ.10కోట్ల రాబడే లక్ష్యం
- ఆర్ఎం నాగశివుడు వెల్లడి



పార్శిల్, కొరియర్ సర్వీసు ప్రారంభోత్సవంలో నాగశివుడు తదితరులు

తిరుపతి(రవాణా): ఆర్టీసీ చిత్తూరు రీజియన్‌లో ఆదివారం నుంచి పార్శిల్, కొరియర్ కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. 30 ఏళ్లుగా ఏఎన్ఎల్ సంస్థ ఆర్టీసీ బస్సుల ద్వారా పార్శిల్, కొరియర్ రవాణా సేవలు అందించేది. ఆ సంస్థ లీజు కాలపరిమితి శనివారంతో ముగిసింది. ఈ క్రమంలో తిరుపతి ఆర్టీసీ బస్టాండులో పార్శిల్, కొరియర్ (సరుకులు రవాణా) కార్యాలయాన్ని ఆర్ఎం నాగశివుడు, డిప్యూటీ సీటీఎం చంద్రశేఖర్ ప్రారంభించారు. తొలి బుకింగ్ అయిన సరుకు తిరుమల శ్రీవారి లడ్డూ కావడం విశేషం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జిల్లాలోని మదనపల్లె, వాయల్పాడు, ములకలచెరువు, బి.కొత్తకోట, పలమనేరు, పుంగనూరు, చిత్తూరు, కుప్పం, శ్రీకాళహస్తి, సత్యవేడు, తిరుపతి, తిరుమల, కలికిరి, పుత్తూరు, పీలేరు, వి.కోట ప్రాంతాల నుంచి పార్శిల్, కొరియర్ సేవలు అందుబాటులోకి తెచ్చామన్నారు. ఆర్టీసీ స్వయం ప్రతిపత్తితో ఈ సేవలను అందిస్తుందన్నారు. ఆయా బస్టాండ్లలో కౌంటర్లు ఏర్పాటు చేశామన్నారు. కార్మికులు కూడా బుకింగ్ ఏజెంట్లుగా వ్యవహరించ వచ్చన్నారు. ఇందుకోసం డిపోల్లో డిపాజిట్ లేకుండా నమోదు చేసుకోవాలన్నారు. పచ్చికూరగాయలకు ప్రత్యేక తగ్గింపు ధర ఉంటుందన్నారు. రైతులకు ప్రత్యేక ఆఫర్లు ఉన్నాయన్నారు. బుకింగ్ చేసే వస్తువులకు ఇన్సూరెన్స్ సదుపాయం ఉందన్నారు. అందుబాటు ధరల్లో సరుకులను రవాణా చేస్తూ.. ఏడాదికి రీజియన్ పరిధిలో రూ.10కోట్ల రాబడే లక్ష్యంగా ముందుకెళుతున్నామన్నారు. అలాగే జీపీఎస్ విధానం ప్రస్తుతం విజయవాడలో ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నారన్నారు. త్వరలోనే ఈ సేవలు జిల్లాకు విస్తరిస్తామన్నారు. దీనివల్ల తమ పార్శిల్ ఎక్కడ ఉందన్న విషయాన్ని వినియోగదారులకు తెలుసుకోవచ్చన్నారు. ఇక ఆర్టీసీలో నష్టాలను అధిగమించడానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు ఏటీఎంలు భాస్కర్‌రెడ్డి, సురేష్, డిపో మేనేజర్స్ పార్థసారథి, విశ్వనాథ్, ఉద్యోగులు పాల్గొన్నారు.

రైఫిల్ షూటింగ్‌లో వెంకట అమరేష్ ప్రతిభ

తిరుపతి(క్రీడలు): చెన్నై వేదికగా ఈనెల 21 నుంచి 26వ తేదీవరకు తొమ్మిదో సౌత్ జోన్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్, పిస్తోల్ షూటింగ్ పోటీలు జరిగాయి. ఈ పోటీలకు ఏడు రాష్ట్రాల నుంచి 743 మంది క్రీడాకారులు హాజరయ్యారు. ఏపీ తరపున మన జిల్లా క్రీడాకారులు ముగ్గురు పాల్గొన్నారు. వీరిలో వెంకట అమరేష్ టీం విభాగంలో రెండు రజత, ఒక కాంస్య పతకం సాధించారు. మహిళల విభాగంలో చంద్రిక, పురుషుల విభాగంలో సుశీల్ కూడా క్వాలిఫైయింగ్ స్కోరును సాధించగలిగారు. వీరిని చిత్తూరు జిల్లా రైఫిల్ సంఘం అధ్యక్షుడు దేవరాజ్, ఉపాధ్యక్షుడు సిద్ధయ్య, కార్యదర్శి కృపానందం, శ్రీనివాస క్రీడా సముదాయం పాలనాధికారి వరలక్ష్మి, జయరాజ్, సురేష్ బాబు, దామోదర్‌రెడ్డి అభినందించారు.



సత్తా చాటిన వెంకట అమరేష్

మయూర విహారి కాణిపాక గణపతి

నేత్రపర్వంగా వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలు



ఊరేగింపుగా స్వామికి పట్టువస్త్రాలు తీసుకొస్తున్న ఎమ్మెల్యే సునీల్‌కుమార్



వినాయకస్వామికి గ్రామోత్సవం

ఐరాల(కాణిపాకం): కాణిపాక వరసిద్ధుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి మయూర వాహనంపై విలాసంగా ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. కార్యక్రమ ఉభయదారులుగా కాణిపాకం, చినకాంపల్లె, కొత్తపల్లె, చిగరపల్లె, అగరంపల్లె, వడ్రాంపల్లె, దామరగుంట, కురప్పల్లెకు చెందిన రెడ్డి వంశస్థులు వ్యవహరించారు. రాత్రి సుందరంగా ముస్తాబైన సిద్ధి బుద్ధి సమేత వినాయకస్వామిని మయూర వాహనంపై కొలువుదీర్చి పురవీధులలో ఘనంగా ఊరేగించారు.

పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే...

కాణిపాక వినాయకస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని పూతలపట్టు నియోజకవర్గ ఎమ్మెల్యే సునీల్ కుమార్ స్వామికి సాంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలను సమర్పించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వెంకటేష్, ఈఈ మురళీబాలకృష్ణ, ఏఈవోలు కేశవరావు, రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు స్వాములు, ప్రసాద్, ఉభయదారులు పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..

ఆలయం వద్ద ఆదివారం పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కూర్మిపల్లెకు చెందిన రామకృష్ణ ధార్మికోపన్యాసం, 12 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కర్నూల్‌కు చెందిన రవిరాజుప్రసాద్ హరికథ, 2 నుంచి 3 గంటల వరకు తిరువూరుకు చెందిన గోదా నరసింహారావు, 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ప్రకాశం జిల్లాకు చెందిన పొందూరి శ్రీహరిప్రసాద్ భక్తి గీతాలాపన, 4 నుంచి 6 గంటల వరకు శాంతిలక్ష్మి కూచిపూడి నృత్యం, 6 నుంచి రాత్రి 8 గంటల వరకు హైదరాబాద్‌కు చెందిన కె.పావని ప్రియాంక నృత్య ప్రదర్శన జరిగింది. 8 నుంచి రాత్రి 11 గంటల వరకు బాపట్లకు చెందిన ఎంఎస్ఎన్‌రెడ్డి బృందం, 11 నుంచి వేకువజాము న 2 గంటల వరకు గారపాడుకు చెందిన జొన్నాదుల సాంబశివరావు బృందం సభ్యులు పౌరాణిక నాటకాలను ప్రదర్శించారు.



మయూర వాహనంపై వరసిద్ధుడి ఊరేగింపు

నేడు కాణిపాకంలో

కాణిపాక వినాయకస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం స్వామికి మూషిక వాహనసేవ నిర్వహించనున్నారు. కార్యక్రమ ఉభయదారులుగా కాణిపాకం, కాకర్లవారిపల్లె, అగరంపల్లె, కాణిపాకపట్నం, వడ్రాంపల్లె, కొత్తపల్లె, చినకాంపల్లె, తిరువణంపల్లెకు చెందిన విశ్వకర్మ వంశస్థులు వ్యవహరించనున్నారు.

నేటి సాంస్కృతిక కార్యక్రమాలివీ..

సోమవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఎర్రేపల్లెకు చెందిన హంసానందగిరి ధార్మికోపన్యాసం, 12 నుంచి 2 గంటల వరకు కటికపల్లెకు చెందిన భాగవతారిణి ఉషారాణి హరికథ ప్రదర్శన, 2 నుంచి సాయంత్రం 4 గంటల వరకు హైదరాబాద్‌కు చెందిన లక్ష్మీమేఘన, సాయిరమ్య భక్తి గీతాలాపన, 4 నుంచి 6 గంటల వరకు విజయవాడకు చెందిన సుధశ్రీ, 6 నుంచి రాత్రి 8 గంటల వరకు కేశని నృత్య ప్రదర్శన, 8 నుంచి 11 గంటల వరకు తిరుపతికి చెందిన వెంకట నటరాజ నాటక కళామండలి, 11 నుంచి తెల్లవారు జామున 2 గంటల వరకు వెదళ్లచెరువుకు చెందిన కోదండపాణి బృంద పౌరాణిక నాటక ప్రదర్శన జరగనుంది.



మోహినీభస్మాసుర నాటకంలో ఓ దృశ్యం

భక్తి శ్రద్ధలతో దేవరెద్దు మోపుదల దేవర

మండలంలోని జోగివారిపల్లె పంచాయతీ నాయునివారిపల్లెలో దేవరెద్దు మోపుదల దేవర భక్తిశ్రద్ధలతో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత గజ్జలనాయునివారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో స్థానిక వెంకటేశ్వర స్వామి, లక్ష్మీనరసింహస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల మృతి చెందిన గ్రామ దేవరెద్దు స్థానంలో సంప్రదాయం ప్రకారం నూతనంగా ఎంచుకున్న దేవరెద్దుకు మోపుదల(పట్టాభిషేకం)చేశారు. గ్రామానికి ఆహ్వానించిన పాకాల, ఐరాల, సోమల, బోయకొండకు చెందిన ఐదు అతిథి రేవరెద్దులను, గ్రామ దేవరెద్దును ప్రత్యేకాభరణాలతో సుందరంగా అలంకరించి గ్రామ ఆచారం ప్రకారం దేవరెద్దుల సేవాదాసరి, పొంజుదాసరి, పిరిటికోలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజాదికార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం గతంలో మృతి చెందిన దేవరెద్దులను కననం చేసిన ఎద్దు మాలిగ వద్దనున్న వట వృక్షానికి పూజలు చేసి దేవరెద్దులతో ప్రదక్షిణ చేయించారు. ఈ సందర్భంగా కత్తిసాము, జానపద వాయిద్యాలు, నృత్యాలు ప్రదర్శించారు. పలువురు మహిళలు సంతానం, దీర్ఘకాలిక వ్యాధుల నయం కోసం దేవరెద్దుల ముందు వరపడ్డారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మాజీ సర్పంచ్ మహేశ్వరనాయుడు(బాబు) అన్నదానం చేశారు.

- సదుం



ఎద్దు మాలిగ వద్ద కత్తిసాము చేస్తున్న దాసరి



నూతన దేవరెద్దు

వెంకన్న ముంగిట వివాహాల సందడి

తిరుమలలో ఆదివారం పెళ్లిసందడి నెలకొంది. నాలుగు జంటలు ఆలయం ముందు వెంకన్న సాక్షిగా మాంగళ్య బంధంతో ఒక్కటయ్యాయి. తమిళనాడుకు చెందిన వీరు బంధువులతో పాటు వచ్చి ఆదివారం ఉదయం ఆలయ గొల్లమండపం ముందు పెళ్లి చేసుకున్నారు. సాధారణంగా కల్యాణమండపాలు, కల్యాణవేదిక, మఠాల్లో వివాహాలు జరుగుతుంటాయి. కానీ వెంకన్న ముందే ఒక్కటవ్వాలనుకోవడంతో ఆలయం ఎదుట వివాహం చేసుకన్నామని వీరు తెలిపారు. ఈ పెళ్లిళ్లను పలువురు భక్తులు ఆసక్తిగా తిలకించారు.

- తిరుమల



ఆలయం ముందు జరుగుతున్న పెళ్లి

వివాహ వేడుకల్లో పుదుచ్చేరి సీఎం

తిరుమల: తిరుమలలో ఆదివారం జరిగిన ఓ వివాహ కార్యక్రమంలో పుదుచ్చేరి ముఖ్యమంత్రి నారాయణస్వామి పాల్గొన్నారు. ఆయన బంధువైన రామలింగం కుమారుడు వినోద్‌కుమార్ పెళ్లి ఉదయం 6 గంటలకు శారదపీఠంలో జరిగింది. ఈ మేరకు పుదుచ్చేరి సీఎం నారాయణస్వామి మఠం వద్దకు చేరుకుని వినోద్‌కుమార్, దివ్య దంపతులను ఆశీర్వదించారు. మఠం మేనేజర్ తిరుమలరావు దగ్గరుండి పుదుచ్చేరి సీఎంకు ఏర్పాట్లు చేశారు.



వివాహవేడుకల్లో నారాయణస్వామి

ఆంధ్రజ్యోతి
చిత్తూరు
పుత్తూరు జోన్
సోమవారం 28 ఆగస్టు 2017
పుత్తూరు • వడమాలపేట • వెదురుకుప్పం • కార్వేటినగరం • శ్రీరంగరాజపురం • నారాయణవనం



మాట్లాడుతున్న సీఐ సహదేవ

బెల్టుషాపుల నిర్మూలనకు మహిళలు సహకరించాలి

పుత్తూరు: గ్రామాల్లో మద్యం బెల్టుషాపుల నిర్మూలనకు మహిళలు సహకరించాలని పుత్తూరు ఎక్సైజ్ సీఐ సహదేవ్ పిలుపునిచ్చారు. బెల్టు దుకాణాల నియంత్రణపై గ్రామాల్లో చైతన్యం కల్పించేందుకు ఆదివారం పుత్తూరు మున్సిపాలిటీ 11వ వార్డు నందిమంగళంలో ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో డ్వాక్రా సభ్యుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పార్వతమ్మ, వెలుగు సిబ్బంది, ఎస్ఐ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వాడవాడలా బొజ్జగణపయ్యల నిమజ్జనం





పుత్తూరులో నిమజ్జనానికి తరలుతున్న గణపయ్య - నిమజ్జనం సందర్భంగా ఉత్తరపు కండ్రిగలో అన్నదానం

పుత్తూరు: వినాయక చవితి పురస్కరించుకుని మూడో రోజు ఆదివారం భక్తుల కోలాహలం నడుమ బొజ్జ గణపయ్య విగ్రహాల నిమజ్జనం ఉత్సాహంగా జరిగింది. ఉదయం పట్టణంలోని కావలివీధిలో చింతల గుంట యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అదే విధంగా మండివీధిలో యువకులు ఉట్టి కొట్టిన అనంతరం గణేశ విగ్రహాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. అలాగే పట్టణంలోని పలు ప్రాంతాలు, వీధుల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలకు పూజలు నిర్వహించిన అనం తరం జైజై గణేశా అంటూ నిమజ్జనం చేశారు.

శ్రీరంగరాజపురం: ఎస్ఆర్‌పురం మండలం లోని పలు గ్రామాల్లో వినాయక స్వామి విగ్రహాల నిమజ్జనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణేశ విగ్రహ మండపాల వద్ద ఉట్లోత్సవం నిర్వహించారు. అనంతరం విగ్రహాలను నిమజ్జనం చేశారు.

నారాయణవనం: నారాయణవనం మండలంలోని పాలమంగళంలోని ఉత్తరపు కండ్రిగ బీసీకాలనీలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి ఆదివారం నిమజ్జనం చేశారు. అంతకుముందు స్వామివారికి విశేష పూజలు చేశారు. అనంతరం గ్రామంలో ఊరేగించారు. యువకులు రంగులు చల్లుకున్నారు. వేడుకగా స్వామివారిని నిమజ్జనం చేశారు.

వెదురుకుప్పం: వెదురుకుప్పం మండలంలోని పలు గ్రామాల్లో ఆదివారం గణేశ విగ్రహాల నిమజ్జనం ఘనంగా జరిగింది. చవితి సందర్భంగా కొలువు దీర్చిన విగ్రహాలను ఆదివారం నిమజ్జనానికి తరలించారు. నిమజ్జనం సందర్భంగా రంగు లు చల్లుకుని, టపాకాయలు పేలుస్తూ.. బ్యాండు మేళ తాళాలతో విగ్రహాలను ఊరే గించారు. తరువాత నిమజ్జనం చేశారు. వెదురు కుప్పం, చవటగుంట, గుండుపల్లె, తంగేలిమిట్ట, వేణుగోపాలపురం, సంతబైలు, మొండి వెంగనపల్లెల్లో నిమజ్జనం జరిగింది.

గాలి కుంటువ్యాధిపై అప్రమత్తత అవసరం



కలికిరిండ్ల వద్ద పాడి పశువులకు వైద్యసేవలు అందిస్తున్న వైద్యాధికారి వాసు

కార్వేటినగరం: పశువులకు వ్యాపించే ప్రమాదకరమైన గాలికుంటు వ్యాధిపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండాలని కార్వేటినగరం పశు వైద్యాధికారి వాసు చెప్పారు. ఆదివారం మండల పరిధిలోని కలికిరండ్లలో పాడి పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా వ్యాక్సిన్లు వేశారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి వాసు మాట్లాడుతూ ఈనెల 27నుంచి సెప్టెంబర్ 25 వరకు పశువులకు ఉచితంగా వ్యాక్సిన్లు వేస్తామని చెప్పారు. అన్నూరు పశు వైద్యాధికారి కుమార్, కత్తెరపల్లి పశు వైద్యాధికారి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో పాదిరికుప్పం, కత్తెరపల్లె బీసీకాలనీల్లో వైద్యశిబిరాలు జరిగాయి. గోపాలమిత్రలు నరేష్, బాపూజీ తదితరులు పాల్గొన్నారు.

వడమాలపేట: పశువులకు ఎలాంటి రోగాలు సోకకుండా ముందు జాగ్రత్త చర్యగా గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలను త ప్పని సరిగా వేయించుకోవాలని మండల పశు వైద్యాధికారి విజయమోహన్ కోరారు. జాతీయ గాలికుంటు వ్యాధి నిరోధక వారోత్సవాల సందర్భంగా ఆదివారం మండలంలోని టీసీ అగ్రహారంలో పశువులకు వ్యాధి నిరోధక టీకాలను వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులకు పాలు తగ్గడం, గర్భస్రావం కావడం వంటి వాటిపై రైతులు అపోహలు పెంచు కోకూడదని సూచించారు. వారోత్సవాల సందర్భంగా నెల రోజుల పాటు పశువులకు వ్యాధి నిరోధక టీకాలు వేస్తున్నామని, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.

పేదల అభివృద్ధి కోసమే 'నవరత్నాలు': నారాయణస్వామి



కొత్తపల్లెమిట్టలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నారాయణస్వామి

శ్రీరంగరాజపురం: పేదల అభివృద్ధి కోసమే నవరత్నాలు అని గంగాధరనెల్లూరు నియోజకవర్గ ఎమ్మెల్యే నారాయణస్వామి అన్నారు. ఆదివారం ఎస్ఆర్‌పురం మండలం కొత్తపల్లెమిట్టలో దీపికా కల్యాణమండపంలో వైసీపీ నియోజకవర్గస్థాయి నవరత్న సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ రైతుకు భరోసా, డ్వాక్రా సంఘాల అభివృద్ధి, పెన్షన్లు, అమ్మఒడి, పేదల ఇల్లు, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్‌మెంట్, జలయజ్ఞం, మద్య నిషేదాన్ని పార్టీ బూత్ కమిటీల ఆధ్వర్యంలో ప్రతి ఒక్కరికి తెలియజేయాల న్నారు. అక్టోబర్ 26నుంచి పార్టీ అధినేత జగన్ పాదయాత్ర ద్వారా 13 జిల్లాలో పర్యటిస్తారని చెప్పారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి విజయనందారెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ నాయకులకు అండగా ఉంటానని, ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఎంపీపీ మోహన్, సింగిల్ విండో అధ్యక్షుడు బాల సుబ్రహ్మణ్యం, గంగాధర నెల్లూరు ఎంపీపీ ప్రగతి, జడ్పీటీసీ సభ్యుడు గుణశేఖర్ మొదలి, వెదురుకుప్పం ఎంపీపీ పురుషోత్తం, జిల్లా ప్రచార కార్యదర్శి శివప్రకాష్‌రాజు, మండల ప్రధాన కార్యదర్శి కేశవులరెడ్డి, జిల్లా ఎస్సీసెల్ ప్రధాన కార్యదర్శి కుప్పయ్య, మండల కన్వీనర్ అనంతరెడ్డి, సర్పంచ్‌లు బాబు, ప్రసాద్‌రెడ్డి, ముత్యాలు, ఆరు మండలాల ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, బూత్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

చట్టబద్ధతపై పీఎంపీల హర్షం

వెదురుకుప్పం: ఆర్ఎంపీ, పీఎంపీలకు చట్టబద్ధత కల్పించడంపై పీఎంపీల సంఘం వెదురుకుప్పం మండల అధ్యక్షుడు పి.చిరంజీవిరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 40 ఏళ్ల పోరాటానికి స్పందించి ఏపీ సీఎం చంద్రబాబు చట్టబద్ధత కల్పించడానికి జీవో విడుదల చేయడం అభినందనీయమన్నారు. వెదురుకుప్పంలో సీఎం చంద్రబాబు చిత్రపటం పెట్టి కృతజ్ఞతలు తెలిపారు. వీరితో పాటు ఎంపీటీసీ సభ్యుల సంఘం జిల్లా కార్యదర్శి పి.మోహనమురళి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

కార్వేటినగరం: మండలంలోని కేపీ అగ్రహారంలో నూతనంగా నిర్మించనున్న పంచాయతీ భవన నిర్మాణానికి ఆదివారం ఉదయం ఎంపీపీ జనార్దనరాజు, సర్పంచ్ భూపతి భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం పంచాయతీ భవన నిర్మాణానికి రూ.15 లక్షల నిధులు మంజూరైందని చెప్పారు. భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను కోరారు. కార్యక్రమంలో తెలుగు యువత జిల్లా కార్యదర్శి బీగాల రమేష్, సుబాష్, అయ్యప్ప మందడి తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

వెదురుకుప్పం: వెదురుకుప్పంలో ఆదివారం జరిగిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ప్రైవేట్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతికి చెందిన ప్రసాద్ అలర్జీ అండ్ చెస్ట్ హాస్పిటల్, సంజన ఆర్థో అండ్ జనరల్ హాస్పిటల్ సహకారంతో శిబిరం జరిగింది. ఈ శిబిరాన్ని పీఎంపీల సంఘం మండల అధ్యక్షుడు పి.చిరంజీవిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిరంజీవిరెడ్డి మాట్లా డుతూ.. గ్రామీణ ప్రాంత రోగులకు ఉచిత వైద్య సేవలందించడానికి శిబిరం నిర్వహించామన్నారు. శిబిరంలో డాక్టర్లు జె.వరప్రసాద్, పి.భాస్కరరావు గ్రామస్తులకు పరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. మండల పీఎంపీల సంఘ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఐటీఐకి దరఖాస్తు చేసుకోండి

కార్వేటినగరం: ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రంలో ఖాళీగా ఉన్న ట్రేడ్లకు ఈనెల 28న సోమవారం సాయంత్రంలోగా దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసమోహన్ చెప్పారు. మూడో విడత అడ్మిషన్ల కోసం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 30న కౌన్సెలింగ్ నిర్వహిస్తామని, ఒరిజినల్ ధ్రువీకరణ పత్రాలను తీసుకురావాల్సి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు ఐటీఐ కార్యాలయంలో సంప్రదించాలని చెప్పారు.

బ్రాహ్మణ వీధిలో రోడ్డు బాగు చేయరూ!



బ్రాహ్మణ వీధిలో నిలిచి ఉన్న నీరు

కార్వేటినగరం: మేజర్ పంచాయతీ కార్వే టినగరాన్ని స్మార్ట్‌గ్రామంగా తీర్చిదిద్దుతామని అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రకటనలు చేస్తున్నారు. అయితే మండల కేంద్రం కార్వేటినగరంలోని బ్రాహ్మణ వీధిలో ఇండియన్, స్టేట్‌బ్యాంకులు ఎదురెదురుగా ఉన్నాయి. వందల సంఖ్యలో ఖాతాదారులు బ్యాంకులకు వస్తుంటారు. అయితే బ్యాంకులున్న బ్రాహ్మణ వీధి చిన్నపాటి వర్షానికే గుంతల్లో నీళ్లు నిలిచి రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారుతోంది. సిమెంటు రోడ్డు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ రహదారి మీదుగా వేణుగోపాలస్వామి ఆలయం, స్కంద పుష్కరిణికి చేరుకోవాల్సి ఉంది. దీంతో టీటీడీ అధికారులు పుష్కరిణి వరకు తారు రోడ్డు నిర్మిస్తామని గతంలో హామీ ఇచ్చారు. కనీసం దాన్నైనా అమలు చేయాలని కోరుతున్నారు.

డంపింగ్‌యార్డుకు స్థలం చూపరా?



వడమాలపేట రైల్వే బ్రిడ్జి వద్ద ఉన్న చెత్త

వడమాలపేట: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రభుత్వం పంచాయతీ కేంద్రాల్లో డంపింగ్ యార్డులు మంజూరు చేసినా వడమాలపేటలో స్థల సేకరణలో జాప్యం జరుగుతోంది. అక్టోబర్ 2న అన్ని పంచాయతీల్లో డంపింగ్ యార్డు ప్రారంభించాలని ప్రభుత్వం ఆదేశించింది. వడమాలపేట పంచాయతీలో డంపింగ్ ఏర్పాటుకు రూ.7.20 లక్షలు మంజూరై నెల రోజులు గడుస్తున్నా రెవెన్యూ అధికారులు స్థలం చూపలేదు. ప్రస్తుతం పంచాయతీలోని చెత్తను రైల్వే స్థలంలో వేస్తున్నారు. సుమారు ఐదు వేల మందికి పైగా జనాభా ఉన్న వడమాలపేటలో 20కిపైగా వీధులున్నాయి. పంచాయతీ పరిధిలో డంపింగ్‌యార్డుకు స్థలాన్ని చూపాలని, నిర్మించడానికి సిద్ధంగా ఉన్నామని సర్పంచ్ శ్రీదేవి తెలిపారు.

సినిమా గైడ్

పుత్తూరు

శాంతి	వీవీపీ2
విష్ణుమహల్	లై
శ్రీనివాస	వివేకం(తమిళం)

భక్తులతో కిటకిటలాడిన రెడ్డెమ్మకొండ

గుర్రంకొండ: మండలంలోని చెర్లోపల్లెలో వెలసిన రెడ్డెమ్మకొండ ఆలయం ఆదివారం భక్తులతో కిటకిటలాడింది. సంతానం లేని వారు ఇక్కడికి వచ్చి వరపడితే సంతానం కలుగుతుందని భక్తుల అపారనమ్మకం. దీంతో చుట్టుపక్కల ప్రాంతాల నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. అమ్మవారి కృపతో సంతానం పొందిన భక్తులు విచ్చేసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. దీంతో ఆలయం భక్తులతో రద్దీగా మారింది. ఆలయ నిర్వాహకులు తగు చర్యలు తీసుకుని తీర్థప్రసాదాలు అందజేశారు.

ఘనంగా గణేశ్ నిమజ్జనం


పెద్దమండ్యంలో వినాయకుడి ఊరేగింపు

పెద్దమండ్యం: మండలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను ఆదివారం ఘనంగా నిమజ్జనం చేశారు. మూడు రోజుల పాటు విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. నిమజ్జనం సందర్భంగా మండలంలోని తాటిమాకులపల్లెలో వినాయకుని లడ్డుకు వేలం పాట నిర్వహించగా అదే గ్రామానికి చెందిన వై.బాబురెడ్డి రూ.15,100 అత్యధికంగా వేలం పాడి లడ్డు దక్కించుకున్నారు. నిమజ్జన కార్యక్రమంలో భక్తులు, యువకులు రంగులు చల్లుకుని వినాయకుని నిమజ్జనం నిర్వహించారు. ఎస్‌ఐ శంకరమల్లయ్య ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

నిమ్మనపల్లెలో...

నిమ్మనపల్లె మండలంలో ఆదివారం కోలాహలంగా వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు. స్థానిక నిమ్మనపల్లె, వెంకోజిగారిపల్లె, రాచవేటివారిపల్లె తదితర ప్రాంతాల్లో భారీ విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. అన్ని చోట్ల అన్నదాన కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.

పీటీఎంలో...

పెద్దతిప్పసముద్రం మండలంలోని కందుకూరు, పీటీఎం, బూర్లపల్లె తదితర గ్రామాల్లో నెలకొల్పిన వినాయక విగ్రహాల నిమజ్జనం ఆదివారం ఘనంగా జరిగింది.


గుర్రంకొండలో...

బళ్లారి డ్రమ్స్, టపాసుల శబ్దాలతో రంగులు చల్లుకుంటూ యువకులు ఉత్సాహంగా నిమజ్జనం కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

గుర్రంకొండలో...

గుర్రంకొండ మండలంలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమలకు ఆదివారం నిమజ్జనం చేపట్టారు. మండలంలోని గుర్రంకొండ, చెర్లోపల్లె, అరిగెలవారిపల్లె, మర్రిమాకులపల్లె, రామాపురం, తరిగొండ, గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు చేపట్టారు. వినాయక ప్రతిమలను ట్రాక్టర్లలో గ్రామ పురవీధుల్లో ఊరేగించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి కర్పూర నీరాజనాలను సమర్పించారు.

ములకలచెరువులో...

ములకలచెరువు మండలంలో ఆదివారం వినాయకుడి నిమజ్జనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వినాయకుని ప్రతిమలను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనంచేశారు. మండల కేంద్రంలోని పీటీఎం రోడ్డులో హిందూ, ముస్లింల యువకులు కలిసి ఏర్పాటు చేసిన


కురబలకోటలో...

భారీ వినాయక విగ్రహాన్ని అంగరంగవైభవంగా ఊరేగింపు నిర్వహించారు. వినాయకుడి లడ్డు, టెంకాయలను వేలం వేశారు. రాగిమానుపల్లె, వినాయకనగర్, ఆర్టీసీ బస్టాండ్, నల్లగుట్ట తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి వెంకటపతికుంటలో నిమజ్జనం చేశారు. అంతకుమునుపు పలు ప్రాంతాల్లో జరిగిన ఉట్టి ఉత్సవంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

బి.కొత్తకోటలో...

బి.కొత్తకోట మండలంలో వినాయక నిమజ్జనం ఆదివారం ఘనంగా జరిగింది. వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను స్థానిక రంగసముద్రం రోడ్డు, పీటీఎం రోడ్డు, బెంగళూరు రోడ్డు, నందిశెట్టివీధి, బడికాయలపల్లె, గట్టు, బీరంగిలలో వినాయక విగ్రహాలను మేళతాళాలతో ఊరేగింపుగా నిమజ్జనం కార్యక్రమాలు నిర్వహించారు.

కురబలకోటలో...

కురబలకోట మండలంలో వినాయక నిమజ్జన కార్యక్రమాలు ఆదివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. మండలంలోని అంగళ్లు, కురబలకోట, ముదివేడు, ఆర్నీకురవపల్లె, పిచ్చలవాండ్లపల్లె, బోడేవాండ్లపల్లె, చేనేతనగర్, తదితర గ్రామాల్లో వినాయక నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించారు.


ములకలచెరువులో ఉట్టికొడుతున్న యువకులు

ఈ సందర్భంగా వినాయకుడి ప్రతిమలను ప్రత్యేకంగా ఊరేగించారు. యువకులు కేరింతలు కొడుతూ రంగులు చల్లుకుంటూ కోలాహలంగా బళ్లారిడ్రమ్స్ శబ్దాల మధ్య విగ్రహాన్ని ఊరేగిస్తూ నిమజ్జనం చేశారు. అలాగే కులమతాలకతీతంగా హిందూ, ముస్లిం సోదరులు ఈవేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూమిరెడ్డి, టీడీపీ మండలాధ్యక్షుడు సురేంద్ర యాదవ్, రుద్ర బాలకృష్ణ, జంగా రామవరెడ్డి, తోట అశోక్, వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

తంబళ్లపల్లెలో...

తంబళ్లపల్లె మండల కేంద్రంలో ప్రతిష్టించిన గణేష విగ్రహాలను ఆదివారం సాయంత్రం స్థానిక అక్కమ్మచెరువు వద్ద ఘనంగా నిమజ్జనం చేశారు. గణేష్‌యూత్ సభ్యులు శనివారం రాత్రి ఏర్పాటు చేసిన తోలుబొమ్మలాట చూపర్లను ఆకట్టుకుంది. వందల సంఖ్యలో గ్రామస్థులు హాజరై తోలుబొమ్మలాటను వీక్షించారు. ఆదివారం రాత్రి చిన్నపిల్లలు డ్యాన్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.



తంబళ్ళపల్లెలో నిమజ్జనానికి తరలుతున్న గణేష విగ్రహాలు - ప్రజలను ఆట్టుకున్న తోలుబొమ్మలాట


అంగళ్ళులో...


నిమ్మనపల్లెలో...

కలసికట్టుగా కృషిచేస్తేనే కాలనీల అభివృద్ధి

ఎమ్మెల్యే తిప్పారెడ్డి

మదనపల్లె రూరల్: ప్రజలందరూ కలసికట్టుగా కృషి చేస్తేనే కాలనీలు అభివృద్ధి చెందుతాయని ఎమ్మెల్యే దేశాయ్‌తిప్పారెడ్డి పేర్కొన్నారు. అందుకు తాము సంపూర్ణసహకారం అందజేస్తామన్నారు. స్థానిక ఆర్‌ఆర్‌ఎన్ కాలనీలో రెడ్డెప్పనాయుడు కాలనీ అసోసియేషన్ నూతనకార్యవర్గం సమావేశం ఆదివారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా వచ్చిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతిఏడాది ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమం చేపడుతూ రెడ్డెప్పనాయుడు కాలనీ అసోసియేషన్ పట్టణంలోనే ప్రథమస్థానంలో నిలుస్తోందన్నారు. కాలనీలో భద్రతకు అవసరమైన సీసీకెమెరాల ఏర్పాటుకు, కమ్యూనిటీ భవనం నిర్మాణానికి ఈ-సేవా వెనుక వున్న మున్సిపల్ స్థలం కేటాయించడానికి కృషిచేస్తానన్నారు. మున్సిపల్ ఛైర్మన్ శివప్రసాద్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దేశాయ్ తిప్పారెడ్డి

మాట్లాడుతూ రెడ్డెప్పనాయుడు కాలనీ అభివృద్ధికి మాడేళ్ల పాలనలో మున్సిపల్ నిధులు కేటాయించామని, అలాగే కమ్యూనిటీ భవన నిర్మాణానికి రూ.10లక్షల నిధులు కేటాయిస్తామన్నారు. అభివృద్ధికి ఎల్లవేళలా కృషిచేస్తామని చెప్పారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే షాజహాన్ బాషా, మున్సిపల్ కౌన్సిలర్ భావన, రెడ్డెప్పనాయుడు కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ద్వారకనాథరెడ్డి, ప్రధానకార్యదర్శి యోగానంద, ఉపాధ్యక్షుడు నాగభూషణరెడ్డి, కోశాధికారి శ్రీనివాసులు, పూర్వ కార్యదర్శి రాటకొండ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం


ఫుట్‌బాల్ టోర్నీ ప్రారంభంలో క్రీడాకారులతో నిర్వాహకులు

మదనపల్లె రూరల్: మదనపల్లె మండలం ఆరోగ్యవరం ఫుట్‌బాల్ మైదానంలో ఆదివారం సాయంత్రం అలెగ్జాండర్ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంటు ప్రారంభమైంది. సౌత్ ఇండియాస్థాయిలో జరుగుతున్న ఈ టోర్నమెంటుకు ఆంధ్రా, తెలంగాణా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి 22జట్లు పాల్గొననున్నాయి. టోర్నమెంటు నిర్వాహకులు జాన్ క్రిస్టఫర్ మాట్లాడుతూ ఈ టోర్నమెంటు విజేత జట్టుకు రూ.లక్ష నగదు బహుమతి అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో సీఎస్ఐ డివిజన్ ఛైర్మన్ రఫాయిల్, విమలాపీటర్, కాంచన, స్వామి, ఆరోగ్యవరం ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొన్నారు.

శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించాలి

మదనపల్లెటౌన్: పట్టణ శివారు ప్రాంతాల్లోని కాలనీల్లో మౌలిక వసతులు కల్పించాలని సీపీఐ నాయకులు కృష్ణప్ప, సాంబశివలు డిమాండ్ చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ పట్టణ ప్రాంతంతో పాటు శివారు ప్రాంతాలు రోజురోజుకు విస్తరిస్తున్న నేపథ్యంలో అందుకు తగ్గట్టు ఆ ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.

ఈ బురదలో నడిచేదెలా...?

తొట్టంబేడు: మండలంలోని కొణతనేరి దళితవాడలోని మూడు వీధులు చిన్నపాటి వర్షానికే బురదమయమై కాలుమోపలేని పరిస్థితి నెలకొంటోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు తెలిపినా స్పందించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. అధికారులు స్పందించి ఈ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.


అధ్వానంగా ఉన్న రోడ్డు

వైభవంగా గణనాథుని నిమజ్జనం



జంగాలపల్లెలో పూజలందుకున్న వినాయకుడు - వరదయ్యపాళెంలో గణేశ నిమజ్జన కార్యక్రమంలో యువత

ఏర్పేడు: మండలంలోని పలు గ్రామాలలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రతిమలను ఆదివారం నిమజ్జనం చేశారు.ఈ సందర్భంగా నిర్వాహకులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదానాలు నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాల్లో ఏర్పాటు చేసిన విగ్రహాలను యువత కోలాహలంగా ఊరేగించి నిమజ్జనం చేశారు. చిందేపల్లె, జంగాలపల్లె, మేర్లపాక, మర్రిమంద, చెల్లూరు గ్రామాల్లో నిర్వహించిన నిమజ్జన కార్యక్రమాల్లో యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. కాగా, ఏర్పేడులో ఏర్పాటు చేసిన భారీ వినాయ ప్రతిమవద్ద నైవేద్యంగా పెట్టిన లడ్డూను ఆదివారం వేలం వేశారు. దీనిని ఏర్పేడు ఎంపీటీసీ కోటేశ్వరరావు రూ.8 వేలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జానకి,చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

వరదయ్యపాళెం: మండల వ్యాప్తంగా ఆదివారం గణనాథుడి నిమజ్జ వేడుకలు ఘనంగా జరిగాయి. వరదయ్యపాళెంలోని బజారువీధి, చెంగాళ్మగుడి, గంగమిట్ట వద్ద యువత ఏర్పాటు చేసిన ప్రతిమలను మంగళవాయిద్యాలు, బాణాసంచా పేలుళ్ళమధ్య ఊరేగిస్తూ స్థానిక కర్నానదిలో నిమజ్జనం చేశారు. చెన్నవారిపాళెంలో గణేశ నిమజ్జనం సందర్భంగా నిర్వాహకులు స్వామికి నైవేద్యంగా సమర్పించిన లడ్డు వేలం పాటలో రూ.10 వేలకు చందు అనే భక్తుడు దక్కించుకున్నాడు.

ఉట్టినంటిన ఉత్సాహం



బుచ్చినాయుడుకండ్రిగ, కేవీబీపురంలో ఉట్టి కొట్టే సంబరాల్లో యువత

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో వినాయక చవితి సందర్భంగా కూడళ్ళలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమల నిమజ్జనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా బీఎన్‌ కండ్రిగ బీసీ కాలనీ, గాజులపెళ్ళూరు, కాంపాళెం, పల్లమాల, కనమనంబేడు, కుక్కంబాకం తదితర గ్రామాల్లోని యువత రంగులు చల్లుకుంటూ, ఉట్టి కొట్టే కార్యక్రమాలు నిర్వహించారు. బాణసంచా కాల్చి,స్వామి ప్రతిమలను ఘనంగా ఊరేగించారు. అనంతరం స్వామికి ప్రత్యేక పూజలు చేసి సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు.

కేవీబీపురం: మండలంలో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రతిమలను ఆదివారం నిమజ్జనం చేశారు. అంతకుముందు స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. యువత రంగులు చల్లుకుంటూ ఉట్టి కొట్టారు. అనంతరం వినాయక ప్రతిమలను సమీప చెరువుల్లో నిమజ్జనం చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

చిన్నారి వైద్యంకోసం ఆర్థికసాయం

వరదయ్యపాళెం: గుండెజబ్బుతో బాధపడుతున్న మూడేళ్ల చిన్నారి సాధికకు వైద్యసాయం అందించేందుకు బెటర్ ఎడ్యుకేషన్ ఫర్ పూర్ చిల్డ్రన్స్ సంస్థ నిర్వాహకులు రూ.10 వేలు అందజేశారు. ఆదివారం ఆ మొత్తాన్ని చిన్నారి తల్లిదండ్రులకు ఎంపీపీ జీవమ్మ ద్వారా అందించారు. మండలంలోని గోవర్ధనపురానికి చెందిన పేదవారైన రహ్మాన్, రజియా దంపతుల కుమార్తె సాధిక కొన్నాళ్లుగా గుండె జబ్బుతో బాధపడుతోంది. చికిత్సకు రూ. 2లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు తెలపడంతో రహ్మాన్ దంపతులు దాతల నుంచి ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్నారు. దీనిపై స్పందించిన బీఈపీసీ సంస్థ నిర్వాహకులు దాతల నుంచి సేకరించినరూ.10 వేలను సాధిక తల్లిదండ్రులకు అందించారు. సంస్థ నిర్వాహకులు రియాజ్, అజీమ్ పాల్గొన్నారు.


ఆర్థిక సాయం అందిస్తున్న జీవమ్మ

ఉపాధ్యాయులకు ఘనసన్మానం

బుచ్చినాయుడుకండ్రిగ: మండలంలో బదిలీపై వచ్చిన కొత్త ఉపాధ్యాయులు ఆదివారం విధుల్లో చేరారు. బుచ్చినాయుడు కండ్రిగ హైస్కూల్ నుండి 14 మంది బదిలీ కాగ 14 మంది ఉపాధ్యాయులు వచ్చి విధుల్లో చేరారు. కల్లివెట్టులో 7 మంది వెళ్ళగా 7మంది చేరారు, పల్లమాల 5 మంది ఉపాధాయులు బదిలీ కాగ, 7 మంది విధుల్లో చేరారు. చల్లామాంబపురం ఉన్నత పాఠశాలలో ఒకరు వెళ్లగా 2 ఉపాధ్యాయులు చేరారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలో 34 మంది ఉపాధ్యాయులు బదిలీ కాగ, 33 మంది విధుల్లో చేరినట్లు ఎంఈవో రవీంద్రనాథ్ తెలిపారు. కాగా, బుచ్చినాయుడుకండ్రిగ ఉన్నత పాఠశాల బదిలీపై వెళ్లిన 14 మంది ఉపాధ్యాయులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించారు.



బీఎన్‌ కండ్రిగలో సత్కారం పొందిన ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల బాధ్యతల స్వీకరణ

కేవీబీపురం: స్థానిక ఎమ్మార్సీ కార్యాలయం ఆదివారం మండలంలో బదిలీ అయిన అలాగే ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఉపాధ్యాయుతో సందడి నెలకొంది. ఈ సందర్భంగా ఎంఈవో లక్ష్మీపతి మాట్లాడుతూ మండలంలో 40 మంది ఉపాధ్యాయులు బదిలీ కాగా... ఇతర మండలాలకు చెందిన 44 మంది ఇక్కడ బాధ్యతలు స్వీకరించినట్లు తెలిపారు.

మందిరం భూమిని కాపాడండి

శ్రీకాళహస్తి: మండలంలోని చెర్లోపల్లె గలేదు ప్రార్థనా మందిరం భూమిని కాపాడాలని మందిర నిర్వాహకులు స్థానిక తహసీల్దారు సుబ్రహ్మణ్యంకు ఆదివారం విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ... చెర్లోపల్లెకి చెందిన మూలస్థానం జయమ్మ 30 సంవత్సరాల క్రితం సర్వే నెం:210-1లో కొంత భూమిని చర్చి నిర్మాణానికి విరాళంగా ఇచ్చింది. అప్పటి నుంచి ఆ స్థలంలో చర్చి నిర్మాణం చేపట్టి గ్రామస్థులు ప్రార్థనలు చేసుకుంటున్నారు.గతంలో ఇక్కడ పాస్టరుగా ఉన్న డేవిడ్ మరణించడంతో అదే సంఘంలో ఉన్న జయరామయ్య ఆ స్థలాన్ని కబ్జా చేసినట్లు వారు ఆరోపించారు. విచారణ జరిపి ప్రార్థనా మందిరం భూమిని తమకు ఇప్పించాలని వారు కోరారు.

పాముకాటుతో బాలుడికి అస్వస్థత


చికిత్స పొందుతున్న సురేష్

శ్రీకాళహస్తి అర్బన్: ఇంటి ముందు ఆడుకుంటున్న బాలుడ్ని పాము కాటువేయడంతో అస్వస్థతకు గురైన ఘటన శ్రీకాళహస్తి పట్టణంలోని హౌసింగ్‌బోర్డు కాలనీలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. తొట్టంబేడు మండలం గుండేలిగుంటకు చెందిన సురేష్(8) చవితి పండుగ నిమిత్తం హౌసింగ్‌బోర్డు కాలనీలో బంధువుల ఇంటికి వచ్చాడు. ఇంటి బయట ఆడుకుంటుండగా ఓ విషసర్పం కాటేసింది. కుటుంబ సభ్యులు బాలుడిని శ్రీకాళహస్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం తిరుపతి రుయాకు తరలించారు.

వృద్ధులకు దుప్పట్ల పంపిణీ

శ్రీకాళహస్తి: పట్టణంలోని హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో మదర్ థెరిసా జన్మదినాన్ని పురస్కరించుకుని 25 మంది వృద్ధ మహిళలకు ఆదివారం దుప్పట్లు పంపిణీ చేశారు. అదే విధంగా నిరుపేదలకు బజారులో బేబి ఉయ్యాలలు,వాటర్ బాటిల్స్, పెన్సిళ్లు, బాక్కులు ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ నిర్వాహకుడు మునీర్ బాషా, సభ్యులు హరినాథ్ నాయుడు, జయ, పాండు, చిల్డ్రన్స్ ఫ్యాన్సీ సభ్యురాలు దీప, తదితరులు పాల్గొన్నారు.


దుప్పట్లు పంపిణీ చేస్తున్న హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు

వృథాగా పోతున్న తాగునీరు

కేవీబీపురం: మండలంలోని మఠం గ్రామంలో నీటి ట్యాంకుకు నీరందించే ప్రధాన పైపు పగిలిపోవడంతో తాగునీరు వృథాగా పోతోంది. దీంతో ట్యాంకుకు నీరు కూడా సక్రమంగా చేరడం లేదు. ట్యాంకుకు నీరు సక్రమంగా చేరకపోవడంతో తాము తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు స్థానికులు వాపోతున్నారు. అంతే కాక లీకేజీ నీటితో రోడ్డు బురదమయంగా మారి కనీసం నడవడానికి కూడా వీలుకావడం లేదన్నారు. అధికారులు స్పందించి పైపులకు మరమ్మతులు చేపట్టి, లీకేజీ అరికట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.



లీకేజీ నీటితో బురదమయంగా మారిన రోడ్డు

మద్యం దుకాణంలో చోరీ

గుర్రంకొండ: మద్యం దుకాణానికి కన్నం వేసి మద్యం బాటిళ్లు దోచుకెళ్లిన సంఘటన తరిగొండలో చోటుకుంది. తరిగొండలో మూడునెలలుగా దినేష్ వైన్స్ నడుస్తోంది. ఎప్పటిలాగే దుకాణంలో పని చేసే రెడ్డిశేఖర్ శనివారం రాత్రి పదిగంటలకు దుకాణం మూతవేసి ఇంటికి వెళ్లాడు. ఉదయం స్థానికులు గోడకు రంధ్రం ఉండటాన్ని గమనించి యజమానులకు సమాచారం అందించారు. దీంతో వారు వచ్చి చూడగా రూ.49వేల విలువ గల మద్యం చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ ప్రభాకర్‌రావు తెలిపారు.

ఆర్టీసీ పార్కింగ్‌లో అధిక వసూళ్లు

కనపడని ధరల బోర్డులు

మదనపల్లె రూరల్: మదనపల్లె ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలోని ద్విచక్రవాహనాల పార్కింగ్ ఫీజును ఇష్టారాజ్యంగా వసూలు చేస్తున్నారు. పార్కింగ్ లైసెన్స్ పొందిన వారు అక్కడ అందుబాటులో లేకపోవడం, వారి గుమస్తాలు లెక్కకు మించి పార్కింగ్‌ఫీజులు వసూలు చేస్తూ ప్రయాణికుల జేబులకు చిల్లులు వేస్తున్నారు. మదనపల్లె ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో మూడు ద్విచక్రవాహనాల పార్కింగ్ స్థలాలకు యజమాన్యం టెండర్‌లు పిలిచింది. ముగ్గురు వ్యక్తులు ఆ స్థలాలకు చదరపు అడుగుల లెక్కన అద్దెకు తీసుకుని, నెలవారి అద్దె చెల్లించే విధంగా అగ్రిమెంట్ కుదుర్చుకున్నారు. నిబంధనల ప్రకారం గంటల చొప్పున వాహనాలకు పార్కింగ్ ఫీజు వసూలు చేయాలి. దీనికి సంబంధించి పార్కింగ్ స్థలాల వద్ద ధరల బోర్డులు పెట్టాలి. కానీ ఇక్కడ స్థలాన్ని అద్దెకు తీసుకున్న వారు నిబంధనలు పాటించడం లేదు. కేవలం 12గంటలు వుంటేనే రూ.10 ఆపైన ఎక్కువ వసూలు చేస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై సంబంధిత అధికారులు విచారించి చర్యలు తీసుకోవాల్సి వుంది.



ఆర్టీసీ బస్టాండులోని ద్విచక్రవాహనాల పార్కింగ్‌స్థలం

దిక్కున్నచోట చెప్పుకోమంటున్నారు..



మదనపల్లె ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలోని వెహికల్ పార్కింగ్‌లో మూడున్నర రోజులు బండి పార్కింగ్ చేశాను. ఇక్కడి సిబ్బంది నా వద్ద నిబంధనల మేరకు కాకుండా అధికంగా వసూలు చేశారు. ఇదేమని ప్రశ్నిస్తే దిక్కున్నచోట చెప్పుకోండని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. ప్రతి రోజూ 500 మంది ప్రయాణికులు వారి ద్విచక్రవాహనాలను పార్కింగ్ చేస్తున్నారు. వారి వద్ద కూడా అధికంగా వసూలు చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాల్సి వుంది.

- నానబాల కుమార్, మదనపల్లె

విచారించి..చర్యలు తీసుకుంటాం

ఆర్టీసీ ప్రాంగణంలో వెహికల్ పార్కింగ్‌కు ముగ్గురు వ్యక్తులకు లైసెన్స్‌లు ఇచ్చాము. గంటల లెక్కన వాహనాలకు పార్కింగ్ ఫీజు వసూలు చేయాలి. అధికంగా ఫీజులు వసూలు చేసినట్లు తెలిస్తే వారిపై చర్యలు తీసుకుంటాం. ధరల బోర్డులు ఏర్పాటుకు ఆదేశించడంతో పాటు, ప్రయాణికుడి ఫిర్యాదుపై విచారణ జరిపించి, లైసెన్స్‌దారుడి తప్పు వుంటే చర్యలు తీసుకుంటాం.

- ఆర్టీసీ సీఐ, శివప్రసాద్, మదనపల్లె 2డిపో

పీఎంపీ డాక్టర్ల అసోసియేషన్

డివిజన్ అధ్యక్షుడిగా హరికృష్ణ



మదనపల్లె అర్బన్: ప్రైవేటు మెడికల్ ప్రాక్టీషనర్స్(పీఎంపీ)డాక్టర్ల అసోసియేషన్ మదనపల్లె డివిజన్ అధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ముత్తరాశి హరికృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా ఆదివారం స్థానిక పుంగనూరురోడ్డులోని ఓ క్లినిక్‌లో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జె.రుద్రయ్య ఆధ్వర్యంలో ఈ ఎన్నిక కార్యక్రమం జరిగింది. ఇందులోభాగంగా డివిజన్ అధ్యక్షుడిగా హరికృష్ణ, కార్యదర్శిగా రామకృష్ణ, ఉపాధ్య క్షురాలిగా హేమ, సహాయ కార్యదర్శిగా దీప, కోశాధికారిగా విశ్వేశ్వర్‌రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ డివిజన్ పరిధిలోని పీఎంపీ డాక్టర్ల సమస్యలు, ఇబ్బందులను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. కాగా హరికృష్ణ ఎంపికపై పలువురు పీఎంపీ వైద్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు శంకర్, మల్లికార్జున, సాగర్, హుస్సేన్ , మస్తాన్ , రమాదేవి, రామచంద్ర, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

టూవీలర్ బోల్తా..ఇద్దరికి తీవ్రగాయాలు

టూవీలర్ అదుపుతప్పి బోల్తాపడిన ఘటనలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. మదనపల్లె మండలం కోళ్లబైలు పంచాయతీ సిరిగుంతలపల్లెకు చెందిన గోవర్ధన్ రెడ్డి(25), అతని బంధువు కురబలకోట మండలం తెట్టు పంచాయతీ నార్లపల్లెకు చెందిన గంగిరెడ్డి(40)లు ఆదివారం టూవీలర్‌లో మదనపల్లె నుంచి మండలంలోని మామిడిగుంపులవారిపల్లెలో వున్న బంధువుల ఇంటికి బయలు దేరారు. మార్గమధ్యలో వాహనం అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ఘటనలో గోవర్ధన్ రెడ్డి, గంగిరెడ్డిలు తీవ్రంగా గాయపడ్డారు. గమనించిన స్థానికులు క్షతగాత్రులను చికిత్స నిమిత్తం 108లో మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

కోలాహలంగా గణేశ్ నిమజ్జనం



నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న యువత

మదనపల్లెటౌన్: పట్టణంలో ప్రజలు కోలాహలంగా గణేశ్ నిమజ్జన వేడుకలు నిర్వహించారు. చవితి సందర్భంగా పట్టణంలో వాడవాడలా వినాయక ప్రతిమలు ఏర్పాటు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపయ్యను ఆదివారం భక్తిశ్రద్ధలతో నిమజ్జనానికి తరలించారు. నిమజ్జన కార్యక్రమంలో భాగంగా పిల్లలు, యువకులు రం గులు చల్లుకుంటూ, కేరింతల మధ్య స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. కోలాటలు, చెక్కభజనలు, పిల్లనగ్రోవి నృత్యాలతో స్వామివారిని పట్టణ సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. పలు చోట్ల స్వామివారి లడ్డూ వేలం పాటలు నిర్వహించారు.

నాగలాపురం తహసీల్దార్‌పై కేసు ఎత్తివేయాలి

మదనపల్లె రూరల్: నాగలాపురం తహసీల్దార్ రేణుకపై నమోదు చేసిన పోలీసు కేసును ఎత్తివేయాలని జిల్లారెవిన్యూ ఉద్యోగుల అసోసియేషన్ అసోసియేషన్ కార్యదర్శి కె. అమరనాథ్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక రెవిన్యూభవన్ లో మదనపల్లె డివిజన్ రెవిన్యూ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరనాథ్ మాట్లాడుతూ తహసీల్దార్ రేణుకపై ఎలాంటి విచారణ చేయకుండా, చట్ట ప్రకార నడుచుకోకుండా అక్రమంగా పోలీసులు కేసు నమోదు చేశారన్నారు.

దీనిపై ఇప్పటికే మండలాల్లో నిరసనలు తెలుపుతున్నామని, ఇప్పుడు డివిజన్ లవారిగా తర్వాత జిల్లా వ్యాప్తంగా నిరసనలు తెలుపుతామన్నారు. దీనిపై ఉన్నతాధికారులు స్పందించి విధి నిర్వహణలో వుండే రెవిన్యూ ఉద్యోగులకు రక్షణ కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మదనపల్లె డివిజన్ అధ్యక్షుడు కోటిరెడ్డి, మదనపల్లె, పెద్దపంజాణి తహసీల్దార్‌లు నాగార్జునరెడ్డి, సురేంద్ర, ఆర్ఐ సుబ్బారెడ్డి, డివిజన్ లోని రెవిన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.



మదనపల్లె రెవెన్యూభవన్ వద్ద నిరసన తెలుపుతున్న డివిజన్ రెవెన్యూ ఉద్యోగులు

టీడీపీ నేత మృతికి పలువురి సంతాపం

మదనపల్లెటౌన్: మదనపల్లె టీడీపీ సీనియర్ నాయకులు బీటీ చలపతి భౌతికకాయాన్ని పట్టణ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల రాజకీయనాయకులు సందర్శించి అంజలి ఘటించారు. స్థానిక శేష్‌మహల్ థియేటర్ సమీపంలోని బీటీ చలపతి స్వగృహం నుంచి ఆదివారం అంత్యక్రియలు నిర్వహించారు.

బీటీ చలపతి మృతివార్త తెలుసుకున్న వివిధ పార్టీల రాజకీయనాయకులు, పట్టణ ప్రముఖులు నివాళులు అర్పించారు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని, స్థానిక టీడీపీ నాయకులు మున్సిపల్ చైర్మన్ కొడవలి శివప్రసాద్, ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్ తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్యే దొమ్మలపాటి రమేష్, ఎం.షాజహాన్‌బాషా, నాదేళ్ల విద్యాసాగర్, రాటకొండ గుర్రప్పనాయుడు, మున్సిపల్ వైస్‌చైర్మన్ భవానీప్రసాద్, పులి మోహన్, మోడెం సిద్దప్ప, పోతుల విజయ్‌కుమార్, రాటకొండ మధుబాబు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా టీడీపీ జిల్లా అధ్యక్షుడు పులివర్తి నాని మాట్లాడుతూ చలపతి మృతి పార్టీకి తీరని లోటన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



చలపతి మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న టీడీపీ జిల్లా అధ్యక్షుడు నాని

బుద్ధవిగ్రహాల పంపిణీ



మదనపల్లెటౌన్: మండలంలోని అంకిశెట్టిపల్లె సమీపంలో నెలకొల్పిన బుద్ధ విహార్‌కు ఆదివారం బెంగళూరులోని మహోబోధి బుద్ధవిహార్ నిర్వాహకులు పీటీఎం శివప్రసాద్‌కు బుద్ధ విగ్రహాన్ని అందజేశారు. ఈ సందర్భంగా శివ ప్రసాద్ మాట్లాడుతూ థాయ్‌లాండ్ ప్రభుత్వం కింగ్ హెచ్ఇ భూమిబోల్ స్మారకార్థం బుద్ధ ప్రతిమలను పంపిణీ చేస్తోందన్నారు. కార్యక్రమంలో మలారి గిరిబాబు, చాట్ల బయన్న, కె.టి.శేఖర్, శివకుమార్ తదితరులు ఉన్నారు.

సినిమాగైడ్

మదనపల్లె

ఏఎస్ఆర్	ఆనందో బ్రహ్మ
ఎంఎస్ఆర్	జెంటిల్‌మాన్ (హిందీ)
సిద్ధార్థ	అర్జున్ రెడ్డి
మినీసిద్ధార్థ	వీఐపీ-2
శ్రీకృష్ణ	వివేకం
సాయిచిత్ర	నేనే రాజు నేనే మంత్రి
రవి	జయ జానకి నాయక
సునిల్	ఫిదా




శ్రీకాళహస్తీశ్వరాలయంలో దర్శన వేళలు

ఉదయం: 4.45 గంటలకు గోపూజ, 5.00కు సుప్రభాత సేవ, 6.00, 7.00, 10.30 గంటలకు అభిషేకాలు **సాయంత్రం:** 5.00 గంటలకు నాలుగవ కాలాభిషేకం **ఉదయం:**6నుంచిరాత్రి 8:30 గంటలవరకు రాహు-కేతు సర్పదోష నివారణ పూజలు **సాయంత్రం:** 6.30 గంటలకు దీపారాధన **రాత్రి:** 9.30 గంటలకు ఏకాంత సేవ

భక్తులకు అన్నదానం




అన్నదానం చేస్తున్న ఆనంద్, ముత్యాల పార్థసారథి తదితరులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలో చవితి సందర్భంగా కూడళ్ళలో ఏర్పాటు చేసిన వినాయక ప్రతిమల వద్ద నిర్వాహకులు ఆదివారం భక్తులకు పెద్దఎత్తున అన్నదాం చేశారు. ● స్థానిక గాంధీవీధి కావమ్మ గుడి సంధులో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఆదివారం భక్తులకు అన్నదానం చేశారు. వార్డు కౌన్సిలర్ కె.జయ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ కోలా ఆనంద్, హరినాథ్, కిషోర్, జగదీష్, మోహన్ , తదితరులు పాల్గొన్నారు. ● దర్గామిట్ట వద్ద ఏర్పాటు చేసిన ప్రతిమ వద్ద వైసీపీ ఫ్లోర్ లీడర్ మిద్దెల హరి ఆధ్వర్యంలో అన్నదానం చేశారు. ఈ సందర్భంగా హరి మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో మతాలకు అతీతంగా వినాయక చవితి నిర్వహించడం ఆనందదాయకమన్నారు. మస్తాన్ , సుబ్రహ్మణ్యం, మునికృష్ణ, మున్నా, భాస్కర్, సురేష్, నాని తదితరులు పాల్గొన్నారు. ● గాంధీ వీధిలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పురపాలక సంఘ వైస్‌చైర్మన్ పార్థసారధి, కౌన్సిలర్లు సుప్రజ, జయ, టీడీపీ నాయకులు హరినాథ్ పాల్గొన్నారు.

ఉరకలెత్తిన ఉత్సాహంతో నిమజ్జన వేడుకలు

శ్రీకాళహస్తి అర్బన్: చవితి సందర్భంగా కూడళ్ళలో ఏర్పాటు చేసిన భారీ వినాయక ప్రతిమల్లో కొన్నింటిని మూడవ రోజైన ఆదివారం యువకులు ఘనంగా నిమజ్జనం చేశారు.శ్రీకాహస్తి పట్టణ వ్యాప్తంగా వందల సంఖ్యలో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేశారు. వీటిలో కొన్నింటికి ఆయా కమిటీల యువత ఉదయం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం రంగులు చల్లుకుంటూ బాణా సంచా పేలుస్తూ, ఆటపాటలతో సందడి చేస్తూ విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించారు. అనంతరం ఘనంగా నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శ్రీకాళహస్తి డీఎస్పీ వెంకటకిషోర్ బందోబస్తు ఏర్పాటు చేశారు. విగ్రహాలను నిమజ్జనం చేసిన చిన్న సింగమాల తెలుగుగంగకాలువ వద్ద, రామాపురం డ్యాం తదితర ప్రాంతాల్లో రెండవ పట్టణ ఇన్ ఛార్జి సీఐ సుదర్శన్ ప్రసాద్ కార్యక్రమాలను పర్యవేక్షించారు. సాయంత్రం నుంచి రాత్రి వరకూ నిమజ్జన కార్యక్రమాలు జరుగుతూనే ఉన్నాయి.



నిమజ్జన వేడుకల్లో యువత

యువకుడికి గాయాలు

శ్రీకాళహస్తి పట్టణంలోని భాస్కరపేటలో వినాయక నిమజ్జనం వేడుకల్లో బాణాసంచా పేలి భవన నిర్మాణ కార్మికుడు ప్రభు (30) గాయపడ్డాడు. అతడు తారజువ్వలు కాలుస్తుండగా ఒకటి ఏడమ చేతిలో పేలిపోయింది. తీవ్రంగ గాయపడిన అతడిని మిత్రులు శ్రీకాళహస్తి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.



గాయపడిన ప్రభు

నవరత్నాలు పేద ప్రజలకు వరం : వైసీపీ నేత మధు

శ్రీకాళహస్తి: వైసీపీ అధినేత జగన్ మోహన్ రెడ్డి ప్రకటించిన నవరత్నాలు అజెండా పేద ప్రజలకు ఓ వరమని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త బియ్యపు మధుసూదన్ రెడ్డి చెప్పారు. శ్రీకాళహస్తి పట్టణంలోని మహేష్ కల్యాణ్‌సదన్ లో ఆదివారం శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాలకు చెందిన బూత్ కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ నవ్యాంధ్రలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూరే విధంగా జగన్ మోహన్ రెడ్డి నవరత్నాలను ప్రకటించారన్నారు.ముఖ్యంగా రైతులు,డ్వాక్రా మహిళలు, విద్యార్థులకు ఈ పథకాలు ఎంతగానో ఉపయోగ పడతాయన్నారు. తాము అధికారంలోకి వస్తే రైతులకు జలయజ్ఞం ద్వారా నీటిని అందిస్తామని, పేద వారికి కార్పొరేట్ వైద్యం, పేద విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంటును పటిష్టంగా అమలు చేస్తామని చెప్పారు. నవరత్నాల వల్ల ప్రజలకు జరిగే మేలును క్షేత్రస్థాయిలో వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో వైసీపీని గెలిపించడమే ధ్యేయంగా పనిచేయాలన్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికారపార్టీ నాయకులు ప్రజాసమస్యలను గాలికి వదిలేశారని విమర్శించారు. సమావేశంలో నాయకులు అంజూరు శ్రీనివాసులు, మిద్దెల హరి, గుమ్మడి బాలకృష్ణయ్య, కొట్టెడి మధుశేఖర్, ప్రవీణ్ రెడ్డి, వాసునాయుడు, కృష్ణారెడ్డి, హేమభూషణరెడ్డి, కోటేశ్వరరావు, సాగీరాబీ, సుజాత, రాజమ్మ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మధు

నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించండి

శ్రీకాళహస్తి రూరల్: వినాయక చవితి సందర్భంగా కూడళ్ళలో ఏర్పాటు చేసిన భారీ వినాయక ప్రతిమల నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా నిర్వహించాలని రూరల్ సీఐ సుదర్శనప్రసాద్ నిర్వాహకులకు సూచించారు. మండలంలో మొత్తం 67 విగ్రహాలను ప్రతిష్ఠించగా అందులో ఇప్పటికి 25 విగ్రహాలు నిమజ్జనం అయ్యాయన్నారు. మిగిలిన విగ్రహాల నిమజ్జన సమయంలో ఎలాంటి గందరగోళం సృష్టించరాదని భక్తులకు సూచించారు.

సినిమా గైడ్

శ్రీకాళహస్తి

సాయిరాం	వివేకం
బలరాం	అహో బ్రహ్మ
శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి
విజయలక్ష్మి	అర్జున్ రెడ్డి
ఆర్.ఆర్	వీఐపీ
రామచంద్ర	జయ జానకీ నాయక

సీఎం సహాయనిధి పేదలకు ఓ వరం



సహాయనిధి అందిస్తున్న ఎస్సీవీ నాయుడు

శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఓ వరమని మాజీ ఎమ్మెల్యే ఎస్సీవీ నాయుడు అన్నారు. ఆదివారం ఆయన పట్టణంలోని 12వ వార్డుకు చెందిన నాగేంద్రప్రసాద్‌కు రూ.80 వేలు, రాజమ్మకు రూ.50 వేలు వంతున సీఎం సహాయనిధి అందించారు.కౌన్సిలర్ జయ, ధర్మకర్తల మండలి సభ్యులు లోకనాథం నాయుడు, నారాయణ యాదవ్,టీడీపీ నాయకులు హరినాథ్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనంలో వివాదం

● కత్తితో దాడి ● తండ్రీకొడుకులకు గాయాలు

శ్రీకాళహస్తి అర్బన్ : శ్రీకాళహస్తి పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఆదివారం రాత్రి జరిగిన వినాయక విగ్రహ నిమజ్జన కార్యక్రమంలో వివాదం చోటుచేసుకోవడంతో తండ్రీ, కొడుకులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి... ఎన్టీఆర్ నగర్‌కు చెందిన మణిబాబు (48), ఆయన కుమారుడు వెంకటేష్ (29)కు అదే ప్రాంతానికి చెందిన ఓ యువకుడితో చాలాకాలంగా విభేదాలు ఉన్నాయి. ఈ క్రమంలో వినాయక విగ్రహ నిమజ్జనం సందర్భంగా వీరి మధ్య వాగ్వాదం పెరిగి, ఘర్షణకు దారితీసింది. దీంతో ఆ యువకుడు కత్తితో దాడిచేయడంతో మణిబాబు, వెంకటేష్ గాయపడ్డారు. వారిని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు శ్రీకాళహస్తి 1వ పట్టణ ఎస్ఐ సంజీవ్‌కుమార్ విచారణ చేపట్టారు.కాగా, దాడిచేసిన వ్యక్తికి మతి స్థిమితం లేదని పోలీసులు చెబుతున్నారు.




గాయపడిన మణిబాబు, వెంకటేష్

మునిడిలీష్‌కు కళామణి అవార్డు

శ్రీకాళహస్తి: పట్టణానికి చెందిన బాల గాయకుడు మునిడిలీష్ సాయికుమార్‌కు ఆదివారం కళామణి అవార్డు ప్రదానం చేశారు. మునిడిలీష్ సంగీతంలో చూపుతున్న ప్రతిభను గుర్తించి విజయవాడలోని మువ్వగోపాల కల్చరల్ ఆర్ట్స్ అకాడమీ వారు ఈ అవార్డును అందించారు. కార్యక్రమంలో సందీప్‌కుమార్, రవికుమారాచార్యులు, అరుణ కల్యాణి, మధుకిరణ్, తదితరులు పాల్గొన్నారు.



అవార్డు అందుకుంటున్న మునిడిలీష్

ఇసుక రీచ్‌లలో ఇష్టారాజ్యంగా వసూళ్లు

శ్రీకాళహస్తి: ఇసుకరీచ్ లలో ఇష్టారాజ్యంగా వసూళ్లు చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారమే వసూళ్లు చేయాలని కలెక్టర్ ప్రద్యుమ్న ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే శ్రీకాళహస్తి మండలంలోని చుక్కల నిడిగల్లు ఇసుకరీచ్ లో వసూళ్లు ఇష్టానుసారం చేస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం ఒక ట్రాక్టరు ఇసుక నింపడానికి కూలీలకు రూ.350 చెల్లించాలి. అయితే చుక్కల నిడిగల్లు రీచ్ లో ఒక ట్రాక్టరుకు రూ.650 నుంచి రూ.750 వరకు వసూలు చేస్తున్నారు.ఇదేమని ప్రశ్నిస్తే... తాము చెప్పినట్లు డబ్బు చెల్లించకపోతే ఇసుక కూడా తీసుకుపోలేరని హెచ్చరిస్తున్నారని ప్రజలు వాపోతున్నారు.శ్రీకాళహస్తి మండలంలో ఒకే ఒక్క ఇసుక రీచ్ ఉండటంతో ఇలా చేస్తున్నారనే విమర్శ ఉంది. తొట్టంబేడు మండలంలోని పెన్నలపాడు వద్ద కూడా ఇసుక రీచ్ ఏర్పాటు చేశారు. అయితే ఆ రీచ్ లో ఇసుక ట్రాక్టర్లను స్థానికులు అడ్డుకుంటున్నారు. ఈ కారణంగా ఇసుక కోసం చుక్కల నిడిగల్లు రీచ్ కు వెళ్లాల్సి వస్తోంది. ఇదే అదనుగా ఇసుక పోసే కూలీలు ఇష్టారాజ్యంగా వసూళ్లకు పాల్పడుతున్నారు. అధికారులు స్పందించి నిర్ణయించిన ధర ప్రకారమే ఇసుక పోసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అదుపు తప్పి లోయలో పడ్డ కారు

భాకరాపేట: తిరుపతి- మదనపల్లె జాతీయ మార్గంలోని భాకరాపేట ఘాట్ రోడ్డు వద్ద కారు అదుపు తప్పి లోయలో పడింది. ఆదివారం పొద్దుటూరుకు చెందిన వ్యాపారి రాఘవేంద్రరావు కుటుంబసభ్యులతో తిరుపతికి వెళుతుండగా కారు అదుపు తప్పి లోయలో పడింది. అయితే ఈ ప్రమాదంలో ఎవరికీ గాయాలు కాలేదు. భాకరాపేట పోలీసులు కేసు నమోదు చేశారు.



ఓ బొజ్జ గణపయ్యా.. వందనాలయ్యా!

కోలాహలంగా గణనాథుని నిమజ్జనోత్సవం • పీలేరులో మిన్నంటిన ఉత్సవాలు



పీలేరులో వినాయక విగ్రహాల నిమజ్జనోత్సవ ఊరేగింపు

పీలేరు/కల్లూరు/భాకరాపేట/రొంపిచెర్ల/కలకడ/కలికిరి: డప్పులు, వాయిద్యాల హోరు, బాణసంచా పేలుళ్లు, యువకులు, కళాబృందాల కోలాహలం, ఆనందోత్సాహాల నడుమ ఆదివారం పీలేరులో గణేష్ నిమజ్జనోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. గణపతిబొప్పా మోరియా అంటూ పిల్లల నుంచి పెద్దల వరకు ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ ఉత్సాహంగా నిమజ్జనోత్సవంలో పాల్గొన్నారు. స్థానిక వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన విగ్రహానికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం విగ్రహాల నిమజ్జనోత్సవ ఊరేగింపునకు శ్రీకారం చుట్టారు. మండలంలోని దొడ్డిపల్లె, బోడుమల్లువారిపల్లె, కామాటంవారిపల్లె, కోటపల్లె, ఎర్రగుంటపల్లె, ఇందిరమ్మ, శ్రీనాథపురం, రాజీవ్‌నగర్, మోడల్‌కాలనీలతో పాటు పట్టణంలోని దాదాపు వందకు పైగా కేంద్రాల్లో ఏర్పాటు చేసిన గణనాథుని విగ్రహాలు నిమజ్జనోత్సవానికి ఊరేగింపుగా బయలుదేరాయి. పట్టణంలోని నెహ్రూబజారు, గాంధీరోడ్డు, బ్రాహ్మణవీధి, సదుంరోడ్డు, పాతబస్టాండు, మదనపల్లె క్రాస్, ఎల్‌బీఎస్ రోడ్డు, పంచాయతీ మిట్ట, నాలుగు రోడ్ల కూడలి, కడప మార్గం గుండా ఊరేగింపు కొనసాగింది. పంచాయతీ మిట్ట వద్ద ఆర్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదిక నుంచి ఉత్సవకమిటీ సభ్యులు విగ్రహాలపై పూలవర్షం కురిపించి స్వాగతం పలికారు. అలాగే విగ్రహాలకు ఏకాదశి, నక్షత్రహారతి పట్టారు. అనంతరం ఆర్టీసీ బస్టాండు, క్రాస్‌రోడ్డు మీదుగా కడప రోడ్డులోని అయ్యప్ప నాయునిచెరువుకు చేరుకుని విగ్రహాల నిమజ్జనోత్సవం నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఊరేగింపు కొనసాగింది. ఈ ఉత్సవాన్ని తిలకించేందుకు మార్గంలోని వీధుల్లో వేలాది సంఖ్యలో జనం చేరుకోవడంతో నిమజ్జనోత్సవం మిన్నంటింది. ఈ సందర్భంగా కొత్తపేట, వాసవీ కన్యకాపరమేశ్వరి వినాయక కేంద్రాల వారు ఏర్పాటు చేసిన కేరళ వాయిద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. వాయిద్య కళాకారులు ప్రదర్శించిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. చెక్కభజనలు, కోలాటాలు, జక్కీకి, పిల్లనగ్రోవి ప్రదర్శనలు చూపరులను కనువిందు చేశాయి. ఊరేగింపు సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కాకులారం భాస్కరరెడ్డి, వారణాసి మోహనరెడ్డి, గౌరవాధ్యక్షులు బి.చంద్రశేఖర్‌రెడ్డి, సభ్యులు జె.నటరాజ, శశిధర్‌రెడ్డి, పీలేరు సర్పంచు ఏఎస్ హుమయూన్, మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ వీసీ హరినాథరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు డాక్టర్ పి.నాగరాజ, బీజేపీ రమణ, జ్ఞానంగారి శ్రీధర్, సుధాకర్, మల్లికార్జునగుప్త, బలసా వేణుగోపాల్, కునా సత్యం తదితరులు పాల్గొన్నారు. • పులిచెర్ల మండలం కల్లూరుతో పాటు వివిధ గ్రామాల్లో వినాయక నిమజ్జనాన్ని వైభవంగా నిర్వహించారు. పురవీధులలో ప్రతిష్టించిన విగ్రహాలను డప్పు వాయిద్యాలు, బాణసంచా పేల్లుళ్లు, యువకుల కోలాహలం నడుమ ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువులలో నిమజ్జనం చేశారు. ఎస్ఐ కృష్ణయ్య బందోబస్తు చర్యలు చేపట్టారు. • చిన్నగొట్టిగల్లు మండలంలో పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బోడ్రెడ్డిగారిపల్లెలో వినాయక లడ్డూను బుగ్గా రమణారెడ్డి రూ.8,116, నల్లఓబులవారిపల్లెలో ఆనంద రూ.16,216, కోడే కంభంవారిపల్లెలో రెడ్డెప్పరెడ్డి రూ.9,116కు దక్కించుకున్నారు. భాకరాపేటలో ముత్యాలమ్మ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 2వేల మందికి అన్నదానం నిర్వహించారు. ఎస్ఐ శ్రీనివాసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. • కలకడ మండలంలోని గుడిబండ, ఎర్రకోటపల్లె సహా పలు గ్రామాల్లో గణనాథులను పూలతో అలంకరించి బళ్లారిడ్రమ్ములు, చెక్కభజనలు, బాణసంచా పేల్చుతూ కోలాహలంగా ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించుకున్నారు. అనంతరం విగ్రహాలను ఆయా గ్రామాలకు సమీపంలోని చెరువుల్లో నిమజ్జనం చేశారు. • కలికిరి టీబీ రోడ్డు, కాలేజి రోడ్డు, ఎర్రదొడ్డిపల్లె తదితర గ్రామాల్లో వినాయకులను బళ్లారి డ్రమ్ములు, బాణసంచా పేల్చుతూ ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. యువకులు రంగులు చల్లుకుని ఉత్సాహంగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. • రొంపిచెర్ల మండలంలో ఆదివారం పలు గ్రామాల్లో వినాయక నిమజ్జనాన్ని వైభవంగా నిర్వహించారు. గ్రామాల్లో యువకులు రంగులు చల్లుకుంటూ ఆనందోత్సహాల మధ్య నిమ్జనోత్సవం నిర్వహించారు.



శివపార్వతులు, ఆంజనేయ, సుగ్రీవుల సమేత గణనాథుడు







కలకడ మండలం గుడిబండ, కలికిరి మండలం ఎర్రదొడ్డిపల్లె, రొంపిచెర్లలో వినాయకున్ని ఊరేగిస్తున్న దృశ్యం





ఊరేగింపులో బాలికల కోలాటం, కల్లూరులో వినాయక విగ్రహం ఊరేగింపు

తెలుగు సంస్కృతిని ఆదరించాలి

రొంపిచెర్ల: తెలుగు సంస్కృతిని ఆదరించాలని సర్పంచు చల్లా సుప్రియారెడ్డి అన్నారు. ఆదివారం బొమ్మయ్యగారిపల్లె పంచాయతీ వినాయకనగర్‌లో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు సర్పంచు బహుమతులు అందజేశారు. ఉత్సవాల్లో హిందూ, ముస్లిం తేడా లేకుండా అందరూ పాల్గొనడం మన గొప్పదనమని సర్పంచు అన్నారు. కార్యక్రమంలో యువకులు, మహిళలు పాల్గొన్నారు.



బహుమతులను అందజేస్తున్న సర్పంచు సుప్రియారెడ్డి

ఉపాధ్యాయులు ఆదర్శంగా ఉండాలి



మాట్లాడుతున్న ఎంఈవో సిద్దరామయ్య

కల్లూరు: ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శంగా ఉండాలని ఎంఈవో సిద్దరామయ్య అన్నారు. ఆదివారం పులిచెర్ల ఎమ్మార్సీలో జిల్లాలోని వివిధ మండలాల నుంచి బదిలీపై పులిచెర్ల మండలానికి వచ్చిన ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, విలువలతో కూడిన విద్యను అందించినప్పుడే ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంటుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులు ఎంఈవో నియామక పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో సీఆర్పీలు మునీర్‌అహ్మద్, అష్రఫ్, వేణుగోపాల్, మునీశ్వర, సీవో ఇంతియాజ్, ఎంఐఎస్ కో-ఆర్డినేటర్ గోవర్దన్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

షుకూర్	అర్జున్‌రెడ్డి
ఎస్వీ మహల్	విఐపి 2
ఎస్వీ డీలక్స్	వివేకం
అజంతా	జయ జానకి నాయక

ఆలపాకంలో ఇంటి పట్టాల పంపిణీ

విజయపురం: మండలంలోని ఆలపాకంలో ఆదివారం విజయపురం పీహెచ్‌సీ అభివృద్ధి కమిటీ చైర్మన్ శివలింగం, హౌసింగ్ ఏఈ బాలాజీ ఆధ్వర్యంలో లబ్ధిదారులుకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు సిమెంట్ పంపిణీ చేశారు. ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని చెప్పారు. టీడీపీ నాయకుడు రవిచంద్రారెడ్డి పాల్గొన్నారు.



వైభవంగా మాతమ్మ తిరుణాళ



విజయపురం: మండలంలోని కోసలనగరంలో మాతమ్మ తిరుణాళ ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఉదయం మాతమ్మను ఊరేగించారు. అమ్మవారి బొమ్మవేసి మొక్కు తీర్చుకున్నారు. సాయంత్రం ఎక్కువ సంఖ్యలో భక్తులు అగ్నిగుండ ప్రవేశం చేశారు.

ఉపాధ్యాయులకు సన్మానం

విజయపురం: మండలంలోని పన్నూరు ఉన్నత పాఠశాల ఆవరణంలో ఆదివారం ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ బదిలీ అయిన హెచ్X ఎం రవీంద్రబాబు, ఉపాధ్యాయులు సురేష్‌బాబు, పళణి, భువనేశ్వరి, రామచంద్రన్, జయదేవ్, ప్రభావతి సేవలను కొనియాడారు. ప్రతి ఒక్కరూ పాఠశాల అభివృద్ధికి కృషి చేశారన్నారు.

మీసేవలో దరఖాస్తు చేసినా... కాళ్లరిగేలా తిరగాల్సిందేనా?

సత్యవేడు: ఏచిన్న ధ్రువీకరణ పత్రం కావాలన్న మీసేవలో ధరఖాస్తు చేసుకోండి అని సలహాలిచ్చే అధికారులు సామన్యులకు ఇబ్బందులు కొని తెచ్చిపెట్టడం తప్ప చేసిందైతే ఏమి లేదు. కార్యాలయాల చుట్టూ సామాన్యులను తిప్పించుకోకుండా త్వరితగతిన ధ్రువీకరణ పత్రాలు అందించడానికి మీసేవ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అవి ప్రాంభమైనప్పటినుంచి విద్యుత్తు బిల్లులు, మున్సిపల్ తదితర పన్నులు చెల్లింపులు తప్ప ధ్రువీకరణ పత్రాలు మంజూరు మాత్రం తమకు తడిసి మోపెడవుతుందని పలువురు పేర్కొంటున్నారు. 1బీ, అడంగల్, మ్యుటేషన్, ఈపాసుపుస్తకాల కోసం రైతులు ఆన్‌లైన్‌లోనే దరఖాస్తు చేయాలి. సహజంగా మీసేవల్లో దరఖాస్తు చేసిన తర్వాతా సంబందిత వీఆర్వో, ఆర్ఐ వాటిని పరిశీలించి ఆన్‌లైన్‌లోనే నమోదు చేస్తే రైతులు మీసేవ ద్వారా ధ్రువీకరణ పత్రాలు పొందుతారు. అయితే ఇవన్ని చెప్పుకోవడానికి తప్ప ఆచరణలో మరోలా ఉంటోంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన సంబంధిత రైతు ఆ గ్రామ వీఆర్వో చుట్టూ కాళ్లరిగేలా తిరిగితే తప్ప ఆన్‌లైన్ దరఖాస్తులకు మోక్షం లభించడం లేదు. చేస్తాం, చూస్తాం అంటు సమాధానాలు తప్ప సమస్య పరిష్కారం మాత్రం కావడం లేదు. జిల్లా కార్యాలయాలనుంచి ఈ పాసుపుస్తకాలు స్థానిక కార్యాలయాలకు వచ్చినా సంబంధిత అధికారులు మాత్రం సంవత్సర కాలంగా వాటిని వారి వద్దనే ఉంచుకుని రైతులు ఇబ్బందులకు గురిచేస్తున్నారు. 2014లో ఓ రైతు ఈ పాసుపుస్తకానికి దరఖాస్తు చేశారు. అతనికి పాసుపుస్తకాలు మంజూరయ్యాయని మొబైల్‌కు సమాచారం వచ్చినా ఇప్పటి వరకు పాసుపుస్తకం అందక పోవడం ఇందుకు నిదర్శనం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ధ్రువీకరణ పత్రాల మంజురును సులభతరం చేయాలని పలువురు కోరుతున్నారు.

పోయి రావయ్యా... బొజ్జ గణపయ్యా!






నగరి మండపం వద్ద, కాకవేడులో తరలుతున్న గణపయ్యులు - క్షూరికాపురంలో గణేశుడికి హారతి - సత్యవేడు పట్టణంలో తరలుతున్న విఘ్నేశ్వరుడు

నగరి: నగరిలో ఆదివారం గణేశ విగ్రహాల నిమజ్జనం వైభవంగా నిర్వహించారు. వినాయక చవితిని పురస్కరించుకుని నగరి పట్టణం, మండలంలో పలు చోట్ల వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు జరిపారు. మూడో రోజు ఆదివారం ఆయా చోట్ల విగ్రహాలను ట్రాక్టర్లపై అధిరోహింపజేసి బ్యాండ్ వాయిద్యాల, బాణసంచా పేలుళ్ల నడుమ నిమజ్జనం చేశారు. ఊరేగింపు సందర్భంగా ప్రసాదాలు పంపిణీ చేశారు. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఎస్ఐ విక్రమ్ సిబ్బందితో పర్యవేక్షించారు. నగరి మున్సిపాలిటీ కాకవేడులో ఆదివారం వినాయక నిమజ్జనం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వీధుల్లో స్వామివారి విగ్రహాన్ని ట్రాక్టర్‌పై ఊరేగించి ఘనంగా పూజలు నిర్వహించారు. మున్సిపాలిటీలోని టవర్‌క్లాక్ సెంటర్ వద్ద ఉన్న విగ్రహాన్ని ఊరేగించిన అనంతరం నిమజ్జనం చేశారు.

విజయపురం: మండలంలో గణేశ నిమజ్జనం ఆదివారం వైభవంగా జరిగింది. ఇళ్లత్తూరు, పన్నూరు సబ్‌స్టేషన్, కళియంబాకం, పన్నూరు, క్షూరికాపురం, జగన్నాథపురం, జిఎంపురం, కాళికాపురం, కేవీపురం, కోసలనగరం, మాధవరం, ఆలపాకం, ఎల్లసముద్రం గ్రామాల్లో గణేశ విగ్రహాలను నిమజ్జనం చేశారు. అంతకుముందు మండపాల వద్ద ఉట్టి కొట్టారు.

నింద్ర: ఆదివారం గణేశ నిమజ్జనం వేడుకలు వైభవంగా జరిగాయి. మండలంలోని అన్ని గ్రామాల్లో వినాయకుడి ప్రతిమలన వాయిద్యాల మధ్య ఊరేగింపుగా తీసుకెళ్లి చెరువుల్లో నిమజ్జనం చేశారు. మండల కేంద్రం నింద్రలో యువత ఆధ్వర్యంలో ఉట్లోత్సవం నిర్వహించారు.

సత్యవేడు: మూడురోజులుగా విశేష పూజలందుకున్న గణపయ్యకు యువకులు వీడ్కో లు పలికారు. వినాయక చవితిని ఎంతో ఉత్సహంగా నిర్వహించారు. పలుగ్రామాల్లో భారీ విగ్రహాలను ఏర్పాటు చేసిన వారు మూడవ రోజు నిమజ్జన కార్యక్రమం చేపట్టారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలను యువకులు అట్టహాసంగా సాగనంపారు. నిమజ్జనం సందర్భంగా చిన్నాపెద్దా తేడా లేకుండా రంగులు చల్లుకున్నారు. పలు గ్రామాల్లో అన్నదానం చేశారు. ఊరేగింపు సందర్భంగా యువకులు డప్పులు, వివిధ రకాల ధ్వనులతో హోరెత్తించారు.



నింద్రలో జరిగిన గణేశ నిమజ్జనం

అలరిస్తున్న అలంకరణలు

ఐరాల(కాణిపాకం): వరసిద్ధుడి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఆదివారం కాణిపాక ఆలయంలో స్వామికి విభిన్న రకాల పూజలను నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను జరిపారు. ఉత్సవాల్లో భాగంగా నిత్యం ఒక్కో వాహనంపై వరసిద్ధుడి ఊరేగింపు నిర్వహిస్తున్నారు. ప్రధాన అర్చకుడు ధర్మేశ్వర్ గురుకుల్ ఆధ్వర్యంలో ఆత్మతత్వం, విద్యాతత్వం, శివతత్వం మేరకు స్వామికి అలంకరణ చేస్తున్నారు. తొమ్మిది రోజుల పాటు రోజూ ఒక్కో అలంకారంలో వినాయకస్వామి దర్శనమిస్తారు. ఇందులో భాగంగా హంస వాహనసేవలో విద్యా గణపతిగా, నెమలి వాహనంపై బాలగణపతిగా, మూషిక వాహనంపై మహాగణపతిగా, శేష వాహనంపై సిద్ధిబుద్ధి సమేతుడిగా, వృషభ వాహనంపై వల్లభ గణపతిగా, గజ వాహనంపై రాజ గణపతిగా, రథోత్సవంలో సంహార గణపతిగా(వీర గణపతి), అశ్వ వాహనంపై రాజాలంకరణలో స్వామి భక్తులకు దర్శనమిస్తారు.

'రైతు రథాల' కోసం నేతలపై ఒత్తిళ్లు

నగరి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు రథాలు(ట్రాక్టర్లు) పథకం కోసం అధికార పార్టీ నేతలపై ఒత్తిళ్లు పెరుగుతున్నాయి. ఈ పథకానికి సంబంధించి వ్యవసాయశాఖ రెండు నెలల క్రితమే విధి విధానాలను కూడా ప్రకటించింది. మూడు ఎకరాల లోపు భూమి కలిగిన రైతులకు మాత్రమే ఈ పథకం వర్తిస్తుంది. ఒక్కో రైతుకు సుమారు రూ.1.5లక్షలు రాయితీ పొందే అవకాశాలున్నాయి. ఒక్కో మండలానికి ఒక ఎస్సీ, మరో ఆరుగురు ఇతర కులస్తులకు సంబంధించి మొత్తం ఏడు ట్రాక్టర్లు మంజూరు కానున్నాయి. నగరి మండలంలో ఇప్పటికే వీటికి సంబంధించి రైతుల నుంచి 42 దరఖాస్తులు అందినట్లు వ్యవసాయశాఖ అధికారులు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన రైతులే దరఖాస్తు చేసుకున్నారు. రైతుల ఎంపికకు సంబంధించి మండలస్థాయిలో కమిటీకి అధికారాలు అప్పగించినట్టు తెలిసింది. ఇందులో మున్సిపాలిటీ పరిధిలోని రైతులకు ఈ పథకం వర్తించదని సంబంధిత అధికారులు అంటున్నారు. అయినా వారు కూడా దరఖాస్తు చేసి ఉన్నారు. మండలంలో 17 పంచాయతీలుండగా 7 ట్రాక్టర్లు ఎవరికి ఇవ్వాలో తెలియక నేతలు తలలు పట్టుకుంటున్నారు.

మున్సిపాలిటీల్లోని రైతులకు వర్తించేలా కృషి

నగరి, పుత్తూరు రెండు మున్సిపాలిటీల పరిధిలో వ్యవసాయం అధికంగా ఉందని, రైతులు ఎక్కువగా ఉన్నారని వారికి కూడా రైతు రథం మంజూరుకు సంబంధించి సీఎం, వ్యవసాయశాఖ మంత్రిని కలసి వినతి చేస్తానని ఎమ్మెల్సీ ముద్దుకృష్ణమ అన్నారు. మండలానికి కేటాయించినట్టే మున్సిపాలిటీలకు ట్రాక్టర్లు రైతులకు మంజూరు చేయించడానికి కృషి చేస్తానన్నారు. నగరి, పుత్తూరు మున్సిపాలిటీల్లో సుమారు 20 గ్రామాల్లో అధిక సంఖ్యలో రైతులున్నారని పూర్తి స్థాయిలో న్యాయం జరిగేలా ప్రభుత్వం ద్వారా కృషి చేస్తానని ఆయన తెలిపారు.

చినుకు పడితే చిత్తడవుతున్న బస్టాండు

పిచ్చాటూరు: మండల కేంద్రంలో పిచ్చాటూరు ఆర్టీసీ బస్టాండ్ చినుకు పడితే చిత్తడవుతుంది. బస్టాండ్‌లో ఉన్న గుంతల్లో నీళ్లు నిలిచిపోవడంతో బురదగుంటను తలపిస్తోంది. వాహనాల కోసం వేచి ఉన్న ప్రయాణికులు వచ్చిపోయే వాహనాలు ఆ గుంతల్లో దిగి బురదనీరు పడడంతో వాహన చోదకులకు ప్రయాణికులకు మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీనికి తోడు బస్టాండ్ చుట్టూ అనధికార వాహనాలు పార్కింగ్ నిలయంగా మారడం, పూల వ్యాపారులు, తోపుడు బండ్లు, పండ్ల వ్యాపారులు ఇష్టారాజ్యంగా ఆక్రమించుకోవడంతో ఇరుకుగా మారిపోయింది. పిచ్చాటూరు-శ్రీకాళహస్తి బస్సు నిలిచే ప్రదేశంలో ఎప్పుడు ఏమి జరుగుతుందోనని అరచేతిలో ప్రాణాలు పట్టుకుని ప్రయాణికులు బస్సు ఎక్కాల్సి ఉంది. దీనికి తోడు బస్టాండ్‌లోని తాగునీటి కొళాయిలు ఎవరో ఆకతాయిలు ధ్వంసం చేయడంతో దాహం వేస్తే గుక్కెడు నీళ్లు తాగాలన్నా అంగళ్ళ వాళ్ళను ఆశ్రయించాల్సి వస్తోందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తపరుస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సత్వరం చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.



శాస్త్రోక్తంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ



నగరి: నగరి పట్టణంలోని కామాక్ష్యాంబ సమేత కరకంఠేశ్వర ఆలయంలో ఆదివారం నూతన ధ్వజస్తంభాన్ని వేదమంత్రాలు, శివనామస్మరణల నడుమ శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. కరకంఠేశ్వర ఆలయంలో త్వరలో మహాకుంభాభిషేకం జరగనుంది. ఇందులో భాగంగా పాత ధ్వజస్తంభాన్ని తొలగించారు. మరో ఎత్తైన నూతన ధ్వజస్తంభాన్ని ఆదివారం ప్రతిష్ఠించారు. ఈ సందర్భంగా తమిళనాడుకు చెందిన స్థపతులు, వేదపండితులు ఘనంగా పూజలు జరిపారు. పట్టణ ప్రముఖులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు సుబ్రహ్మణ్యం, గుణశేఖర్, మణి ఆచారి తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.



బ్రాహ్మణ కార్పొరేషన్ కో ఆర్డినేటర్‌గా శంకరశర్మ

పుంగనూరు రూరల్: పుంగనూరు నియోజకవర్గ బ్రాహ్మణ కార్పొరేషన్ కోఆర్డినేటర్‌గా శంకరశర్మను ఎంపిక చేసినట్లు ఆ కార్పొరేషన్ జిల్లా కోఆర్డినేటర్ హనుమంతరావు తెలిపారు. ఆదివారం స్థానిక శంకర మఠం లో జరిగిన సమావేశంలో కో ఆర్డినేటర్‌ను ఎన్నుకన్నారు. శంకరశర్మ ఎంపికపై బ్రాహ్మణ సంఘ నాయకులు సూర్యనారాయణరావు, కోదండ రామయ్య, మధుకుమారశర్మ, వెంకటప్రసాద్, సుజాత మ్మ, రాజేశ్, జగశ్, కృష్ణస్వామి హర్షం వ్యక్తం చేశారు.

బ్రాహ్మణ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లండి

పుంగనూరు రూరల్: ప్రభుత్వం అమలుచేస్తున్న బ్రాహ్మణ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత అందరిపై ఉందని జిల్లా బ్రాహ్మణ సంక్షేమ కార్పొరేషన్ కోఆర్డినేటర్ హనుమంతరావు అన్నారు. ఆదివారం స్థానిక శంకర్‌మఠంలో ఏర్పాటు చేసిన బ్రాహ్మణ సంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు, వృద్ధులకు నెలకు రూ.3వేలు చెల్లించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికీ తెలియజేసి టీడీపీ పక్షాన నిలబడాలని కోరారు. సమావేశంలో బ్రాహ్మణ సంఘ నాయకులు సూర్యనారాయణరావు, కోదండరామయ్య, మధుకుమార్‌శర్మ, శంకర్‌శర్మ, వెంకటప్రసాద్, సుజాతమ్మ, రాజేశ్, జగశ్, తదితరులు పాల్గొన్నారు.







పుంగనూరు కోర్టువీధిలోని వినాయకుడిని నిమజ్జనానికి తరలిస్తున్న నిర్వాహకులు, హైస్కూల్‌వీధిలో ఉట్టి కొడుతున్న యువకులు, రామసముద్రం మండలం నరసాపురంలో లంబోదరున్ని నిమజ్జనానికి తీసుకెళుతున్న గ్రామస్తులు

ఘనంగా వినాయక నిమజ్జనం

పుంగనూరు రూరల్/రామసముద్రం/సదుం/చౌడేపల్లె/సోమల: వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన విగ్రహాలను ఆదివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా నిమజ్జనం చేశారు. పుంగనూరులో వివిధ ప్రాంతాల్లో ఈనెల 25వ తేదీ నుంచి వినాయక ప్రతిమల వద్ద ప్రత్యేక పూజలు, ముగ్గుల పోటీలు, అన్నదానం, నృత్య ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మూడవ రోజు కావడంతో స్థానిక ప్రైవేటు బస్టాండ్ ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం ప్రత్యేకతలను ఫేస్‌బుక్‌లో అధిక సంఖ్యలో లైక్ చేసినట్లు గుర్తించి లడ్డూ ప్రసాదాన్ని మున్సిపల్ కమిషనర్ కెఎల్.వర్మ పంపిణీ చేశారు. మేలుపట్ల, శాంతినగర్, భగత్‌సింగ్ కాలనీ, కొత్తయిండ్లు, ఏటిగడ్డపాళ్యం, కోర్టువీధి, హైస్కూల్‌వీధి, గంగమ్మగుడివీధి, నేతాజీనగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను వేర్వేరుగా ట్రాక్టర్లపై ఊరేగింపుగా మేళతాళాల మధ్య యువకులు, నిర్వాహకులు నిమజ్జనం చేశారు. ఈ సందర్భంగా యువకులు నృత్యాలు చేస్తూ ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొంటూ కోలాహలంతో నిమజ్జనం చేశారు. హైస్కూలు వీధిలో యువత ఆధ్వర్యంలో ఉట్లోత్సవం నిర్వహించారు. అలాగే మండలంలోని పలు ప్రాంతాల్లో ప్రతిష్ఠించిన వినాయక విగ్రహాల వద్ద ప్రజలు ప్రత్యేక పూజలు చేసి కొందరు నిమజ్జనాలు చేశారు. ● రామసముద్రం మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకస్వామి విగ్రహాలను వైభవంగా నిమజ్జన కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా మనేవారిపల్లెలో ఉట్లోత్సవాన్ని యువకులు వైభవంగా నిర్వహించారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో ఆదిదేవున్ని ట్రాక్టర్‌పై ఆశీనులను చేసి గ్రామ సమీపాల్లోని పంటసంజీవిని కుంటలు, బావుల్లో నిమజ్జనం చేశారు.● సదుం నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన విఘ్న వినాయక విగ్రహ నిమజ్జనోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండపాల్లోని గణపయ్యలను ప్రత్యేక వాహనాలపై అలంకరించి బళ్లారి డప్పులు, మంగళవాయిద్యాలు, బాణాసంచా పేళుల్లు, రంగోళి జల్లులు, జానపద కోలాటాలు, నృత్య ప్రదర్శనలు, యువత కేరింతల నడుమ పురవీధుల్లో ఊరేగిస్తూ స్థానిక కుమారుని ఒడ్డులో నిమజ్జనం చేశారు. అలాగే మండలంలో వాడవాడలా యువత వినాయక విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేశారు. అన్నదానం చేశారు. ● చౌడేపల్లె మండలంలో వైభవంగా గణేశ్ నిమజ్జన కార్యాక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్యులు గణేశ్ నిమజ్జన కార్యక్రమానికి కేరళ వాయిద్యాలు, మంగళవాయిద్యాలు, కోలాటలు, చెక్కభజనలతో ఊరేగింపు నిర్వహించారు. శివాలయం వద్ద ఏర్పాటు చేసిన వినాయకుడు, పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాలను నిమజ్జనం చేశారు. ● సోమల మండలంలోని సోమల, శెట్టివారిపల్లె, శివాలయం, బస్టాండ్ వినాయకస్వామి ఆలయాల్లో ప్రతిష్టించిన విగ్రహాలను కోలాహలంగా ఊరేగించారు. యువకులు, మహిళలు ఉత్సాహంగా రంగునీళ్ల చల్లుకుంటూ ఉట్లోత్సవంలో పాల్గొన్నారు. సోమల నుంచి పలు విగ్రహాలు ఊరేగింపుగా ఇరికిపెంట చెన్నపట్నం చెరువులో పూజలు జరిపి స్వామి వారిని నిమజ్జనం జరిపారు.







పుంగనూరులో లడ్డూ అందజేస్తున్న కమిషనర్ వర్మ, మనేవారిపల్లెలో యువకుల ఉట్లోత్సవం, సదుం జాండ్రపేటలో వినాయక విగ్రహాన్ని నిమజ్జనానికి తరలిస్తున్న నిర్వాహకులు

సీనియర్ సిటిజన్‌కు సన్మానం



బండివెంకటప్పను సన్మానిస్తున్న గ్రామస్తులు

సోమల: మండలంలోని పెద్దఉప్పరపల్లెకు చెందిన సీనియర్ సిటిజన్ బండివెంకటప్ప(104)ను ఆదివారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది కంచి ప్రకాశ్ మాట్లాడుతూ వెంకటప్ప సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ ప్రజల మన్ననలను పొందారన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ గంగాధరం, న్యాయవాది ప్రసాద్, ముత్యాల వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత హెచ్‌ఎం నాగరాజుకు..



చౌడేపల్లె: మండలంలోని 29ఎ.చింతమాకులపల్లె ప్రాథమిక పాఠశాలలో పదవీ విరమణ పొందిన నాగరాజును పూర్వపు విద్యార్థులు ఆదివారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సారథి, ఉపాధ్యాయురాలు రేవతి, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

స్మార్ట్ సర్వేలో వివరాలు నమోదు చేసుకోండి

పుంగనూరు రూరల్: మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉన్న ప్రతి ఒక్కరూ తమ కుటుంబ వివరాలను స్మార్ట్‌సర్వే ద్వారా నమోదు చేసుకోవాలని కమిషనర్ వర్మ కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం నిర్వహించిన సర్వేలో వివరాలు నమోదు చేసుకోని వారు ఈనెల 28నుంచి సెప్టెంబర్ 30వరకు మున్సిపల్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలన్నారు.

సినిమా గైడ్

వెంకటేశ్వర	అర్జున్‌రెడ్డి
తాజ్‌మహల్	జయ జానకి నాయక
గోకుల్	వివేకం
ఎంఎస్ఆర్	వివిపి 2

సీపీఎస్ విధానంపై నిరసనకు తరలిరండి

సోమల: ఈ నెల 29న ఎస్టీయూ ఆధ్వర్యంలో సీపీఎస్ విధానం రద్దు కోసం కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన కార్యక్రమానికి ఉపాధ్యాయులు తరలిరావాలని ఎస్టీయూ నాయకులు కోరారు. ఆదివారం స్థానిక ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో ఎస్టీయూ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రశేఖర్, నాగయ్యలు మాట్లాడుతూ సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పింఛన్ విధానాన్ని పునరుద్ధించేంత వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో జ్యోతీశ్వరుడు, దామోదరం, శివరామ్, రమణయ్య, భాస్కర్, సయ్యద్‌బాష, ఖాదర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

గంగమ్మ నామస్మరణతో మార్మోగిన బోయకొండ

చౌడేపల్లె: ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ ఆదివారం గంగమ్మ నామస్మరణతో మార్మోగింది. ఉదయాన్నే ఆలయ అర్చకులు ఆలయాన్ని శుద్ధి చేసి అమ్మవారికి అభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచేకాక తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పలమనేరు డీఎస్పీ శంకర్, ఆయన భార్య అనురాధలకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించి, అమ్మవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు. బోయకొండమ్మ కోరిన కోర్కెలు తీర్చారని నెల్లూరుకు చెందిన భక్తుడు మల్లిఖార్జున మోకాళ్లపై నడిచి అమ్మవారిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో రమణమ్మ, కమిటీ సభ్యుడు రాజాజెట్టి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.





క్యూ లైన్లలో అమ్మవారి దర్శనానికి వేచివున్న భక్తులు, మోకాళ్లపై మెట్లెక్కుతున్న భక్తుడు మల్లిఖార్జున